సూర్య 18 వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం | 5 జూలై 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 254

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం దశమి సా.6.20 వరకు, స్వాతి రా.8.05 వరకు వర్జ్యం రా.2.17 నుంచి 4.03 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## మీ ప్రధాని మా
# బీహారీ బిడ్డ



6లో

● నవ భారత్‌కు ఆకాశం కూడా హద్దు కాదు ● ట్రినిడాడ్ అండ్ టోబాగోలోని ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ ● మోడీ గౌరవార్థం సంప్రదాయ విందు ఏర్పాటు

## నెహ్రూ, ఇందిరా హయాంలోనే
# దేశం అభివృద్ధి

● 11 ఏళ్లలో మోడీ తెలంగాణకు ఏం ఇచ్చారు ● తెలంగాణలో కులగణన.. దేశానికే రోల్ మోడల్ ● రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేశారు ● హైదరాబాద్‌లో ఉన్న పెద్ద కంపెనీలన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి ● తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం ● సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జరిగింది ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



7లో

స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. అలాగే దివంగత నేత ఇందిరా గాంధీ పేదల పక్షపాతిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయం సమరభేరి సభలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని కొనియాడారు. ఇక, కేసీఆర్, బీజేపీ.. తెలంగాణలో కాంగ్రెస్‌ను అడ్డుకున్నారు..

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



● 193 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 55 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● డాలర్‌తో పోలిస్తే 17 పైసలు బలపడిన రూపాయి

వివరాలు-5లో

## ఉద్యోగాల కల్పనకు
# మిషన్ మోడ్‌తో ప్రజల్లోకి

● మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ ● నైపుణ్యాభివృద్ధి విభాగంపై సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశాలు



## ఇచ్చిన హామీని అమలు చేయమంటే అరెస్టులా..?

● ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం ● నిరుద్యోగుల అరెస్టు అత్యంత దుర్మార్గం ● ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ మోసం : కేటీఆర్



7లో

## అప్పుల కుప్పగా
# అగ్రరాజ్యం



● 5 ఏళ్లలో 17 ట్రిలియన్ డాలర్ల పెరుగుదల ● అమెరికా చరిత్రలో ఇదే అధికం

వివరాలు-6లో



లక్డీకాపూల్‌లో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే, రేవంత్

## వచ్చే పదేళ్లూ
# అధికారం మాదే

గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్





7లో

● జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలి ● పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దు ● పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవం ● రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగం ● రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి ● పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలి

## రాజ్యాంగాన్ని మార్చాలని
# బీజేపీ కుట్ర

● రాజ్యాంగాన్ని నిలబెట్టుకుంటేనే మనందరికీ భవిష్యత్తు ● రాజ్యాంగం ఒక పుస్తకం కాదు అద్భుత గ్రంథం ● సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా రాష్ట్రంలో పరిపాలన ● అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ బురదజల్లే ప్రయత్నం ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఈ దేశంలో ప్రస్తుతం ఒక సైదాంతిక పోరాటం జరుగుతుంది రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్, ఇండియా కూటమి ఒక పక్కన, రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి, ఎన్డీఏ కూటమి మరో పక్కన పోరాటం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.



2లో

## సుస్థిర మైనింగ్ విధానాలపై
# ప్రత్యేక దృష్టి

● ప్రజలు, ప్రకృతి పట్ల బాధ్యతయుతమైన మైనింగ్ ప్రక్రియను నిర్వహించాలి ● అందుకోసం నిబంధనల సరళీకృతం, సాంకేతికథకు ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ మా ప్రాధాన్యత ● మైనింగ్ తరువాత యధాతథస్థితి ఏర్పడేలా ప్రణాళికలు ● అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

వికసిత్ భారత్‌లో భాగంగా దేశంలోని వివిధ ఖనిజ పరిశ్రమలు తమ ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో ప్రకృ్యాతి పట్ల, ప్రజల పట్ల బాధ్యతాయుతంగా మైనింగ్ ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.



3లో

## యువత మత్తుకు
# బానిసలవ్వొద్దు

● యువతకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సూచన ● కొడంగల్‌లో నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్ల భవనల నిర్మాణానికి శంకుస్థాపన



3లో

# ఇక యుద్ధమే

● బీసీ రిజర్వేషన్‌ల అమలుకై పోరాటాన్ని ఉధృతం చేస్తాం ● స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం గా ఉండాలని ఆర్ కృష్ణయ్య బీసీ లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు.



3లో

## రోజూ రూ.1.25 లక్షల
# ఆదాయం



● ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ వీడియో నిజం కాదు ● డీప్‌ఫేక్ వీడియోలతో అమాయకులను దోచుకొనేయత్నం ● ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ప్రకటన

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలి : మంత్రి పయ్యావుల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా వస్తున్న జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైనది. గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి. సావంత్ కన్వీనర్ గా ఉన్నారు. సభ్యులుగా బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, చత్తీస్ గడ్ ఆర్థిక మంత్రి ఓం ప్రకాష్ చౌదరి, గుజరాత్ ఆర్థిక మరియు ఇంధన శాఖ మంత్రి కనుభాయ్ దేశాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, తమిళనాడు ఆర్థిక మరియు మానవ వనరుల నిర్వహణ మంత్రి తంగం తెన్నరసు, తెలంగాణ ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ కమిటీ ఈరోజు సమావేశమైనది. సదరు సమావేశంలో ఎస్జీఎస్టీ, ఐజీఎస్టీ పన్ను చెల్లింపులపై, జీఎస్టీ పన్ను ఎగవేత దారుల గుర్తింపు, వాటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, మరింత మెరుగ్గా జీఎస్టీ వసూళ్లు చేయుటకు, పన్ను లీకేజీలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ తదితర అంశాలపై కమిటీ చర్చించడం జరిగింది. వే బిల్లులు, వాహన్, ఫాస్టగ్ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.. డేటా అనలిటిక్స్ ద్వారా, జీఎస్టీ డేటాను అనాలిసిస్ చేయడం ద్వారా తీసుకోవలసిన చర్యలపై కూలంకషంగా చర్చించడం జరిగింది. పంజాబ్, ఛత్తీస్ ఘడ్, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయా రాష్ట్రాలు జీఎస్టీ పన్నుల వసూలుకు, పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు తీసుకుంటున్న చర్యలపై, ఇన్నోవేటివ్ చర్యలపై చర్చించడం జరిగింది. జీఎస్టీ అమలులో ఆంధ్రప్రదేశ్ లో చేపడుతున్న పలు చర్యలపై, బెస్ట్ ప్రాక్టీసెస్ పై వివరించడం జరిగింది.

## స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే

# బాధ్యత నేను తీసుకుంటా

- ఎల్బీస్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ విజయభేరీ సభ
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో ప్రజల వద్దకు వెళ్లాలని సూచించిన ఖర్గే
- కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామన్న సీఎం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంతడ్డి ప్రకటించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రభుత్వం తరవున ప్రచారకర్తలుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగబోతున్నాయని రేవంతడ్డి ప్రకటించారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలవబోతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాయని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని రేవంతడ్డి ధీమా వ్యక్తం చేశారు. తన ప్రసంగంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నేతలను, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన కల్వకుంట్ల గడీని బద్ధలు కొట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని.. కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్ నేతలు ఐకమత్యంతో పని చేస్తూ అపోహలను పటాపంచలు చేశారన్నారు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం, చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్ రెడ్డి ఎవరొచ్చినా సరే.. మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. వారిని వ్యాపారవేత్తలుగా మారుస్తున్నాం – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి జనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలో కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంతడ్డి, భట్టి.. అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు.

**అపోహలను పటాపంచలు చేశాం: సీఎం రేవంతడ్డి**

మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంతడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో సీఎం మాట్లాడారు.

కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం.

**చర్చకు ఎవరొస్తారో రండి..**

రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్ రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?మేం తొలి ఏడాదిలోనే 60 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటానని రేవంతడ్డి సవాల్ విసిరారు.

**హైదరాబాద్కు మోదీ చేసింది శూన్యం: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. సీఎం రేవంతడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే మాట్లాడారు.

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం**

గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్కు మోదీ చేసింది శూన్యం. రేవంతడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.

**ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?**

దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్తో యుద్ధం చేయాలని ఆపరేషన్ సిందూర్కు రాహుల్గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్గాంధీ ప్రాణాలు అర్పించారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా?

**మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా?**

ఇప్పటి వరకు ప్రధాని 42 దేశాలు తిరిగారు.. కానీ మణిపుర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదు. రాహుల్గాంధీ, నేను మణిపుర్ వెళ్లాం.. మోదీ మాత్రం వెళ్లలేదు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా?సెక్యులర్, సోషలిస్టు పదాలను ఆర్ఎస్ఎస్, భాజపా, మోదీ, అమిత్షా సహా ఎవరూ రాజ్యాంగం నుంచి తొలగించలేరు. మోదీజీ.. ముందు దేశ ప్రజల బాధలు వినండి.. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారని ఖర్గే విమర్శించారు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యను అభినందించిన 26 కులాల నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ను ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి తెలంగాణలో స్థిరపడిన 26 కులాల వారు ఘనంగా సత్కరించారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు నూతనంగా ఎన్నుకోబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ ను హైదరాబాదులో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తీసేసిన 26+1 బీసీ కులాల గురించి ప్రైమ్ నైన్ ఛానల్ లో పొలిటికల్ అడ్వైజర్ డి.వి.వి.సత్యనారాయణ 26+1 బీసీ కులాల కోసం చేపడుతున్న డిబేట్స్ చర్చలు గురించి వారికి వివరించడం జరిగింది. తెలంగాణ కొప్పుల వెలమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లు బాబురావు, వరి ప్రభాకర్ రావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.ఈ విషయంపై వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యపై మా సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## నూతన అధ్యక్షుడుకు అభినందనల వెల్లువ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నూతన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన ఎన్. రాంచందర్ రావు ని వారి నివాసంలో పార్టీ కార్యకర్తలతో కలిసి బిజెపి యువనేత విజిత్ వర్మ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు క్షేత్ర స్థాయి నుంచి ఎదిగిన నాయకులు. ఆయనకు బలమైన సిద్ధాంతపరమైన పునాది ఉండటమే కాక, స్థానిక స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు ఉన్న నాయకుడు. నిజాయితీ, నిబద్ధత, విశ్వాసం ఉన్న నాయకత్వం ఆయనదీ.

ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఇతర ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధిస్తుందనే నాకు సంపూర్ణ నమ్మకం ఉంది అని తెలిపారు.

# రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర

- రాజ్యాంగాన్ని నిలబెట్టుకుంటేనే మనందరికీ భవిష్యత్తు
- రాజ్యాంగం ఒక పుస్తకం కాదు అద్భుత గ్రంథం
- సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా రాష్ట్రంలో పరిపాలన
- అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్, బిజెపి బురదజల్లే ప్రయత్నం
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లండి
- ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈ దేశంలో ప్రస్తుతం ఒక సైదాంతిక పోరాటం జరుగుతుంది రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్, ఇండియా కూటమి ఒక పక్కన, రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి, ఎన్డీఏ కూటమి మరో పక్కన పోరాటం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన ఎల్బీ స్టేడియంలో పిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక న్యాయ సభలో ప్రసంగించారు. గ్రామ శాఖ అధ్యక్షులతో సాక్షాత్తు ఏఐసిసి అధ్యక్షులు నేరుగా మాట్లాడేందుకు పిసిసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. భారత రాజ్యాంగం అంటే అది కేవలం ఒక పుస్తకం కాదు కొన్ని దశాబ్దాలుగా శతాబ్దాలుగా ఈ దేశ ప్రజల ఆలోచనలు, పూజ్య బాపూజీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే ఆలోచనలని రాజ్యాంగంలో పొందుపరిచి ప్రజల అవసరాల కోసం రూపొందించిన ఒక అద్భుత గ్రంథం భారత రాజ్యాంగం అని తెలిపారు. భారత రాజ్యాంగమే లేకపోతే ఈ దేశంలో పేదలు ,సామాన్యులు, గిరిజనులు, దళితులకు, బలహీన వర్గాలకు ఎటువంటి హక్కులు ఉండేవి కావు హక్కులు కేవలం రాజులు, రాజ్యాధికారం అనుభవించే కొద్ది మంది పెద్దలకు మాత్రమే దక్కేవి అన్నారు. అటువంటి పరిస్థితుల్లో దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు, గౌరవాన్ని కల్పిస్తూ ఈ దేశ సంపద, అవకాశాలు దేశంలోని ప్రజలందరికీ సమానంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన అద్భుత గ్రంథం రాజ్యాంగం అన్నారు.ఇంతటి పవిత్ర గ్రంధాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ముందుకు పోతున్నారు, రాజ్యాంగాన్ని నిలబెట్టుకోవడమే మనందరి భవిష్యత్తు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.భారత రాజ్యాంగానికి చిన్న ఇబ్బంది జరిగిన దేశంలోని సామాన్యులు హక్కులు కోల్పోయే పరిస్థితి ఈ దేశంలో దాపురిస్తాయి అన్నారు. అద్భుత గ్రంథమైన రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ప్రజల అందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఈరోజు వరకు ఆ సామాజిక న్యాయ సూత్రాన్ని అమలు చేసేందుకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో తీసుకువచ్చిందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి వచ్చిన పార్టీ నేతలు ప్రజా ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాలపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ అడ్డగోలుగా దోపిడీకి పాల్పడింది, బిజెపి ఈ రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. కొన్ని లెక్కల ద్వారా ఆ రెండు పార్టీలకు సరైన సమాధానం చెప్తామన్నారు. 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటిస్తే అపహాస్యం చేసిన వారికి బుద్ధి చెప్పేలారాష్ట్ర రైతాంగ సోదరులను రుణ విముక్తులను చేసేందుకు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ కింద 69 లక్షల రైతు కుటుంబాల పక్షాన 21,832 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లకు చెల్లించిందని తెలిపారు. రైతు భరోసా కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం కోసం కేవలం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. సన్నధాన్యం సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా క్వింటాకు 500 చొప్పున బోనస్ చెల్లించాం, రైతుల ఖాతాలో డబ్బులు వేశామని తెలిపారు.రాష్ట్రంలోని 42 లక్షల మంది రైతాంగ సోదరులకు ఇన్సూరెన్స్ కోసం రైతుల పక్షాన ప్రభుత్వమే 2,181 కోట్లు చెల్లించిందని తెలిపారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పది సంవత్సరాలపాటు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు కానీ ప్రజా ప్రభుత్వం రాగానే 260 కోట్లు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది ఈ పథకం కింద రాష్ట్రంలో 29 లక్షల పంప్ సెట్ల గాను రైతుల పక్షాన ప్రభుత్వం ఇప్పటివరకు 17 వేల కోట్లు విద్యుత్ సంస్థలకు కట్టింది అన్నారు. భూమిలేని నిరుపేద ప్రజానీకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం 12,000 వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. చేయూత పథకం కింద వివిధ రకాల పెన్షన్ దారులకు 43 లక్షల మందికి ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం 17,958 చెల్లించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలన్న ఆలోచనతో ఐదు లక్షల రూపాయలు వెచ్చించి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వాడుకునే గృహజ్యోతి పథకంతో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని 80% మందికి కరెంటు బిల్లు కట్టే పని లేకుండా పోయింది అన్నారు. గృహ జ్యోతి పథకం కింద పేదల పక్షాన ప్రభుత్వం 2,110 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. 500 కే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 641 కోట్లు పేదల పక్షాన గ్యాస్ సంస్థలకు చెల్లించిందని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు అనారోగ్యానికి గురైతే వైద్యం అందక ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల పరిమితిని 10 లక్షలకు పెంచాం, ఈ పథకం కింద రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు ఉచితంగా వైద్య సహాయం అందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది పేదల పక్షాన ప్రభుత్వమే ఈ పథకం కోసం 13,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం, ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నామని తెలిపారు. ఒకేసారి 105 స్కూల్స్ మంజూరు చేశాం రాష్ట్ర చరిత్రలో ఈనాడు ఇలాంటి సంఘటనలు జరగలేదని తెలిపారు. అటవీ హక్కుల చట్టం కింద రాష్ట్రంలోని పేద గిరిజనులకు 6.70 లక్షల ఎకరాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయగా ఆ భూములన్నిటిని సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరిజన వికాస పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు ఈ పథకం కింద గిరిజన రైతులకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన పంటలు సాగు చేసేందుకు మొత్తం ఉచితంగా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. కేవలం సంవత్సరంన్నర కాలంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తట్టుకోలేక ఏడుస్తూ విమర్శలు చేసే వారి గురించి కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలి, ప్రజల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఉచిత బస్ పథకానికి ఆర్టీసీ ఉద్యోగుల షాక్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి సర్కార్ సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుకు సిద్ధమవుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ కీలక పథకం అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం ఆర్టీసీ కొత్త బస్సులు కూడా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇలాంటి సమయంలో ప్రజా రవాణాశాఖ ఉద్యోగులు ఆర్టీసీకి షాకిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల్లో ఆందోళనలకు దిగారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న పిటిడి (ఆర్టీసి) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 129 డిపోలలోను, నాలుగు వర్కుషాపులలోనూఎల్లుండి ఎర్రబ్యాడ్జీలు దరించి విధులకు హాజర్యారు. అలాగే ధర్నాలు చేపట్టినట్లు ఆర్టీసీ ఉద్యోగ సంఘం ఈయూ తెలిపింది. రేవు కుడా రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు కొనసాగిస్తామని వెల్లడించింది. సీఎం అనుమతి కోసం వేచి ఉన్న ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి 3000 మందికి న్యాయం చేయాలని ఈయూ కోరుతోంది. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం స్కీమ్ విజయవంతం కావాలంటే 3000 బస్సులు కొనుగోలు చేయాలని తెలిపింది. ఆర్టీసిలో ఖాళీ ఉన్న 10 వేల మంది సిబ్బందిని భర్తీ చేసేందుకు అనుమతివ్వాలని కోరింది. ఆర్టీసి ఉద్యోగులకు చెల్లించాల్సిన 24 నెలలు 11వ పిఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలు చెల్లించాలని కోరింది. రిటైర్డు ఉద్యోగులకు, చనిపోయినవారికి చెల్లించాల్సిన గ్రాడ్యూటీ/లీవ్ ఎన్ క్యాష్ లు చెల్లించాలని ఈయూ కోరింది. ఆర్టీసీ ఉద్యోగులకు విలీనం కు ముందున్న పాత పద్దతుల్లో రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్యసౌకర్యాలు అందించాలని కూడా కోరుతోంది.

# ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేశాం

- కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుంది
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు
- ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి
- సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమం పట్ల ప్రజల స్పందన అద్భుతం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టెక్కలి – కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని గురువారం టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం చాకిపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు రెండో రోజు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు పాల్గొ న్నారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ పథకాలను అందించామని ప్రజలకు తెలిపారు. అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ వంటి అంశాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నామని, ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి కూడా ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇంటింటికీ సంక్షేమం, వాడవాడల అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోందని అన్నారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేశాం**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లను సంవత్సరానికి రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది లబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు. దీపం–2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వాటి పరీక్షలు పూర్తిచేశామని, మరి కొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, రూ.4 వేలు వృద్ధాప్య , వితంతు పింఛన్లు అందిస్తున్నామని, రూ. 6 వేలు దివ్యాంగ పంఛన్లు, రూ.10 వేలు డయాలసిస్ రోగులకు అందిస్తున్నామని, మంచానికే పరిమితమైన వారికి రూ. 15 కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేయడం జరుగతుందని అన్నారు.

**మానవత్వం లేని వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదు**

పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి మానవత్వం లేదని, అలాంటి వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో రూ.3,200 కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. భూ సర్వే పేరుతో రాష్ట్రంలో భూ సమస్యలు సృష్టించారని, వాటన్నింటినీ పరిష్కారం చేస్తున్నామని చెప్పారు . అదేవిధంగా



3 లక్షల పింఛన్లు తొలగించారని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా అని చెప్పి రూ. 7 వేలు ఇచ్చి రైతులను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ . 10 లక్షలు కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని, సమర్థవంతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రాలేదని చెప్పారు.

## ఊరుని ఖాళీ చేయిస్తే ఊరుకోం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇండోసోల్ కోసం ఊరినే ఖాళీ చేయిస్తారా..! ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ఊరిని చంపి పరిశ్రమను పెడతా మంటే చూస్తూ ఊరుకునేది లేదు అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హెచ్చరించారు. గురువారం ఆమె ఎక్స్ వేదికగా స్పందిం చారు. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే... ఇప్పుడు కూటమి ప్రభుత్వం గ్రామ సభలు జరపకుండానే భూములు కేటాయిస్తోంది. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమలు వద్దంటున్న రైతుల గోడును కూటమి ప్రభుత్వం వినడం లేదు. షిరిడీ సాయి సోలార్కు కేటాయించిన కరేడు గ్రామంలోని భూములపై ప్రభుత్వం వెనక్కు తగ్గాలి. రైతులది బతుకు పోరాటం. పచ్చటి పొలాల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించకుండా భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. సోలార్ ప్లాంట్కు వ్యతిరేకంగా కరేడు గ్రామ రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూ సేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు అని షర్మిల పేర్కొన్నారు.



# 20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈనెల 11న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులతోపాటు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా చూస్తే.... కరీంనగర్ జిల్లాలో పదో తరగతి చదువుకునే బాలబాలికలు 3096 మంది ఉన్నారు. రాజన్న సిరిసిల్లలో 3841, జగిత్యాల జిల్లాలో 1137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది వెరసి 9348 మంది బాలబాలికలు టెన్త్ క్లాస్ అభ్యసిస్తున్నారు. అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అట్లాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50కి చొప్పున పంపిణీ చేస్తారు.

ఇక గ్రామ పంచాయతీల వారీగా 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు సిద్దమయ్యారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్ కు వచ్చాయి. తొలి దశలో ఐదు వేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్దమయ్యారు.

మిగిలిన సైకిళ్లు కూడా వచ్చిన వెంటనే అసెంబ్లీ నియోజకవర్గాల, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇక సైకిళ్ల ఖర్చు వివరాలకు వస్తే ఒక్కో సైకిల్ ను రూ.4 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడ్ కు ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంకోవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు.

# నేటి యువత రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, వైశ్య సంఘాల ప్రతినిధులు. సభా వేదికపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని సన్మానించిన ప్రముఖులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషం. గొప్ప రాజకీయ నేతకు దక్కిన గౌరవం.

ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులకు నా అభినందనలు తెలుపుతున్నాను. అదేవిధంగా ఈరోజు వారి విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించడం ద్వారా రోశయ్య గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు వారి తెలియజేయడం జరిగింది.

బహుశా మన దేశంలో ఒక రాష్ట్ర ఆర్థికమంత్రిగా అత్యధికంగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య గారిదే. అప్పులు చేయకుండా ఉన్నంతలో బడ్జెట్ ను సర్దుబాటు చేయడంలో రోశయ్య గారిది అందెవేసిన చెయ్యి. ముగ్గురు ముఖ్యమంత్రుల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా సర్దుబాటు చేసిన ఘనత రోశయ్య .నిండైన తెలుగు తనానికి ప్రతిరూపం రోశయ్య గారు. పంచెకట్టు, భుజంపై పై పంచెతో ఆకట్టుకునే ఆహార్యం రోశయ్య గారిది. ఇక వాక్పటిమ, వాగ్ధాటి, చతురతలో రోశయ్య గారితో ఇంకొకరిని పోల్చలేం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గవర్నర్ గా నియామకం అయ్యి బిజెపి ప్రభుత్వంలో కూడా కొనసాగిన అరుదైన వ్యక్తులలో రోశయ్య ఒకరు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు కానీ వ్యక్తిగతంగా అందరికీ ఆజాత శత్రువు రోశయ్య గారు. రోశయ్య మన



తెలంగాణ ప్రాంతం కాకపోయినా వారిని మనం గౌరవించడానికి కారణం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ప్రకారం వారి పెద్దరికానికి గౌరవం ఇవ్వడమే. రోశయ్య గారు శాసనసభలో మాట్లాడుతుంటే స్వపక్షంతో పాటుగా విపక్షాలు కూడా ఏకాగ్రతతో వినేవాళ్ళు. యువ, నూతన శాసన సభ్యులకు రోశయ్య ప్రసంగం ఒక పుస్తకం. 2008 ఉప ఎన్నికలలో నేను మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికై అసెంబ్లీకి వచ్చినప్పుడు సమావేశాలో రోశయ్య ప్రసంగాలను ప్రత్యక్షంగా వినే భాగ్యం కలిగింది, వారి ప్రసంగాలకు నేను అభిమానిని. వారి నుండి నేను ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. నేటి యువ రాజకీయ నాయకులు రోశయ్యని ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తున్నాను.

## యువత మత్తుకు బానిసలై జీవితాలను
# నాశనం చేసుకోవద్దు..

- యువతకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సూచన
- కొడంగల్‌లో నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్ల భవనల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డీజీపీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 04): మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదని యువతకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ హితవు పలికారు. శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలో 10 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్లకు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, డిఐజి తాఫ్సీర్ ఎగ్బాల్, ఎస్పీ నారాయణరెడ్డి, హౌసింగ్ ఐజిపి రమేష్ లతో కలిసి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ కొడంగల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శంకుస్థాపనలు గావించి, భూమి పూజ చేశారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ 2.96 కోట్లు, సర్కిల్ పోలీస్ స్టేషన్ 84.50 లక్షలు, దుద్యాల పోలీస్ స్టేషన్ 3 కోట్లు, బొమ్మరాస్ పెట్ 2.96 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పనులకు డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ జనరల్ జితేందర్ శంకుస్థాపన గావించారు. అనంతరం డీజీపీ జితేందర్ మాట్లాడుతూ... ప్రజల సౌకర్యార్థం అధునాతన సౌకర్యాలతో పోలీస్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కొడంగల్ పరిధిలో 10 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పోలీస్ స్టేషన్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని అని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి మాదకద్రవ్యాల తరలింపు పై ప్రత్యేక నిఘాతో దోషులను గుర్తించడంతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు గురి కావడం వల్ల కుటుంబాలు చెల్లాచెదురు అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను తెలుసుకొని తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ల శంకుస్థాపన కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,కొడంగల్ సీఐ ఎన్.శ్రీధర్ రెడ్డి,తహసిల్దార్ విజయకుమార్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# సుస్థిర మైనింగ్ విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి

- ప్రజలు, ప్రకృతి పట్ల బాధ్యతయుతమైన మైనింగ్ ప్రక్రియను నిర్వహించాలి
- అందుకోసం నిబంధనల సరళీకృతం, సాంకేతికథకు ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ మా ప్రాధాన్యత
- మైనింగ్ తరువాత యధాతథస్థితి ఏర్పడేలా ప్రణాళికలు
- గనుల మూసివేత తర్వాత కూడా ప్రజోపయోగంగా ప్రకృతివనంగా తీర్చిదిద్దాలి
- తమిళనాడు గనులను ఆదర్శంగా తీసుకోవాలి
- అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:వికసిత్ భారత్ లో భాగంగా దేశంలోని వివిధ ఖనిజ పరిశ్రమలు తమ ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో ప్రకృతి పట్ల, ప్రజల పట్ల బాధ్యతాయుతంగా మైనింగ్ ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లోని ట్రైడెంట్ హోటల్లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై ఈ సదస్సును కేంద్ర బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశ అవసరాలకు అనుగుణంగా తగినంత బొగ్గు, అల్యూమినియం, రాగి తదితర ఖనిజాలను ఉత్పత్తి చేసి, ఈ రంగాలలో దేశాన్ని స్వయంసమృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉందని, అదే సమయంలో ప్రకృతికి నష్టం జరగకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా బాధ్యతాయుత మైనింగ్ ను నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ దిశగా పటిష్టమైన నిబంధనలను రూపొందించుకొని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు గనులు ప్రారంభించడంతోపాటు అవి నడుస్తున్నప్పుడు, మూత పడినప్పుడు కూడా ఆ ప్రాంత ప్రకృతికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా, యధాతథస్థితిని నెలకొల్పే విధంగా పరిశ్రమలు చర్యలు తీసుకోవాలన్నారు. తమిళనాడు రాష్ట్రంలో కొన్ని గనులు ఈ విషయంలో దేశానికి ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొన్నారు. మూసివేసిన గనుల ద్వారా స్థానిక ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించారని, ఈ తరహా పద్ధతులను ఇతర పరిశ్రమల వారు కూడా ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు గనుల్లో అనుసరిస్తున్న గనుల మూసివేత విధానాలను ఇతర ఖనిజ పరిశ్రమలలో కూడా అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణహిత మైనింగ్ తో పాటు ప్రజల భాగస్వామ్యంతో వారి అభివృద్ధికి తోడ్పడే విధానాలను మైనింగ్ పరిశ్రమ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విచ్చేసిన మైనింగ్ సంస్థల వారు, మైనింగ్ మేధావులు ఈ సదస్సులో తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే , బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి రూపేంద్ర బ్రార్, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, వివిధ పిఎస్యుల సీఎం డీలు బొగ్గు, అల్యూమినియం, రాగి పరిశ్రమల అధికారులు మరియు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ముందుగా పర్యావరణహిత, ప్రజాహిత మైనింగ్ ప్రక్రియ విషయాలను వివరిస్తూ రూపొందించిన మిషన్ గ్రీన్ బుక్, రిక్లెయిమ్ అనే పుస్తకాలను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. అలాగే అన్వేషణ విభాగం కోసం సింగిల్ విండో విధానం అమలు జరుపుతూ రూపొందించిన పోర్టల్ ను కూడా ఆవిష్కరించారు. అలాగే ఆన్ లైన్ ద్వారా 24వ నైవేలి బుక్ ఫెయిర్ 2025ను కూడా ప్రారంభించారు.

హైదరాబాద్లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడిన ముఖ్యంశాలు

ఈ సదస్సుకు దేశంలోని పబ్లిక్ సెక్టార్లో పనిచేస్తున్న మైనింగ్ కంపెనీలు, అంతర్జాతీయ మైనింగ్ సంస్థల నుంచి సుమారు 8 దేశాలకు చెందిన 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మైనింగ్ రంగంలో, కోల్, లైమ్స్టోన్, ఐరన్ ఓర్ వంటి ఖనిజాల అన్వేషణ పూర్తయ్యిన తర్వాత శాస్త్రీయ పద్ధతిలో మైన్ క్లోజర్ యాక్టివిటీ చేయాల్సిన అవసరం ఉంది. మైన్ క్లోజర్ యాక్టివిటీలను విస్మరించడం వల్ల పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి, భూములు ఉపయోగపడట్లేదు, ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. మైనింగ్ పూర్తయ్యిన తర్వాత ఆ భూమిని చదును చేసి, స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని ప్రాంతాల్లో మైనింగ్ పూర్తయిన భూముల్లో ఫిషరీస్ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మైనింగ్ పూర్తయిన తర్వాత భూములను ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ గారు స్పష్టంగా ఆదేశించారు. ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు 143 మైనింగ్ ప్రాజెక్టులు మైనింగ్ పూర్తయిన అనంతరం డీకోల్ అయ్యాయి. ఈ మైన్స్ అన్నింటినీ మైన్ క్లోజర్ యాక్టివిటీగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ యాక్టివిటీలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఇప్పటికే రూపొందించబడింది. వచ్చే మూడు సంవత్సరాల్లో ఈ కోల్ బ్లాక్స్ అన్నిటికీ మైన్ క్లోజర్ యాక్టివిటీస్ చేపట్టి, పర్యావరణాన్ని రక్షించేందుకు, ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రకృతికి అనుకూలమైన అభివృద్ధి కోసం మైన్ క్లోజర్ యాక్టివిటీలను కొనసాగించేలా కార్యాచరణ రూపొందించబడుతోంది. ఈ సమావేశంలో మైన్ క్లోజర్ యాక్టివిటీలకు సంబంధించి విస్తృతంగా చర్చ జరుగుతోంది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుకి మైనార్టీ నేతల అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియమితులైన ఎన్ రామచందర్ రావు బిజెపి మైనార్టీ నేతలు అభినందనలు తెలిపారు. బిజెపి మైనార్టీ మోర్చా అధికార ప్రతినిధి గజిని మహమ్మద్, షేక్ షాజహాన్‌లు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా గజినీ మహమ్మద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు నియమితులు కావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత పటిష్టమవుతుందన్నారు. నూతన నాయకుడు ఎన్. రామచందర్ రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసి చూపిస్తారని ఆయన అన్నారు.

# సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ



- కాంగ్రెస్ దోపిడీకి అక్షయపాత్రగా తెలంగాణ!
- గ్యారంటీలు, హామీల పేరుతో హడావుడి అమలులో శూన్యం
- బీసీలకు తీవ్ర అన్యాయం.. ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు.. భీమ్ పేరుతో నాటకం!
- ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది.. కాంగ్రెస్
- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలకు తూట్లు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పదే పదే ప్రజలను మభ్యపెట్టే నినాదాలు చెప్పే కాంగ్రెస్ వాటికి విరుద్ధంగా పనిచేయడమే తన నిజమైన ధోరణి. సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి అంటూ మరోసారి తెలంగాణ ప్రజలను మాయచేయాలని చూస్తోంది. ఏడాదిన్నర పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోయిన ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెబుతుంది? జై బాపు అంటూ నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, గాంధీజీ కలల గ్రామ స్వరాజ్యాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం, గ్రామాభివృద్ధి పనుల బిల్లులకు రూ.1,200 కోట్లు పెండింగ్ లో పెట్టడం ఇవన్నీ గాంధీజీ స్ఫూర్తికి విరుద్ధం. జై భీమ్ అంటూ నినదిస్తున్న కాంగ్రెస్, వాస్తవంగా లగచర్ల, కొండగల్ వంటి ప్రాంతాల్లో గిరిజనుల భూములు లాక్కొని, పోడు భూములపై బుల్డోజర్లు పంపి, ఎస్టీ రైతులపై కేసులు బనాయించి, గురుకులాల మూసివేతలతో దుర్మార్గంగా వ్యవహరించింది. జై సంవిధాన్ అని పఠించే ముందు కాంగ్రెస్ పార్టీ తన చరిత్రను గమనించాలి. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పార్టీకి రాజ్యాంగంపై బోధనలు చెప్పే అర్హత లేదు.

ఇవన్నీ మరిచినట్టుగా మల్లికార్జున ఖర్గే గారు నేడు తెలంగాణకు వస్తున్నారు. కానీ ప్రజల మనసులో ఉన్న అసలైన ప్రశ్న ఒక్కటే... ఖర్గే గారు, కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకుని సభ నిర్వహిస్తోంది? ఇంకా దోచుకోవడానికి ఏమి మిగిలింది? కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ఈ మూడు రాష్ట్రాలూ కాంగ్రెస్ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయి.

తెలంగాణలో 6 గ్యారంటీలు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. కుల గణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా? కాంగ్రెస్ హామీలు మాటలకే పరిమితమైపోయాయి. మాయ నినాదాలతో ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వ ధోరణి. కాంగ్రెస్ ఈ సభ నిర్వహించేది సామాజిక న్యాయం కోసం కాదు.. సామాజిక న్యాయానికి తూట్లు పొడవడానికే. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరు.

# ఇక యుద్ధమే

- కామారెడ్డి డిక్లరేషన్ ఏమయ్యింది
- బీసీ రిజర్వేషన్‌ల అమలుకై పోరాటాన్ని ఉధృతం చేస్తాం
- స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం గా ఉండాలని ఆర్ కృష్ణయ్య బీసీ లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది 73 74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 2466 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు అయితే న్యాయ నిపుణులతో చర్చించి ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు ఈ డబ్ల్యూ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే గెలిచే అవకాశం ఉంది చట్ట ప్రకారమైన న్యాయప్రకారములను రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది వెంటనే జియో తీసి ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఒకవేళ యేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు బీసీ సంఘాలు చూసుకుంటారు ప్రజా ఉద్యమాల ద్వారా తాడోపేడో తేలుస్తాం కావున తమరు వెంటనే జీవో తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

## వంగవీటి మోహనరంగాకు
# నివాళులు అర్పించిన నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే దివంగత కాంగ్రెస్ నేత వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా తెలంగాణకు సంబంధించిన కాంగ్రెస్ నేతలు పార్టీలకు అతీతంగా నివాళులు అర్పించారు. శుక్రవారం కావు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వంగవీటి మోహనరంగా జయంతి వేడుకల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జనసేన సీనియర్ నాయకులు మమ్మారెడ్డి ప్రేమ కుమార్ వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి , కమిటీ సభ్యులు మరియు రంగా అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రంగా విగ్రహానికి నివాళులర్పించారు. బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, పెద్దపల్లి రాజేశ్వరరావు లు రంగా విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, టీపీసీసీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంధం యేసు రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ పిడికిటి గోపాల్ చౌదరి వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కావు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ కుమార్, నాయకులు గంధం యేసు రాజు, జనసేన నాయకులు కొల్లా శంకర్, అనిల్ జనసేన పార్టీ నాయకులతో పటు ఇతర పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గేతో బీసీ సంఘాల భేటీ

- బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నిక నిర్వహించాలి
- బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి
- వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో యూపీఏ పక్షాన బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయాలి
- బీసీలకు ఉపముఖ్యమంత్రి తో పాటు మరో ఇద్దరికీ మంత్రులుగా అవకాశం కల్పించాలి
- ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన ఎఐసిసి అగ్ర నేత మల్లికార్జున ఖర్గేను ఈరోజు హైదరాబాదులోని గాంధీభవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోనీ బీసీ ప్రతినిధుల బృందం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాల్సిన బీసీ డిమాండ్లను అదేవిధంగా దేశస్థాయిలో బీసీలకు అమలు చేయాల్సిన జాతీయస్థాయి డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని మల్లికార్జున ఖర్గేకు ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 పెంచుతూ కేంద్రానికి పంపించిన బిల్లును చట్ట రూపంలో దాల్చడానికి జాతీయస్థాయిలో కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించేలా కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేయాలని ఆయన కోరారు.

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం తో ప్రధానిని కలిసి బీసీ బిల్లు పై ఇంకా ఒత్తిడి పెంచాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో జనాభా ప్రకారం నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ కీలక పదవులలో, బీసీలకు జనాభా ప్రకారం కేటాయించాలన్నారు. బీసీలకు ఉపముఖ్యమంత్రి తో పాటు మరో ఇద్దరు



బీసీలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా కులగనన కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తర్వాత జనాభా దామస్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సపోర్టు కల్పించాలని, బీసీలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకోసం దేశవ్యాప్తంగా యూపీఏ పార్టీల పక్షాన పోరాడాలని మల్లికార్జున ఖర్గే ను జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, మాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్,

ప్రొఫెసర్ బాగయ్యా, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మా, గౌడుగు మహేష్ యాదవ్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరేష్ ప్రజాపతి, జాజుల లింగ గౌడ్, సంధ్య, సమతా యాదవ్, గూడూరు భాస్కర్, గంగిరెద్దుల నరసింహ, పానుగంటి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-6
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సంక్షిప్త టెండర్ నిట్ నెం.13/EE-6/CRZ/GHMC/2025-26, తేది: 03-07-2025
పని పేరు: సివిల్ పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 25.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 04-07-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 08-07-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ యం. పీర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-6, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్: 9154960551. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం. 6, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.4593-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-07-2025

# ఘనాలో ఘనంగా భారతదౌత్యం!

ప్రపంచ రాజకీయాలలో వేగంగా మారుతున్న పరిస్థితుల మధ్య, భారతదేశం తన అంతర్జాతీయ సంబంధాలను విస్తృతం చేసుకుంటూ, అభివృద్ధి చెందుతున్న ఖండాల వైపు దృష్టిసారిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంపై భారతదేశం చూపిస్తున్న ప్రాధాన్యత, ఆ ఖండంలోని దేశాలతో మైత్రీ సంబంధాలను బలోపేతం చేయడం దిశగా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఘనా దేశానికి వెళ్లిన విషయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు ముప్పై సంవత్సరాల తరువాత భారత ప్రధానమంత్రి ఘనా అడుగుపెట్టడం ఇదే ప్రథమం కావడం విశేషం. నరేంద్ర మోదీ తన పదవీ కాలంలో "విశ్వాసయోగ్య భాగస్వామిత్వం" అనే ధోరణితో ప్రపంచ దేశాలతో సంబంధాలను బలపరిచేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన విదేశాంగ విధానం కేవలం పెద్ద దేశాల మధ్య సంబంధాలకు పరిమితమవకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాలతో కూడా వాణిజ్య, సాంకేతిక, విద్య, ఆరోగ్య, సంస్కృతి రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ముందుకుపోతున్నది. ఘనా పర్యటన కూడా ఆ దిశలోనే మరో అడుగు.

భారతదేశానికి ఆఫ్రికా ఖండంతో చారిత్రక, సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలు ఉన్నప్పటికీ, గత కొన్ని దశాబ్దాల్లో పెద్దగా గణనీయమైన పురోగతి కనిపించలేదు. ముఖ్యంగా చిన్న దేశాలతో సంబంధాలు అధిక స్థాయిలో వృద్ధి చెందలేదు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయన తీసుకున్న విదేశాంగ దృక్పథం లో "న్యూలుక్ ఆఫ్రికా పాలసీ" కీలకంగా మారింది. ఈ విధానం కింద ప్రతి దేశాన్ని ప్రత్యేకంగా విశ్లేషిస్తూ, ఆయా దేశాల అవసరాలను గుర్తించి, ద్వైపాక్షికంగా అభివృద్ధి చేసుకునే దిశగా భారత్ అడుగులు వేస్తోంది.

ఘనా పర్యటన కూడా ఈ దృక్పథంలో భాగంగానే నిర్వహించబడింది. ప్రధానమంత్రి మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఇప్పటికే ఆఫ్రికాలోని పలు దేశాలకు భారత్ నుండి ఉన్నత స్థాయి ప్రతినిధులను పంపిస్తున్నారు. కానీ ప్రధానమంత్రి స్థాయిలో ఘనా పర్యటన జరగడం ఎంతో ప్రాధాన్యత కలిగిన విషయం.

ఘనా దేశానికి చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. 'హరే రామ, హరే కృష్ణ' అనే నినాదాలతో ఘనా ప్రజలు స్వాగతం పలికారు. భారత సాంస్కృతిక ప్రభావం ఆఫ్రికాలో ఎంత విస్తరించిందనే దానికి ఇది నిదర్శనం. ప్రధానమంత్రి మోదీ ఆఫ్రికా దేశాలతో ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తుచేసుకుంటూ, ఘానాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత గాఢం చేయాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

ఘనా పర్యటనలో ప్రధానంగా వాణిజ్యం, విద్య, ఆరోగ్య, ఇంధన రంగాల్లో సహకారం పెంపుదలపై దృష్టి సారించారు. ప్రస్తుతం భారత్, ఘనా మధ్య ఏడాదికి సుమారు 2.7 బిలియన్ డాలర్ల వరకూ వాణిజ్యం జరుగుతోంది. దీనిని రాబోయే సంవత్సరాల్లో రెట్టింపు చేయడమే లక్ష్యంగా నిర్ణయించారు. ముఖ్యంగా ఔషధ తయారీ, ఐటీ, మెడికల్ టూరిజం, వ్యవసాయ సాంకేతికత రంగాల్లో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నారు. ఘనా రాయితీ ధరలకు భారతీయ ఔషధాలు, ఆరోగ్య పరికరాలు అందించే విషయాన్ని ప్రధాని స్పష్టం చేశారు. ఇది అక్కడి సామాన్య ప్రజలకు చౌకగా వైద్య సేవలు లభించేలా చేస్తుంది. దీనివల్ల భారత్‌కు ఆర్థిక లాభాలు మాత్రమే కాకుండా, మానవతా దృష్టికోణంలో గుర్తింపు కూడా పెరుగుతుంది.

ఘనా పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న ఓ కీలక దేశం. ఇది ఆఫ్రికా ఖండంలోని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. సహజ వనరులలో విస్తారంగా నిక్షిప్తాలు ఉండడంతో పాటు, వ్యవసాయం, ఐటీ, సేవల రంగాల్లో వేగంగా ఎదుగుతోంది. ముఖ్యంగా గోల్డ్, కోకో, బాక్సైట్, మాంగనీస్ వంటి ఖనిజాలలో ఘనా ప్రసిద్ధి చెందింది. భారతదేశానికి ఇవి ఎంతో అవసరమైన వనరులు. . ఈ వనరుల ను భారత కంపెనీలు ఉపయోగించుకునే అవకాశం ఎక్కువగా ఉందని మోదీ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఒప్పందాలపై చర్చలు సాగాయి. ఘనా ప్రభుత్వంతో కలిసి భారత ప్రభుత్వం భారతీయ ఇన్వెస్టర్ల కోసం ప్రత్యేక పారిశ్రామిక మండలులను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఇది ద్వైపాక్షిక పెట్టుబడులను పెంచడంలో కీలకపాత్ర పోషించనుంది. భారత్‌కు అవసరమైన నికెల్, కోబాల్ట్ వంటి ఖనిజాలు అక్కడి నుంచి దిగుమతి చేసుకునే మార్గం వీలవుతుంది.

ఈ నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాలు పెంపుదల భారత్‌కు వ్యూహాత్మక ప్రయోజనాలను కలిగించబోతున్నాయి. అంతేకాక, ఘనాలో స్థిరపడిన భారతీయులు, అక్కడి భారతీయ వ్యాపార సముదాయాలు కూడా సంబంధాల బలపడటానికి అనుకూలంగా ఉన్నాయి. గుజరాత్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చినవారు అక్కడ వ్యాపార రంగంలో ఉన్నారు. వీరి సాయంతో రెండు దేశాల మధ్య ప్రజా స్థాయి అనుబంధం పెరిగే అవకాశముంది.

ప్రస్తుతం భారత్, ఘనా మధ్య వాణిజ్యం సుమారు 2.7 బిలియన్ డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది. ఇందులో ముఖ్యంగా భారతదేశం నుంచి ఔషధాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఆటోమొబైల్ విడిభాగాలు, గృహోపకరణాలు, వ్యవసాయ యంత్రాలు ఘానాకు ఎగుమతి అవుతున్నాయి. అదే సమయంలో ఘనా నుంచి భారత్‌కు గోల్డ్, కోకో, తాయిలాలు, ఇతర ఖనిజాలు దిగుమతి అవుతున్నాయి. ఈ వాణిజ్యాన్ని రెట్టింపు చేయడానికి ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకున్నారు.

ఘనా ప్రభుత్వంతో కలిసి, భారత పెట్టుబడిదారులకు అనుకూలమైన పారిశ్రామిక విధానాలు రూపొందించేందుకు చర్చలు జరిపారు. ప్రత్యేకంగా ఫార్మా, ఐటీ, మానవ వనరుల రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించనున్నారు. దీనివల్ల రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు లాభాలు కలగనున్నాయి.

విద్యా రంగంలో కూడా భారత్ – ఘనా మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. ఇప్పటికే వేలాది మంది ఘనా విద్యార్థులు భారతదేశంలో వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నారు. దీన్ని మరింత ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లు, విద్యా మార్పిడి కార్యక్రమాలను ప్రధానమంత్రి ప్రకటించారు. అలాగే భారతీయ వైద్య సాంకేతికతను అక్కడికి తీసుకెళ్లే విధంగా హెల్త్ కేర్ హబ్‌లను ఏర్పరచేందుకు కృషి జరుగుతోంది.

నరేంద్ర మోదీ ఈ పర్యటన ద్వారా భారతదేశం ఆఫ్రికా ఖండాన్ని ఏకరీతిగా కాకుండా, అక్కడి ప్రతి దేశాన్ని ప్రత్యేకంగా చూడాలన్న ధోరణిని చాటిచెప్పారు. ఇది గత ప్రభుత్వాల ధోరణికి భిన్నంగా ఉంది. ప్రత్యేకించి చిన్న దేశాలైన ఘనా వంటి దేశాలతో కూడా సమానంగా సంబంధాలు పెంచడం ద్వారా భారత్‌కు మల్టీలాటరల్ వేదికలపై మద్దతు పెరగనుంది.

ఘనా పర్యటనలో భారత్–ఆఫ్రికా సంబంధాల చారిత్రక నేపథ్యం కూడా ప్రధానమంత్రి గుర్తు చేశారు. మహాత్మా గాంధీ కాలం నాటినుంచి ఆఫ్రికాలో భారతీయులు స్థిరపడి ఉన్నారు. ఘనాలోని గుజరాతీ వ్యాపార వర్గాలు, విద్యా సంస్థలు ఇప్పటికీ ప్రసిద్ధిగా ఉన్నాయి. వీటి ద్వారా భారత్ ఆఫ్రికా మధ్య ఉన్న ప్రజా స్థాయిలోని బంధం బలపడుతోంది. మోదీ పర్యటన ద్వారా కేవలం ద్వైపాక్షిక సంబంధాలు మాత్రమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలపై ప్రపంచ వేదికలపై భారత్ గళం వినిపించే అవకాశాలు పెరిగాయి.

మరోవైపు, చైనా ఇప్పటికే ఆఫ్రికా ఖండంలో తన ప్రభావాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా పోటీగా అడుగులు వేయడం అనివార్యం. మోదీ ఘనా పర్యటన ఆ దిశగా వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగి ఉంది.

మొత్తంగా ఈ పర్యటన ద్వారా భారత్‌కు గణనీయమైన వాణిజ్య, పెట్టుబడి అవకాశాలు అందుబాటులోకి రాబోతున్నాయి. అదే సమయంలో భారత సాఫ్ట్ పవర్ ను ప్రదర్శించే మాతృకగా మారింది. దేశ ప్రయోజనాల పరిరక్షణలో భాగంగా, చిన్న దేశాలతో కూడిన సంబంధాలను మెరుగుపరచడం ద్వారా భారత్ ప్రపంచంలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది.

ఈ సందర్భంగా మోదీ చేసిన ప్రసంగంలో సారాంశంగా "భారత్ న్యాయంగా అభివృద్ధి చెందుతూ, మిగతా అభివృద్ధి చెందుతున్న దేశాలకు చేయూతనిస్తుంది" అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో భారత్ అనుసరిస్తున్న బహుపాక్షిక విధానాన్ని మోదీ ఈ పర్యటన ద్వారా ప్రతిపాదించారు.

ఈ క్రమంలో, భారత్ – ఘనా ద్వైపాక్షిక సంబంధాలు రాబోయే రోజుల్లో మరింత దృఢంగా మారతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వాణిజ్యం, విద్య, ఆరోగ్యం, ఖనిజ వనరులు వంటి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు, సంస్కృతీ పరంగా కూడా బంధాలు బలపడతాయి. దీనివల్ల భారత్‌కు ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాకుండా, జాతీయ భద్రత, ప్రాంతీయ ప్రభావాన్ని పెంచుకునే అవకాశం ఏర్పడుతుంది.

ఈ పర్యటన ద్వారా నరేంద్ర మోదీ మరోసారి తన అంతర్జాతీయ దౌత్యవేత్తగా ఉన్న ప్రతిభను చాటుకున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలను సమానంగా చూడాలని, వాటి అవసరాలను గుర్తించాలనే దృక్పథం అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మరింత గుర్తింపు తీసుకువస్తుంది.

# పాక్ ఉగ్రకుట్రలకు బలమైన బదులివ్వబోతున్న భారత్!



తేజస్వి
హైదరాబాద్

- పాక్ కుట్రలకు గట్టి బదులు!
- శత్రుదేశంలోనే దాడులు సిద్ధం!
- పాక్ డ్రోన్ల పాపాలు బయటపడుతున్నాయి!
- ఉగ్ర ముసుగులు ఛేదనలో భారత్ ముందుంటుంది!
- అంతర్జాతీయ వేదికలపై పాక్ బహిరంగం!

భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొంది. వాటిలో అత్యంత తీవ్రమైనదిగా పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద ముప్పు నిలుస్తుంది. ఈ ముప్పు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా ప్రతి గృహంలోనే భయానక మబ్బుగా కమ్ముకున్నది. పాకిస్తాన్ తన భూభాగంలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా భారతదేశంలో అస్థిరతను సృష్టించడం, హింసను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆపరేషన్ సింధూర్ తర్వాత కూడా పాకిస్థాన్ తన మూల స్వభావాన్ని మార్చుకోలేదు. అంతర్జాతీయ వేదికలపై ఒకవైపు సంస్కారపూర్వకంగా మాట్లాడుతున్నట్టు నటిస్తూ, మరోవైపు భారత్‌పై కుట్రలు కొనసాగిస్తోంది. పాక్ ప్రభుత్వం నేరుగా లేదా పరోక్షంగా తన దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ప్రోత్సహిస్తూ, భారత్‌లో విధ్వంసానికి దారి తీసే కార్యక్రమాలను మళ్లీ ముమ్మరం చేస్తోంది.

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పి ఓ కె), బలూచిస్తాన్, ఖైబర్–పఖ్తూన్‌ఖ్వా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉగ్రవాద శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. ఈ శిబిరాల్లో లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్, టీఈహెచ్ఎం వంటి తీవ్రవాద సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రత్యేకించి, కశ్మీర్ లోని పరిస్థితిని అస్థిరత వైపు నెట్టేందుకు ఈ శిబిరాలు పని చేస్తున్నాయి.

ఈ శిబిరాలలో యువతను మోసం చేసి, భారత్ పై విద్వేషాన్ని నాటిపోస్తున్నారు. ఆయుధ శిక్షణ, పేలుళ్లకు ఉపయోగించే పరికరాలు, ఫేక్ డాక్యుమెంట్లు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నాయి. అంతేకాదు, డ్రోన్ ద్వారా ఆయుధాలు పంపడం, హవాలా ద్వారా నిధులు సమీకరించడం వంటి మార్గాల ద్వారా ఉగ్రవాదాన్ని కొనసాగిస్తున్నారు.

**భారత్ ముందస్తు చర్యలు – వ్యతిరేక ఉగ్రవాద విధానం:**

భారత్ ఉగ్రవాదాన్ని ఖండించడంలో ద్విముఖ వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఒకవైపు అంతర్గత భద్రతను బలోపేతం చేస్తూనే, మరోవైపు సరిహద్దుల్లో పటిష్టమైన నిఘా పెంచింది. భారత రక్షణశాఖ, ఇంటెలిజెన్స్ విభాగాలు పాక్ ఉగ్రశిబిరాలపై నిరంతరం గమనిక ఉంచుతున్నాయి.

**ప్రస్తుతం భారత్ తీసుకుంటున్న ముఖ్యమైన చర్యలు ఇలా ఉన్నాయి:**

సరిహద్దు భద్రతను కఠినతరం చేయడం: భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఎన్ఎస్‌జీ దళాలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉన్నారు. ప్రత్యేకించి ఎల్ ఓ సి వద్ద ఫెన్సింగ్, ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలు మరింత అధునీకరించబడ్డాయి.

ఉగ్రవాద శిబిరాలపై ముందస్తు దాడులు: అవసరమైతే సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా ఉగ్రశిబిరాలను నాశనం చేస్తారు. బాలాకోట్ దాడి, ఆపరేషన్ సింధూర్ ఉదాహరణలు.

సైబర్ నిఘా పెంపు:

ఉగ్రవాద సంబంధిత ఆన్‌లైన్ కమ్యూనికేషన్, ఫండింగ్ ఛానెళ్లను ట్రాక్ చేయడం కోసం భారత్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసింది.

అంతర్జాతీయ మద్దతు పెంపు: పాకిస్థాన్‌ను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా ప్రపంచానికి బహిర్గతం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎఫ్ ఏ టి ఎఫ్ ద్వారా పాక్‌పై ఆర్థిక ఆంక్షలు పెట్టించేందుకు భారత్ కృషి చేస్తోంది.

**ఉగ్రవాద నిధులపై దాడులు:**

హవాలా ద్వారా వచ్చే నిధులపై కఠిన నిఘా వేసి, ఆర్థిక మద్దతును అడ్డుకుంటున్నారు. రాజకీయ, సైనిక ఒత్తిడి: పాకిస్థాన్‌పై రాజనీతిక ఒత్తిడి పెంచుతూ, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై పాక్‌ను ఒంటరిగా చేయడం.

**రక్షణ మంత్రిత్వశాఖ వ్యాఖ్యలు:**

భారత రక్షణ మంత్రి స్పష్టంగా పేర్కొన్నారు – "దేశ భద్రత విషయంలో మేము ఒక్క అడుగు వెనక్కి వేయము. ఉగ్రవాద శిబిరాలపై ముందస్తు చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉంది. అవసరమైతే శత్రుదేశంలోనూ దాడులు చేస్తాం. దేశ సార్వభౌమతను కాపాడటమే మా కర్తవ్యం."

భారతదేశం ఈ పరిస్థితిని తేలిగ్గా తీసుకోవడం లేదు. గతంలో కంటే ఎక్కువగా దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేసింది. సరిహద్దుల్లో ఎలక్ట్రానిక్ సెన్సర్లు, రాడార్లు, అధునాతన కెమెరాలు వంటి ఆధునిక పరికరాలను అమలు చేయడంతో పాటు, బీఎస్ఎఫ్, ఆర్మీ, ఎన్ఎస్‌జీ దళాలకు సరికొత్త శిక్షణ ఇచ్చింది. చొరబాటు ప్రయత్నాలు జరిగిన ప్రతీసారి భారత సైన్యం దృఢంగా ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ తరువాత భారత్ యొక్క ధైర్యసాహసాలు ప్రపంచానికి స్పష్టంగా చూపించబడ్డాయి.

పాకిస్థాన్ కుట్రలు ఆపకుండా కొనసాగుతున్నాయని భారత రక్షణ మంత్రి ఇటీవల గట్టి హెచ్చరికలు చేశారు. శత్రు దేశంలోనే దాడులు చేయగల సత్తా మనకు ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత్ తీసుకుంటున్న వ్యతిరేక ఉగ్రవాద విధానంలో ముందస్తు నిఘా, సమాచార సేకరణ, ఇంటెలిజెన్స్ విభాగాల సమన్వయం కీలక భాగంగా నిలుస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉగ్రవాద సంబంధిత ఆన్‌లైన్ చర్చల ట్రాక్, డేటా అనలిసిస్, ఫేక్ అకౌంట్ల మూలాలు గుర్తించడం వంటి అంశాల్లో భారత్ ప్రగతిని సాధించింది. అంతర్జాతీయంగా కూడా భారత్ పాకిస్థాన్ కుట్రలను బహిర్గతం చేయడంలో విజయవంతమైంది. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ ఏ టి ఎఫ్ ) ద్వారా పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో ఉంచేలా ఒత్తిడి తెచ్చింది.

దీనివల్ల ఆ దేశ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. అయినప్పటికీ పాకిస్థాన్ తన ఉగ్రవాద మద్దతును ఆపడం లేదు. అలా కాకుండా కొత్తగా డ్రోన్ ద్వారా ఆయుధాలు పంపించేందుకు పావురపు పద్ధతిని కూడా వాడుతోంది. ఇటీవల పంజాబ్, జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లో భారీ సంఖ్యలో డ్రోన్‌లు గుర్తించబడ్డాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని భారత్ యాంటీ డ్రోన్ సిస్టమ్‌లను అమలు చేసింది. పాకిస్థాన్ ఆర్థికంగా దివాలా స్థితికి చేరినా, ఉగ్రవాదానికి మద్దతు మాత్రం తగ్గడం లేదు. అక్కడి మిలటరీ, ఐఎస్ఐ నేరుగా ఉగ్రవాద గుంపులకు శిక్షణ, ఆయుధాలు, డబ్బు అందిస్తోంది.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంట గుట్టుచప్పుడు కాకుండా శిబిరాలు మారుస్తున్నారు. భారత్ ఈ విషయాన్ని ముందే తెలుసుకొని, అధునాతన ఉపగ్రహ నిఘా ద్వారా ప్రతి కదలికను గమనిస్తోంది.

భారతదేశం ఒక్కసారి కాదు, ఎన్నోసార్లు పాక్ కుట్రలను ధీటుగా ఎదుర్కొని తన శక్తిని ప్రపంచానికి నిరూపించింది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు జరిగిన ప్రతీసారి భారత్ తగిన పాఠం చెప్పిన చరిత్రను నెచ్చెలుగా చెప్పుకోవచ్చు.

కార్గిల్ యుద్ధం సమయంలో పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోకి దూరంగా చొరబడిన పాక్ సైనికులను, ఉగ్రవాద గుంపులను భారత సైన్యం తిరిగి వెనక్కి తోసింది. 'ఆపరేషన్ విజయ్' ద్వారా కేవలం సరిహద్దులో మాత్రమే కాకుండా , అంతర్జాతీయంగా కూడా పాక్ కుట్రలను ప్రపంచానికి వెల్లడించింది.

2001 లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో 'ఒపరేషన్ పరివర్తన్' చేపట్టి భారత భద్రతా బలగాలు దేశమంతటా నిఘా పెంచాయి, ఉగ్రవాద కూటములను తొలగించాయి. 2008 ముంబయి బాంబు దాడులు భారత్ చరిత్రలో మరువలేని నల్లటి అధ్యాయం.

పాక్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు చేపట్టిన ఈ దారుణానికి భారత్ అంతర్జాతీయంగా పాక్‌ను పీకే బహిరంగం చేసింది. అమెరికా సహా అనేక దేశాలను ఒప్పించి, పాక్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చింది.

అప్పటి నుండి భారత ప్రభుత్వం విదేశాల్లో ఉన్న పాక్ మద్దతుదారుల ఆర్థిక మూలాలను ఎండగట్టే చర్యలకు దిగి, ఉగ్రవాద శిబిరాలపై నిరంతర నిఘా పెట్టింది.

2016 లో యూరి ఉగ్రదాడి తర్వాత భారత్ సర్జికల్ స్ట్రైక్‌లకు తెరలేపింది. మొదటిసారిగా సరిహద్దు దాటి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ దాడితో పాక్‌లో పెల్లుబికిన ఉగ్రవాద ముఠాలకు తీవ్రమైన గుణపాఠం చెబుతూ, భారత్ సైనిక శక్తిని నిరూపించింది. 2019 ఫిబ్రవరిలో పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది జవాన్లు వీరమరణం చెందిన నేపథ్యంలో భారత్ మరింత దూకుడుగా ముందుకొచ్చింది. బాలాకోట్‌లో ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించి, శత్రు దేశానికి స్పష్టమైన హెచ్చరిక ఇచ్చింది.

ఆపరేషన్ సింధూర్ ఈ వ్యవహార శ్రేణిలో మరొక శక్తివంతమైన ఉదాహరణ. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ధాటిగా దాడులు చేసి, శత్రు దేశానికి మరోసారి గుణపాఠం చెప్పింది. అయినప్పటికీ పాక్ కుట్రలు ఆగడం లేదు. తమ వైఫల్యాన్ని దాచేందుకు, అంతర్గత రాజకీయ అస్థిరతల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు పాక్ మళ్లీ మళ్లీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది.

భారత్ మాత్రం ఒక్క క్షణం కూడా వదిలిపెట్టడం లేదు. సరిహద్దుల్లో అధునాతన నిఘా వ్యవస్థలు, సైనిక బలగాల శక్తిని పెంచడం, సైబర్ భద్రతను బలోపేతం చేయడం ద్వారా దేశాన్ని దృఢంగా కాపాడుతోంది. అంతర్జాతీయంగా పాక్ మద్దతుదారులను ఒంటరిగా చేసి, ఆర్థికంగా బలహీనపరిచే ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

ఈ క్రమంలో దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉన్న పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, శక్తివంతమైన సామగ్రిని గమనించిన వెంటనే భద్రతా విభాగాలకు సమాచారం ఇవ్వాలి. సైబర్ ప్రపంచంలోనూ ఉగ్రవాద భావజాలాన్ని ప్రోత్సహించే సోషల్ మీడియా ప్రచారాలను అడ్డుకోవాలి.

మొత్తానికి, పాకిస్థాన్ కుట్రలు ఎన్ని చేసినా భారత్ తలవంచదు. అవసరమైతే మరోసారి సర్జికల్ స్ట్రైక్‌లు, గగన దాడులు చేస్తూ శత్రువుల కుట్రలను నాశనం చేస్తుంది. భారత్‌కి ఉన్న సైనిక, సాంకేతిక, రాజకీయ శక్తిని ఉపయోగించి, దేశ సార్వభౌమతను, ప్రజల భద్రతను కాపాడటంలో ఏ మాత్రం వెనుకడుగు వేయదు. అంతరిక్షం నుంచి సరిహద్దు వరకూ, సైనిక శక్తి నుంచి దౌత్య శక్తి వరకూ అన్నిదిశలలో భారత్ ముందున్న యుద్ధ సన్నాహాలను మరింతగా పెంచుతోంది.

ఈ నేపథ్యంలో భారత రక్షణ దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. దేశ సైనిక దళాలకు అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక సామర్థ్యం పెంచే దిశగా కేంద్రం మరిన్ని బడ్జెట్ కేటాయింపులు చేసింది. అంతర్జాతీయంగా భారత్, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ లాంటి దేశాలతో రక్షణ ఒప్పందాలు కుదుర్చుకొని, సాంకేతిక సహకారం పొందుతోంది. ప్రత్యేకించి సైబర్ సెక్యూరిటీ, డ్రోన్ టెక్నాలజీ, ఇంటెలిజెన్స్ పరికరాల విషయంలో భారత్ భారీగా ముందుకు వెళ్తోంది.

ఇంతటి పరిస్థితుల్లో భారత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉగ్రవాద భావజాలాన్ని ప్రోత్సహించే సోషల్ మీడియా ప్రచారాలను అడ్డుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులను వెంటనే భద్రతా సంస్థలకు సమాచారం అందించాలి. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి.

పాకిస్థాన్ కుట్రలు ఇంకా కొనసాగుతున్నా, భారతదేశం తన శక్తిని, సామర్థ్యాన్ని నిరూపించుకుంటూనే ఉంది. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా నాశనం చేయడమే లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోంది. అవసరమైతే మరోసారి సర్జికల్ స్ట్రైక్స్, గగన దాడులతో పాక్‌ను గుణపాఠం చెప్పడానికి భారత్ సిద్ధంగా ఉంది. దేశ ప్రజలు విశ్వాసంతో ముందుకు సాగాలి.

ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టే వరకు భారత్ పోరాటం ఆగదు. దేశం శాంతి, స్థిరత్వం, అభివృద్ధి దిశగా ముందుకెళ్లేందుకు ఇదే మార్గం. భారత భద్రతా దళాల ధైర్యసాహసాన్ని, ప్రజల ఐక్యతను ఆధారంగా చేసుకొని, భారత్ మరోసారి ప్రపంచానికి స్పష్టంగా చూపిస్తుంది ు ఉగ్రవాదానికి దేశంలో చోటుండదని.

# యుద్ధంతో దేశాలు ఏం సాధించాయి?



\- మహమ్మద్ ఆరిఫ్
7013147990

- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ముగిసేది ఎన్నటికి
- అమెరికా అధ్యక్షుడి 'ట్రూత్' మెస్సేజ్ నెమ్మదించిన తీరు
- అయినా ఎక్కడా ఆగని ఉల్లంఘనలు
- ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసామని ఒకరి ప్రకటనలు
- ఇరాన్ కు థాంక్యూ చెబుతూనే.. యుద్ధ విరమణకు వెనకడుగులు

పన్నెండు రోజులుగా కొనసాగిన ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం అమెరికా అధ్యక్షుడి 'ట్రూత్' మెస్సేజ్ తర్వాత నెమ్మదించింది. కొన్ని ఉల్లంఘనలు జరిగినా.. 2025 జూన్ 24 నుంచి సీజ్ ఫైర్ అమలులోకి వచ్చింది. అప్పుడు ఇరాన్ లో అణు స్థావరాల ధ్వంసం తనకు దక్కిన గౌరవంగా ట్రంప్ ప్రకటించుకున్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేశామని, బాలిస్టిక్ మిసైల్ సామర్థ్యాన్ని ధ్వంసం చేశామని, సైనిక నాయకత్వానికి తీవ్ర నష్టం కలిగించామని, ఇది తమ విజయమని ఇజ్రాయెల్ ప్రకటించింది. గట్టిగా పోరాడడం వల్లే ఇజ్రాయెల్, అమెరికా దిగివచ్చాయని, సీజ్ ఫైర్ కోసం అమెరికా తమను బతిమాలిందని ఇరాన్ చెప్పింది. పన్నెండు రోజుల యుద్ధానికి విరామమిచ్చి.. ఒక వారం గడిచినా.. యుద్ధంలో ఎవరు ఏం సాధించారో గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ఇప్పటికీ దేనిపైనా స్పష్టత లేకుండాపోయింది.

భయమా? సహనమా!?

ఇజ్రాయెల్–ఇరాన్ వార్ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమోననే ఆందోళనలు విశ్వవ్యాప్తంగా నెలకొనగా.. ట్రంప్ ప్రకటన తర్వాత ఒకటే సారి సీజ్ ఫైర్ నిర్ణయం జరిగింది. అయితే ఇందులో ఇరాన్, అమెరికా చాకచక్యంగా వ్యవహరించినట్టు అర్థమవుతున్నది. బంకర్ బస్టర్ బాంబులతో తమ అణుస్థావరాలపై దాడికి ప్రతిఘటనగా ఖతర్ లోని అల్ ఉదేద్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్టు ఇరాన్ ప్రకటించింది. అయితే దీనికి సంబంధించి ఖతార్, అమెరికాలకు ముందస్తు సమాచారమివ్వడంతో ఆ దేశాలు అప్రమత్తమై నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. ఆ తర్వాత ట్రంప్ ఇరాన్ కు థాంక్యూ చెబుతూనే.. యుద్ధ విరమణకు ప్రయత్నాలు చేశారు. ఖతర్ సహకారంతో ఇరాన్ సీజ్ ఫైర్ కు అంగీకరించేలా చేయగలిగారు. అయితే యుద్ధం వల్ల రోజుకు రూ. వేల కోట్లు ఖర్చు అవుతుండడం, ఆయుధ నిల్వలు తగ్గిపోతుండడం, అంతర్జాతీయఒత్తిడి కారణంగా ఇరాన్, ఇజ్రాయెల్ లు సీజ్ ఫైర్ కు ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది.

**ట్రంప్ వెనకడుగు అందుకేనా?**

నోబెల్ శాంతిబహుమతి కావాలని ట్రంప్ బలంగా కోరుకుంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధ విరమణను ప్రయత్నించి విఫలమయ్యారు. భారత్–పాకిస్తాన్ యుద్ధం తనవల్లే ఆగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఇరాన్ %-%ఇజ్రాయెల్ యుద్ధాన్ని తానే ఆపినట్లు కనిపిస్తే.. నోబెల్ శాంతి బహుమతి తనకు వచ్చే అవకాశముందని భావించే ట్రంప్.. ఖతర్ లోని అమెరికాకు చెందిన అల్ ఉదేద్ ఎయిర్ బేస్‌పై దాడి జరిగినా స్పందించకుండా..

యుద్ధ విరమణ ప్రయత్నాలు చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, ఇరాన్–ఇజ్రాయెల్ సీజ్ ఫైర్ కు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకున్నందుకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఇప్పటికే జార్జియా రిపబ్లికన్ రిప్రెజెంటేటివ్ బడ్డీ కార్టర్ ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించారు. అంతేకాకుండా మిడిల్ ఈస్ట్ లో అమెరికా యుద్ధాలను గతంలో ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నష్టం చేయడమే తమ లక్ష్యమని, అది పూర్తయిందని ఇప్పటికే ట్రంప్ ప్రకటించడం గమనార్హం.

**ఇరాన్, ఇజ్రాయెల్ వాదనలు ఏమిటి?**

ఈ యుద్ధంలో తమది చారిత్రాత్మక విజయమని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు, ఇరాన్ పరమాణు కార్యక్రమం, బాలిస్టిక్ మిస్సైల్ సామర్థ్యాలను గణనీయంగా నాశనం చేశామని ఇజ్రాయెల్ చెబుతున్నది. ఈ దాడులు ఇరాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం నుండి సంవత్సరాల వెనక్కి నెట్టిందని వాదిస్తున్నది. 30 మంది ఇరాన్ ఉన్నతస్థాయి మిలటరీ నాయకులను, కీలక అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టామని చెబుతున్నది. అయితే తాము హతమార్చామని ఇజ్రాయెల్ చెబుతున్న ఇద్దరు కీలక వ్యక్తులు మళ్లీ ఇరాన్ లో ఓ కార్యక్రమంలో పాల్గొని కనిపించడం గమనార్హం. మరోవైపు ఈ యుద్ధంలో తామే విజయం సాధించామని ఇరాన్ ప్రకటించుకున్నది. దేశంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నది.

ఇరాన్ మిస్సైల్స్ ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయని, టెల్ అవీవ్, హైఫా వంటి నగరాల్లో భారీ నష్టాన్ని కలిగించాయని ఇరాన్ చెబుతున్నది. అంతేకాకుండా ప్రపంచానికి పెద్దన్నగా చెప్పుకునే అమెరికాకు సైతం భయపడలేదని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు అమెరికాకు సైతం జవాబు చెప్పామని, ఖతర్ లోని అమెరికా ఎయిర్ బేస్ పై దాడి చేశామని పేర్కొంటున్నది. తమ పరమాణు కార్యక్రమం కొనసాగుతుందని, ఐఏఈఏ ఒప్పందం నుంచి బయటకు వస్తున్నట్లు ఇరాన్ పేర్కొంటుండడం గమనార్హం. అయితే ఎవరి వాదనలు ఎలా ఉన్నా.. ఈ యుద్ధం మరింత పెరగకుండా మిడిల్ ఈస్ట్ లో శాంతి నెలకొనేలా చేయడం ప్రపంచ దేశాలను ఊపిరిపీల్చుకునేలా చేసింది. అయితే గాజాలోని పాలస్తీనా పౌరులపై ఇజ్రాయెల్ చేస్తున్న మారణకాండను ఆపేందుకు నోబెల్ శాంతి బహుమతికి ప్రయత్నిస్తున్న ట్రంప్ సహకరిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# అమెరికా స్వేచ్ఛా గాలులు పీల్చిన వేళ



ఇంగ్లాండ్ పాలనలో ఉన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలు చేపట్టిన అమెరికన్ విప్లవ పోరాటం ఫలితంగా 04 జూలై 1776న స్వాతంత్ర్య పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడం జరిగింది. ఈ మహాఘట్టాన్ని పురస్కరించుకొని 04/05 జూలై రోజున అమెరికాలోని 50 రాష్ట్రాలు సెలవు దినాన్ని పాటిస్తూ, 1812లో జరిగిన యుద్ధం అనంతరం "యూఎస్ ఇండిపెండెన్స్ డే" లేదా "అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం" ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 1870 తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించబడింది. ఈ ఉత్సవాల్లో భాగంగా కవాతులు, వినోద కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, క్రీడలు, కుటుంబ కలయికలు, బాణాసంచా వెలుగులు, విహార యాత్రలు లాంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొంటారు. 1776కు పూర్వం అమెరికాకు చెందిన 13 కాలనీలు బ్రిటీష్‌కు చెందిన కింగ్ జార్జ్–3 చక్రవర్తి పాలనలో ఉండేవి. అమెరికన్ల స్వాతంత్ర్య పోరాట ఫలితంగా 02 జూలై 1776న స్వాతంత్ర్య ప్రకటన చేసినప్పటికీ 04 జూలైన మాత్రమే సంతకాలు చేయడంతో అదే రోజున అమెరికన్లు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

యూఎస్ జాతి పిత 'జార్జ్ వాషింగ్టన్:

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ చక్రవర్తి పాలనలో అమెరికన్లు దుర్భరమైన బానిస బతుకులు గడపడంతో జార్జ్ వాషింగ్టన్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు జరగాలని చరిత్ర స్పష్టం చేస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అమెరికన్లు తమదైన రాజ్యాంగంతో తొలి అధ్యక్షుడిగా 1789 – 97 మధ్య జార్జ్ వాషింగ్టన్ ఎంపిక కావడం, పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో జార్జ్ వాషింగ్టన్‌ను "అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతి పిత (ఫాదర్ ఆఫ్ యూఎస్)"గా గౌరవం ఇవ్వడం జరిగింది. తనకంటూ ఒక రాజ్యాంగం లేకుండానే 1776 నుంచి 1789 వరకు ఎనిమిది మంది అధ్యక్షులుగా సేవలు అందించినప్పటికీ 1987లో ఏర్పడిన అమెరికా రాజ్యాంగ రచన కమిటీకి జార్జ్ వాషింగ్టన్ చైర్మన్‌గా వ్యవహరించి ప్రధాన భూమిక నిర్వహించారు. స్వాతంత్ర్యం పొందిన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా నేడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద రీతుల్లో సేవలు అందిస్తున్నారు. జార్జ్ వాషింగ్టన్ ప్రభుత్వం 1792లో వైట్ హౌజ్ నిర్మాణం ప్రారంభించగా 1800లో జాన్ ఆడమ్స్ అధ్యక్షుడి కాలంలో పూర్తి కావడం, పాలనకు అందుబాటులోకి రావడం జరిగింది.

249వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న అమెరికన్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
హైదరాబాద్
శనివారం
5 జూలై 2025



# బిజినెస్

## షారూఖ్ తో శోభైన సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక!



బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక గ్రాండ్ ఓపెనింగ్‌కు ప్రత్యేక అతిథిగా హాజరవుతుండటం, ఈ ఈవెంట్‌కు విశేష ఆకర్షణగా నిలిచింది. జాన్ కీల్స్ హోల్డింగ్స్ మరియు మెల్కో రిసార్ట్స్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ ఇంటిగ్రేటెడ్ లగ్జరీ రిసార్ట్ "లెట్స్ గో, లెట్ గో" అనే థీమ్ కింద ఆగస్ట్ 2, 2025న ప్రారంభం కానుంది. విభిన్న వంటకాలు, వెల్నెస్ స్పేస్‌లు, ప్రపంచ స్థాయి క్యాసినో, అత్యాధునిక హోటల్ గదులు ఈ రిసార్ట్‌ను దక్షిణాసియాలో అత్యంత ఆకర్షణీయంగా మార్చాయి. కొలంబో నగర మధ్యభాగంలో 4.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్ ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సెసిల్ బాల్మండ్ రూపకల్పనలో అభివృద్ధి చేయబడింది. ఇది గనుల ఆనందం, వ్యాపార హబ్‌గా మారే విధంగా డిజైన్ చేయబడింది. అతిథుల కోసం 800కి పైగా లగ్జరీ గదులు, ప్రపంచవ్యాప్తంగా ప్రేరణ పొందిన వంటకాలతో ఫుడ్ ఎక్స్‌పీరియన్స్, అత్యుత్తమ సమావేశ కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. "లెట్స్ గో, లెట్ గో" ప్రచారంతో ఈ రిసార్ట్ లగ్జరీ జీవనశైలికి కొత్త నిర్వచనంగా మారబోతోంది. షారూఖ్ ఖాన్ హాజరుతో ఈ ఈవెంట్ ప్రపంచవ్యాప్తంగా అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. దక్షిణాసియాలో 2025లో జరిగే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈవెంట్‌గా నిలిచే ఈ ఓపెనింగ్ కోసం %ఎ్రూ% పాసులు కొరకు ఎదురుచూస్తున్న సందడి మొదలైపోయింది. ఆగస్టు 2, 2025 – ఓ మరిచిపోలేని రోజు కావనుంది!సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక ప్రారంభోత్సవం ద్వారా శ్రీలంక టూరిజం, హాస్పిటాలిటీ రంగాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉంది. అంతర్జాతీయ ప్రమాణాల కలిగిన క్యాసినోలు, నువా లగ్జరీ హోటల్, ప్రీమియం రిటైల్, కాన్ఫరెన్స్ హాల్స్ వంటి ఆధునిక సదుపాయాలతో ఈ ప్రాజెక్ట్ దేశ ఆర్థికవ్యవస్థకు కొత్త ఊపును తెస్తుందని భావిస్తున్నారు. షారూఖ్ ఖాన్ వంటి స్టార్ ప్రెజెన్స్ ఈవెంట్‌ను మరింత వైభవంగా మార్చి, దక్షిణాసియాలో లగ్జరీ టూరిజం కోసం ఇది ఒక సాంస్కృతిక మైలురాయిగా నిలవనుంది.

## జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'



హైదరాబాద్ : ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్లు అందించేందుకు సిద్ధమైంది జీతెలుగు. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జీతెలుగులో జూలై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, ప్రసారం కానుంది.

కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంధ్ర, సంధ్య, రాజేష్, నిహాల్, ఖుష్బూ రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## పీఎన్‌బీ మెట్‌లైఫ్ 99.57% వ్యక్తిగత క్లెయిమ్ సెటిల్‌మెంట్

పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (పీఎన్‌బీ మెట్‌లైఫ్), ఇండియాలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటి కాగా, ఇది 2025 ఆర్థిక సంవత్సరంలో 99.57 శాతం వ్యక్తిగత క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియోను ప్రకటించింది, పీఎన్‌బీ మెట్‌లైఫ్ సంస్థకు చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ మహేంద్ర మునోత్, "పీఎన్‌బీ మెట్‌లైఫ్‌లో, క్లెయిమ్‌లు అంటే లావాదేవీలు మాత్రమే కాదు, అవి కష్టసమయాల్లో మా అనుబంధాన్ని నిర్వచించే సమయాలు. వాళ్లకు అత్యంత అవసరమైన సమయంలో వారికి మద్దతుగా నిలిచేందుకు మేము గర్వపడతాము, అలాగే మా ఈ నిబద్ధతను మా క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో 99.57 శాతం అనేది ప్రతిబింబిస్తుంది. విస్తృతపరచిన డిజిటల్ ప్రక్రియల మద్దతుతో, మేము వేగంగాను, ఇబ్బందులు తగ్గిస్తూ, సానుభూతితో కూడిన అనుభవంతో మేము అందించగలుగుతున్నాము. మా కస్టమర్‌లకు అండగా నిలబడుతూ వేగం, సహానుభూతి, నిలకడలతో, మేము "మిల్‌కర్ ఆగే బఢే (కలిసి ముందుకు సాగుదాం" అనే మా వాగ్దానాన్ని నెరవేర్చుతున్నాము," అని చెప్పారు.

## ట్రస్ట్ ఎంఎఫ్ మల్టీ క్యాప్ ఫండ్ విడుదల

ట్రస్ట్ మ్యూచువల్ ఫండ్ తమ తాజా ఆఫర్ ట్రస్ట్ ఎంఎఫ్ మల్టీ క్యాప్ ఫండ్ ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ పథకం. కొత్త ఫండ్ ఆఫర్ జూన్ 30, 2025న ప్రారంభమై, జూలై 14, 2025న ముగుస్తుంది.

ట్రస్ట్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ సందీప్ బాగ్లా మాట్లాడుతూ "ట్రస్ట్ ఎంఎఫ్ మల్టీ క్యాప్ ఫండ్ మా ఉత్పత్తి సూట్‌కు ఒక వ్యూహాత్మక జోడింపుగా ఉంది. మార్కెట్ క్యాప్‌లలో క్రమశిక్షణతో కూడిన కేటాయింపుకు కట్టుబడి ఉండటం ద్వారా, ఈ ఫండ్ స్థిరత్వం, వృద్ధి , ఆవిష్కరణలను మిళితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది సమయ పక్షపాతాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది, పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక సంపద సృష్టికి బలమైన వేదికను అందిస్తుంది" అని అన్నారు.

## కొత్త ఉత్పత్తులు ఆవిష్కరిస్తున్ననథింగ్



లండన్ కేంద్రంగా ఉన్న టెక్నాలజీ కంపెనీ నథింగ్ , రెండు సరికొత్త ఉత్పత్తులు – తన మొట్టమొదటి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ నథింగ్ ఫోన్ , మొట్టమొదటి ఓవర్-ఇయర్ ఆడియో ఉత్పత్తి హెడ్ ఫోన్ ను భారతదేశంలో ప్రవేశపెడుతున్నట్టు నేడు ప్రకటించింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగదారులు తిరిగి ఊహించుకునేలా ఉద్దేశపూర్వక డిజైన్, గొప్ప సృజనాత్మకతతో కూడిన ఈ రెండు ఉత్పత్తులు నథింగ్ దార్శనికతను ప్రతిబింబిస్తాయి.

## "టొయోటా సర్వీస్ క్యాంపెయిన్" ప్రారంభం




బెంగళూరు : సర్వీస్, టైర్లు, ఉపకరణాలు మరియు మరిన్నింటిపై అద్భుతమైన ఆఫర్‌లతో టొయోటా ఈ సీజన్‌లో తమ 'అద్భుతమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్'ను తీసుకురావటం ద్వారా మరింత విలువను జోడిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వర్షాలకు మీ వాహనాన్ని సిద్ధం చేయడం, ఇంటీరియర్‌లను రిఫ్రెష్ చేయడం లేదా టైర్ , బ్యాటరీ తనిఖీలతో సజావుగా ప్రయాణించేలా చూసుకోవడం ద్వారా మిమ్మల్ని ఈ వర్షాకాలంలో రోడ్డుపై సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించటానికి తోడ్పడుతుంది.

ఈ ప్రచారం గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్, సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ వైస్ ప్రెసిడెంట్, వైస్టైన్ సిగామణి మాట్లాడుతూ, "టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో, సౌకర్యవంతమైన యాజమాన్య అనుభవం పట్ల మా నిబద్ధత 'కస్టమర్ ఫస్ట్' విధానం ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది. దక్షిణ భారతదేశంలో ప్రత్యేకమైన ' టొయోటా సర్వీస్ క్యాంపెయిన్'ను ప్రారంభించడం పట్ల మేము సంతోషంగా ఉన్నాము. ఉచిత తనిఖీల నుండి సర్వీస్, టైర్లు మరియు ఉపకరణాలపై ప్రత్యేక ఆఫర్ల వరకు, ఈ ప్రచారం సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాలను నిర్ధారించడం ద్వారా మా కస్టమర్లకు మద్దతు ఇవ్వడానికి రూపొందించాము.." అని అన్నారు.

## టాఫే, అగ్ కోల నడుమ ఒప్పందం

చెన్నై : టాఫే, ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్లు మరియు వ్యవసాయ పరికరాల తయారీదారులలో ఒకటి. బ్రాండ్ హక్కులు, వాణిజ్య అంశాలు మరియు వాటాలపై అగ్ కో తో సమగ్ర అవగాహనకు వచ్చినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీమతి మల్లికా శ్రీనివాసన్, ఛైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్,మాట్లాడుతూ, టఫే వృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న ఈ సమయంలో, అగ్ కో తో మా దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని గౌరవిస్తూ, మద్దతు అందిస్తున్నందుకు మాకు చాల సంతోషంగా ఉంది. అగ్ కో లో క్రియాశీల వాటాదారులుగా మా మద్దతు కొనసాగుతూనే ఉంటుంది. " అన్నారు.

## జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఐవన్నీ ప్రారంభం

ఎంఎస్‌ఎంఈ దినోత్సవం సందర్భంగా, భారతదేశం అంతటా చిన్న వ్యాపారాలకు వ్యాపారి లావాదేవీలను మార్చడానికి మరియు డిజిటల్ చెల్లింపు అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన మొబైల్ అప్లికేషన్ ఐవన్నీ ని జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రారంభించింది.

"ఐవిన్నీ ప్రతి వ్యాపారికి డిజిటల్ చెల్లింపులను సులభంగా మరియు సురక్షితంగా చేయడానికి రూపొందించబడింది. స్మార్ట్‌ఫోన్‌ను స్మార్ట్ పేమెంట్ అసిస్టెంట్‌గా మార్చడం ద్వారా, మేము వ్యాపార యజమానులకు మరింత నియంత్రణ, విశ్వాసం మరియు వృద్ధిపై దృష్టి పెట్టడానికి సమయాన్ని ఇస్తున్నాము. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో, నిజంగా తేడాను కలిగించే ఆచరణాత్మక, వినూత్న పరిష్కారాలతో ఎంఎస్ః ఎంఈ లను శక్తివంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము, "అని జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ చీఫ్ ఇన్ఫర్మేషన్ %ఃడ% డిజిటల్ ఆఫీసర్ ఆశిష్ గోపాల్ సక్సేనా అన్నారు.

## మార్కెట్లకు స్వల్ప లాభాలు ట్రేడ్ డీల్‌పై మదుపర్ల దృష్టి..



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ వార్తలపై దృష్టిపెట్టిన మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో నేటి ట్రేడింగ్‌లో తీవ్ర ఊగిసలాటకు గురైన సూచీలు చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,450 మార్క్ దాటింది.

ఈ ఉదయం 83,306.81 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే ఒత్తిడికి గురైంది. ఒక దశలో 83,015.83 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివర్లో కాస్త కోలుకుంది. మార్కెట్ ముగిసే సమయానికి 193.42 పాయింట్లు లాభపడి 83,432.89 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 25,331.65 - 25,470.25 మధ్య కదలాడింది. చివరకు 55.70 పాయింట్లు పెరిగి 25,461 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.38గా స్థిరపడింది.

ఆటోమొబైల్, టెలికాం, లోహ రంగాలు మినహా మిగతా అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఫార్మా, చమురు, ఐటీ, రియల్టీ, మీడియా రంగ సూచీలు 0.4 నుంచి 1 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా.. ట్రెంట్, టాటా స్టీల్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా పెరిగాయి.

## హైదరాబాద్‌లో ఎస్.ఎం.ఆర్. మాల్‌లో పివిఆర్ ఐనాక్స్ థియేటర్



పివిఆర్ ఐనాక్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని ఎస్ఎంఆర్ వినయ్ మాల్‌లో ఆధునిక డిజైన్, ప్రీమియం సీటింగ్ మరియు తాజా టెక్నాలజీతో కూడిన కొత్త 4-స్క్రీన్ మల్టీప్లెక్స్‌ను జూలై 4, 2025న ప్రారంభించింది. 849 సీట్ల సామర్థ్యంతో, ఇందులో 49 లెథరెట్ రిక్లైనర్లు ఉన్నాయి. 4 కె ప్రొజెక్షన్, డాల్బీ అట్మాస్ సౌండ్, హార్క్‌నెస్ స్క్రీన్‌లు మరియు ట్రిమ్‌వేయింగ్ 3డి టెక్నాలజీతో అత్యున్నత చిత్ర అనుభూతిని అందిస్తుంది. టీల్ టోన్ ఫోయర్, కస్టమ్ బ్యాక్‌లిట్ ఆర్ట్ వర్క్‌లు మరియు మల్టీ రాయితీ ఫుడ్ కౌంటర్లు ఈ ప్రాంగణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి.

ఈ మల్టీప్లెక్స్ ద్వారా పివిఆర్ ఐనాక్స్ హాఫీజ్‌పేట పరిసరాల్లో వాణిజ్యాభివృద్ధికి ప్రోత్సాహం ఇస్తోంది. 'కాపెక్స్ బై పివిఆర్' మోడల్ కింద అభివృద్ధి చేసిన ఈ థియేటర్, ప్రీమియం సినిమా అనుభూతిని ప్రజలకు దగ్గరగా తీసుకురావడమే కాక, డిజైన్, వినోదం మరియు సేవల పరంగా కంపెనీ నాణ్యతకు సూచికగా నిలుస్తోంది. 111 నగరాల్లో 1747 స్క్రీన్‌లతో దేశవ్యాప్తంగా ప్రసారమవుతున్న పివిఆర్ ఐనాక్స్, భారతీయ సినిమా రంగంలో సాంకేతికత, కంటెంట్, సేవల పరంగా సరికొత్త ప్రమాణాలను స్థాపిస్తూ ముందుకు సాగుతోంది.

## ప్రపంచ రికార్డు సాధించిన ప్రీతి జోడియాక్ మిక్సర్




వెర్పుని ఇండియాకు చెందిన ప్రీతి జోడియాక్ మిక్సర్ గ్రైండర్, కొచ్చి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలో ఏకకాలంలో నిర్వహించిన గ్రైండింగ్ ఛాలెంజ్ ద్వారా ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మిక్సర్‌గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమంలో మిక్సర్ 30 కఠిన పదార్థాలను మెత్తబరిచింది. 750వా వేగా డబ్ల్యూ5 మోటార్‌తో కూడిన ఈ మిక్సర్, శక్తివంతమైన పనితీరు, మన్నిక మరియు ఖచ్చితత్వానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ ఘనత భారత ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాక, వెర్పుని ఇండియాను గృహోపకరణ రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలిపింది.

ఈ రికార్డు కార్యక్రమం వినియోగదారులు, ఇన్ఫ్లుయెన్సర్లు, న్యాయనిర్ణేతలు సహా ప్రేక్షకుల ముందే ప్రత్యక్షంగా నిర్వహించబడింది. ఒక్కసారిగా నాలుగు నగరాల్లో 120 మందికి పైగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొని, 30 కఠినమైన పదార్థాలను మిక్సర్‌లో గ్రైండ్ చేయడం ద్వారా ఈ ఘనతను సాధించారు. టైల్స్, ఇటుకలు, కొబ్బరి చిప్పలు వంటి పదార్థాలను నిరంతరం గ్రైండ్ చేసినప్పటికీ మిక్సర్ ఎటువంటి అంతరాయం లేకుండా పనిచేయడం దీని ఇంజినీరింగ్ సౌలభ్యాన్ని నిరూపించింది. "ఇది కేవలం శక్తి యొక్క ప్రదర్శన కాదు, ఇది భారత ఆవిష్కరణలకు ఉన్న అంతర్జాతీయ స్థాయి సామర్థ్యాన్ని చూపించింది," అని వెర్పుని ఇండియా సీఈఓ గుల్బహార్ తౌరానీ అన్నారు.

ప్రీతి బ్రాండ్ వినియోగదారుల కోసం జీవితాంతం ఉచిత సేవలను అందించడంతో పాటు, అనుభవజ్ఞులైన బ్రాండ్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచ స్థాయి బ్రాండ్‌లైన ఫిలిప్స్, గాగ్గియా, సేకో, బరిస్టా వంటి వాటితో కలిసి, ప్రీతి బ్రాండ్‌కు చెందిన ఈ ప్రపంచ రికార్డు, వెర్పుని ఇండియాను గృహోపకరణ రంగంలో గర్వంగా నిలిపింది. భారతీయ వంటశాలల నిత్య అవసరాలను తీర్చడంలో ప్రీతి జోడియాక్ అత్యుత్తమ భాగస్వామిగా నిలుస్తోంది. ఈ రికార్డు ప్రదర్శన, నూతన ప్రమాణాలను ఏర్పరచడమే కాకుండా, గృహోపకరణాల రంగంలో భారతదేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో పటిష్టంగా స్థాపించింది.

## పిఇటి-రహిత రథయాత్ర పూరిని శుభ్రపరుస్తుంది



ఆనందన %-% కోకా-కోలా ఇండియా ఫౌండేషన్, హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్, పూరి మునిసిపాలిటీ మరియు స్థానిక భాగస్వాముల సహకారంతో, మైదాన్ సాఫ్ ప్రచారం కింద 'యూజ్డ్ పిఇటి బాటిల్-రహిత పూరి రథయాత్ర 2025' చొరవను ప్రారంభించింది. రథయాత్ర సందర్భంగా బాధ్యతాయుతమైన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించడానికి దాదాపు 200 మంది వాలంటీర్లు, 200 పిఇటి సేకరణ డబ్బాలు మరియు 10 హెల్ప్ డెస్క్‌లను నియమించారు. ఒడిశా అటవీ మరియు పర్యావరణ మంత్రి మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో క్లీన్-అప్ డ్రైవ్‌తో ఈ చొరవ ప్రారంభించబడింది. పర్యావరణ అవగాహన పెంచడానికి ప్లోగ్ రన్‌లు, బీచ్ క్లీనప్‌లు మరియు ఒడియాలో నుక్కడ్ నాటకాలు వంటి కార్యకలాపాలు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌లో ఉన్నాయి.

ఈ చొరవ స్థిరత్వం మరియు సామాజిక ప్రభావంపై దృష్టి సారించిన బలమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది. కోకా-కోలా ఇండియా నాయకత్వం ప్రచార విజయానికి కీలకంగా సమిష్టి బాధ్యత మరియు రీసైక్లింగ్ ఆవిష్కరణలను నొక్కి చెప్పింది. హెచ్‌సిసిబి యొక్క 'గ్రీన్ స్వీప్' ప్రాజెక్ట్ వ్యూహాత్మక వ్యర్థాల సేకరణ మరియు శిక్షణ పొందిన లిసఫాయి సాథిస్‌లితో ఈ ప్రయత్నాన్ని పూర్తి చేసింది. దాని విస్తృత లక్ష్యంలో భాగంగా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన సాంస్కృతిక మరియు క్రీడా కార్యక్రమాలలో మైదాన్ సాఫ్‌లి ప్రచారం అమలు చేయబడింది, అవగాహన మరియు మార్పును నడిపిస్తుంది. ఈ సమిష్టి ప్రయత్నాల ద్వారా, పూరిలో 2025 రథయాత్ర పర్యావరణ స్పృహతో కూడిన వేడుకలో ఒక ప్రమాణాన్ని ఏర్పాటు చేయడం, సమాజ చర్యను పర్యావరణ నిర్వహణతో సమలేఖనం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## భారతదేశంలో అతిపెద్ద సోలార్ ఫ్రేమ్ ప్లాంట్ ప్రారంభం




గుజరాత్‌కు చెందిన హెచ్%ఃడ%హెచ్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలోని రాజ్‌కోట్‌లో దేశపు అతిపెద్ద అల్యూమినియం సోలార్ ప్యానెల్ ఫ్రేమ్ తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. జూలై 4, 2025న కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సిఆర్ పాటిల్ ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. రూ. 150 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ఈ ప్లాంట్ సంవత్సరానికి 24,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని కలిగి , పూర్తి సామర్థ్యంతో రూ. 700-750 కోట్ల అమ్మకాలను సాధించగలదు. భారతదేశం ప్రస్తుతం 90-95% అల్యూమినియం సోలార్ ఫ్రేమ్‌లను దిగుమతి చేసుకుంటుండగా, ఈ ప్లాంట్ 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి ఊతమిచ్చే విధంగా దేశీయ తయారీకి గణనీయ మద్దతుగా నిలవనుంది.

2030 నాటికి 500 గిగావాట్లు పునరుత్పాదక ఇంధన లక్ష్యంలో సుమారు 280 గిగావాట్లు సౌర విద్యుత్‌ను భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో, ఈ ప్లాంట్ దేశంలో స్వదేశీ సోలార్ ఉత్పత్తుల పటిష్టతను బలపరచనుంది. ప్లాంట్ అత్యాధునిక సాంకేతికతతో ఎస్ కాడా, ఐఓటీ ఆధారిత ఉత్పత్తి, ఇన్-హౌస్ ఆర్ అండ్ డి, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థతో అమర్చబడి ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారయ్యే ఈ ఫ్రేమ్‌లు 100% పునర్వినియోగ సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో పాటు రోహెచ్‌ఎస్ %ఃడ% రీచ్ ప్రమాణాలను పాటిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయ పరిశ్రమను మద్దతు ఇవ్వడమే కాకుండా, పర్యావరణ అనుకూలమైన ఇంధన మార్గాలను ప్రోత్సహించడంలో కూడా ఇది కీలకపాత్ర పోషించనుంది.

## ఒప్పో రెనో 14 సిరీస్: ఏఐ, జూమ్, పవర్ ప్యాక్డ్




ఒప్పో రెనో 14 సిరీస్: ఏఐ, జూమ్, పవర్ ప్యాక్డ్ ఒప్పో ఇండియా జూలై 2025లో రెనో 14 సిరీస్‌ను అధికారికంగా విడుదల చేసింది, ఇందులో రెనో 14 మరియు రెనో 14 ప్రో మోడళ్లు కలవు. వీటిలో 3.5%ఇ% లాస్‌లెస్ టెలిఫోటో జూమ్ కెమెరా, ఐపి69 వరకు వాటర్‌ప్రూఫ్ బాడీ, మరియు ప్రపంచంలోనే మొట్టమొదటి పరిమాణం 8450 చిప్‌సెట్‌తో కూడిన ఫోన్ ఉన్నాయి. రెనో 14 ప్రో 4 కే 60 ఎఫ్‌పిఎస్ వీడియో రికార్డింగ్, ఏఐ ఆధారిత ఇమేజ్ ఎడిటింగ్ ఫీచర్లు, అండర్ వాటర్ మోడ్ వంటి అత్యాధునిక కెమెరా ఫీచర్లను అందిస్తుంది. వైర్‌లెస్ ఛార్జింగ్, 6000ఎంఏహెచ్-6200ఎంఏహెచ్ బ్యాటరీలు, ఏఐ టూల్‌బాక్స్, జెమిని ఇంటిగ్రేషన్ వంటి టెక్నాలజీలతో ఒప్పో ఈ సిరీస్‌ను అన్ని వర్గాల వినియోగదారులకు ఆకర్షణీయంగా చేసింది.కలర్‌ఓఎస్15 ద్వారా గూగుల్ జెమిని ఏఐతో దీని అనుసంధానం, ఇంటెలిజెంట్ అసిస్టెంట్, టాస్క్ షెడ్యూలింగ్, ఏఐ ట్రాన్స్‌క్రిప్షన్, రియల్ టైమ్ ట్రాన్స్‌లేషన్ వంటి ఫీచర్లను అందిస్తుంది. రెనో 14 సిరీస్ ధరలు ₹34,200 (ఫ్లెక్సీ ఆఫర్‌తో) నుండి ప్రారంభమవుతాయి, మరింత ప్రీమియం వేరియంట్లు ₹54,999 వరకు ఉన్నాయి. రెనో 14 తో పాటు విడుదలైన ఒప్పో ప్యాడ్ ఎస్.ఇ. టాబ్లెట్, పెద్ద డిస్‌ప్లే, 11 గంటల బ్యాటరీ బ్యాకప్, టువ్ సర్టిఫికేషన్‌తో వస్తుంది. జూలై 8 నుండి సిరీస్ విక్రయానికి అందుబాటులో ఉండగా, ప్రీబుకింగ్ చేసేవారికి నో-కాస్ట్ ఈఎంఐ, క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ బోనస్, అదనపు వారంటీ వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తున్నాయి. రెనో 14 సిరీస్ ఏఐ ఫోటోగ్రఫీలో విప్లవాత్మకమైన దశగా నిలుస్తోంది. ఇందులోని ఏఐ ఎడిటర్ 2.0, ఏఐ పర్ఫెక్ట్ షాట్, ఏఐ అన్‌బ్లర్, ఏఐ ఎరేజర్ 2.0, ఏఐ బెస్ట్ ఫేస్ వంటి టూల్స్ వినియోగదారులను ప్రొఫెషనల్‌లా ఫోటోలు తీర్చిదిద్దేలా చేస్తాయి.

## యాక్సిస్ సర్వీసెస్ ఆపర్చునిటీస్ ఫండ్ ప్రారంభం

ముంబై : భారతదేశంలోని ప్రముఖ ఆస్తి నిర్వహణ కంపెనీలలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, సేవల థీమ్‌ను అనుసరించే ఓపెన్-ఎండ్ ఈక్విటీ పథకం అయిన యాక్సిస్ సర్వీసెస్ ఆపర్చునిటీస్ ఫండ్‌ను ఈరోజు ప్రారంభించినట్లు ప్రకటించింది. కొత్త ఫండ్ ఆఫర్ జూలై 4, 2025న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమై జూలై 18, 2025న ముగుస్తుంది. భారతదేశం యొక్క సేవల ఆధారిత ఆర్థిక పరివర్తనలో ముందంజలో ఉన్న కంపెనీల జాగ్రత్తగా నిర్వహించబడిన పోర్ట్‌ఫోలియోను పెట్టుబడిదారులకు అందించడానికి యాక్సిస్ సర్వీసెస్ ఆపర్చునిటీస్ ఫండ్ రూపొందించబడింది. సేవా ఆధారిత ఆఫర్‌ల నుండి వారి ప్రధాన ఆదాయాలను పొందే స్కేలబుల్, మూలధన-సమర్థవంతమైన మరియు పోటీతత్వ ప్రయోజనకరమైన వ్యాపారాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన పెరుగుదలను సృష్టించడం ఈ ఫండ్ లక్ష్యం. ఈ నిధిని శ్రేయష్ దేవల్కర్ (హెడ్ – ఈక్విటీ), సచిన్ రెలేకర్ (సీనియర్ ఫండ్ మేనేజర్) మరియు శ్రీమతి కృష్ణ నారాయణ్ (విదేశీ పెట్టుబడుల కోసం) నిర్వహిస్తారు.

## గృహ రుణ వడ్డీ రేట్లను తగ్గించిన బ్యాంక్ ఆఫ్ బరోడా

ముంబై : ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, తన గృహ రుణ వడ్డీ రేట్లను మరింత తగ్గిస్తున్నట్లు ప్రకటించింది, తక్షణమే అమలులోకి వస్తుంది, దీనిని సంవత్సరానికి 7.45%కి తగ్గించింది మరియు నిల్ ప్రాసెసింగ్ ఫీజును కూడా అందిస్తోంది. ఈ దశ తన గృహ రుణ రుణగ్రహీతలకు గృహ రుణాలను మరింత సరసమైనదిగా చేయడం మరియు క్రెడిట్ వృద్ధిని పెంచడం అనే బ్యాంక్ నిబద్ధతకు అనుగుణంగా ఉంది.

రతీయ రిజర్వ్ బ్యాంక్ పాలసీ రేటు సడలింపుకు ప్రతిస్పందనగా, జూన్‌లో బ్యాంక్ తన గృహ రుణ వడ్డీ రేట్లను సంవత్సరానికి 8.00% నుండి 7.50%కి తగ్గించిన తర్వాత ఈ తాజా రేటు తగ్గింపు జరిగింది.

దీనిపై , బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్శ్రం జయ్ ముదలియార్ మాట్లాడుతూ, "గృహ యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధత కోసం మేము కృషి చేస్తూనే ఉన్నాము. మా గృహ రుణ వడ్డీ రేట్లలో ఈ తాజా తగ్గింపు పౌరుల ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడం మరియు రుణ వృద్ధిని ఉత్తేజపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. రుణ డిమాండ్‌ను పెంచే విస్తృత ఆర్థిక లక్ష్యాలకు దోహదపడుతూనే, రేటు ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలనే ఉద్దేశ్యంతో బ్యాంక్ ఆఫ్ బరోడా తన రుణ వ్యూహాన్ని అభివృద్ధి చెందుతున్న ద్రవ్య విధాన వాతావరణంతో సమలేఖనం చేస్తూనే ఉంది. " అన్నారు.

## జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఐవన్నీ ప్రారంభం

ఎంఎస్‌ఎంఈ దినోత్సవం సందర్భంగా, భారతదేశం అంతటా చిన్న వ్యాపారాలకు వ్యాపారి లావాదేవీలను మార్చడానికి మరియు డిజిటల్ చెల్లింపు అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన మొబైల్ అప్లికేషన్ ఐవన్నీ ని జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రారంభించింది.

"ఐవిన్నీ ప్రతి వ్యాపారికి డిజిటల్ చెల్లింపులను సులభంగా మరియు సురక్షితంగా చేయడానికి రూపొందించబడింది. స్మార్ట్‌ఫోన్‌ను స్మార్ట్ పేమెంట్ అసిస్టెంట్‌గా మార్చడం ద్వారా, మేము వ్యాపార యజమానులకు మరింత నియంత్రణ, విశ్వాసం మరియు వృద్ధిపై దృష్టి పెట్టడానికి సమయాన్ని ఇస్తున్నాము. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో, నిజంగా తేడాను కలిగించే ఆచరణాత్మక, వినూత్న పరిష్కారాలతో ఎంఎస్ః ఎంఈ లను శక్తివంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము, "అని జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ చీఫ్ ఇన్ఫర్మేషన్ %ఃడ% డిజిటల్ ఆఫీసర్ ఆశిష్ గోపాల్ సక్సేనా అన్నారు.

## బిర్లా ఓపస్ పెయింట్స్ 'దునియా కో రంగ్ దో'

హైదరాబాద్ ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలోని బిర్లా ఓపస్ పెయింట్స్, 'దునియా కో రంగ్ దో' అనే దాని ప్రధాన తత్వశాస్త్రంపై నిర్మించి, వారి కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది, ఇది హృదయపూర్వక జాతీయ చొరవ, ఇది భారతదేశపు కాలాతీత స్మారక చిహ్నాలను జీవం పోస్తుంది, ఐకానిక్ గేట్‌వే ఆఫ్ ఇండియాతో ప్రారంభించి, రంగుల శక్తి దేశవ్యాప్తంగా గర్వం, అందం మరియు పరివర్తనను ఎలా తిరిగి రేకెత్తించగలదో వెల్లడిస్తుంది.

చిత్ర ప్రారంభం గురించి బిర్లా ఓపస్ పెయింట్స్ సిఈఓ రక్షిత్ హర్గేవ్, మాట్లాడుతూ "మా మునుపటి ప్రచారాల నుండి ప్రభావవంతమైన సందేశం మరియు ప్రేక్షకుల ప్రతిస్పందనను అనుసరించి, శక్తివంతమైన రంగులు మరియు నమూనాల ద్వారా పరివర్తన యొక్క అవకాశాలను తిరిగి ఊహించడం ద్వారా భారతదేశ వారసత్వాన్ని జరుపుకునే మా కొత్త కమ్యూనికేషన్‌ను పరిచయం చేయడానికి మేము చాలా గర్వపడుతున్నాము. ఈ చిత్రం రంగుల ప్రభావాన్ని మరియు ప్రదేశాలను అందంగా తీర్చిదిద్దడానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది, అదే సమయంలో జాతీయ స్ఫూర్తి మరియు గర్వానికి దోహదపడుతుంది." అన్నారు.

## రేంజ్ రోవర్ స్పోర్ట్ ఎస్వీ బ్లాక్ విడుదల



రేంజ్ రోవర్ తాజాగా ప్రపంచానికి పరిచయం చేసిన స్పోర్ట్ ఎస్వీ బ్లాక్ ఎడిషన్, మోనోక్రోమ్ బ్లాక్ థీమ్‌తో స్పోర్ట్స్ లగ్జరీకు ఓ కొత్త నిర్వచనాన్ని అందిస్తోంది. ఇందులో నార్విక్ గ్లోస్ బ్లాక్ బాడీ, కార్బన్ ఫైబర్ బోనెట్, 23 అంగుళాల బ్లాక్ అల్లాయ్ వీల్స్, బ్లాక్ బ్రేక్ కాలిపర్లు, ప్రత్యేకమైన బ్లాక్ సిరామిక్ ఎస్వీ బ్యాడ్జ్‌లతో సహా ప్రతి భాగంలో నలుపు రంగు అద్భుతంగా ప్రతిబింబించబడింది.ఇంటీరియర్ పరంగా, ఇది ఎబోనీ విండ్సర్ లెదర్, ఇల్యూమినేటెడ్ ట్రెడ్‌ప్లేట్స్, గ్లోస్ గ్రాండ్ బ్లాక్ ఫినిషర్లతో విలాసవంతమైన, కానీ స్పోర్టీ అనుభూతిని అందిస్తుంది. 635 పిఎస్‌లు సామర్థ్యం గల 4.4లీ ట్విన్ టర్బో ఎంహెచ్ఈవీ వి8 పెట్రోల్ ఇంజిన్ తో కేవలం 3.6 సెకన్లలో 0-60మైళ్ళ వేగం వేగం అందిస్తుంది.

ఈ కారులో ఉన్న 6 డి డైనమిక్స్ సస్పెన్షన్ మరియు 'బాడీ అండ్ సోల్' సీట్లతో వచ్చే సెన్సరీ ఆడియో వ్యవస్థ లాంటి అత్యాధునిక సాంకేతికతలు, ఈ కారుని రేంజ్ రోవర్ యొక్క అత్యుత్తమ పెర్ఫార్మెన్స్ మోడల్‌గా నిలిపాయి. ఇది గుడ్‌వుడ్ ఫెస్టివల్ ఆఫ్ స్పీడ్‌లో ప్రివ్యూకై, 2025 చివరిలో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది.

## అమెజాన్ ప్రైమ్ డే 2025కు ఎస్ఎంబిలకు బలమైన మద్దతు

అమెజాన్ ఇండియా, జూలై 12-14, 2025 మధ్య మూడు రోజులుగా జరిగే ప్రైమ్ డే కోసం చిన్న, మధ్య తరహా వ్యాపారాలను (ఎస్ఎంబి) సమర్థంగా సిద్ధం చేస్తోంది. ఇది తొలిసారి మూడు రోజులుగా నిర్వహించబోయే ప్రైమ్ డే కావడం విశేషం. దేశవ్యాప్తంగా వేలాది చిన్న వ్యాపారాలు గృహాలంకరణ, వంటగది, దుస్తులు, అందం, చేతిపనులు వంటి విభాగాల్లో డీల్స్, కొత్త ఉత్పత్తులు అందించడానికి సన్నద్ధమవుతున్నాయి. అమెజాన్, ఎస్ ఎంబిల అవసరాలు, సవాళ్లను అర్థం చేసుకుని, రుసుము తగ్గింపులు, 'ప్రైమ్ డే లాంచ్' బ్యాడ్జ్, స్క్రీన్ షేరింగ్ మద్దతు వంటి పలు ప్రత్యేక ఫీచర్లు, ప్రోగ్రామ్‌లు అందిస్తోంది.

ప్రైమ్ డే వేడుకలలో భాగంగా 'స్టెప్' అవార్డులు, 'సెల్లర్ రివార్డ్స్' వంటి ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా అమెజాన్, ప్రతిభను గుర్తించి పురస్కరిస్తోంది. ప్రైమ్ సభ్యులు మూడు రోజుల పాటు పెద్ద డీల్స్, కొత్త ప్రొడక్ట్ లాంచ్‌లు, ఉచిత డెలివరీ, డిస్కౌంట్లు పొందవచ్చు. ఫూల్ వంటి బ్రాండ్లు అమెజాన్‌తో తమ విజయాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొంటూ, ప్రైమ్ డే వృద్ధి, విజిబిలిటీ, మార్కెట్ ఎక్స్‌పాంషన్‌కు కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నాయి. ఈ ప్రైమ్ డే 2025, ఎస్ఎంబీలకు తమ బ్రాండ్‌లను నిలబెట్టుకునే గొప్ప అవకాశం.

## ఐక్యూఓ 13 ఏస్ గ్రీన్ ఎడిషన్ జూలై 12న విడుదల




ఐక్యూఓ తన ఫ్లాగ్‌షిప్ ఐక్యూఓ 13 స్మార్ట్‌ఫోన్‌కు కొత్త ఏస్ గ్రీన్ స్పెషల్ ఎడిషన్‌ను ప్రకటించింది, ఇది జూలై 12 అర్ధరాత్రి నుంచి ఐక్యూఓ ఇ-స్టోర్ మరియు అమెజాన్.ఇన్లో రూ. 52,999 ప్రారంభ ధరకు అందుబాటులో ఉంటుంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ2, 2కె 144హెర్ట్జ్ డిస్‌ప్లే, 50 ఎంపి ట్రిపుల్ కెమెరా సెటప్, 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో పాటు 120వా ఫాస్ట్ చార్జింగ్ వంటి టాప్-టియర్ ఫీచర్లను కలిగి ఉన్న ఈ ఫోన్, అత్యున్నత పనితీరు, థర్మల్ మేనేజ్‌మెంట్ మరియు ఏఐ ఆధారిత ఫోటో టూల్స్‌తో ముందంజలో ఉంది. మేక్ ఇన్ ఇండియా కింద దీన్ని గ్రేటర్ నోయిడాలో తయారు చేస్తారు, అలాగే 670ం సర్వీస్ సెంటర్ల ద్వారా మెరుగైన పరచబడిన సేవను కూడా అందిస్తారు.



# పాకిస్తాన్‌కు "మైక్రోసాఫ్ట్" గుడ్ బై

పెషావర్‌: ఆర్థిక సంక్షోభం, ఉగ్రవాదం, రాజకీయ అస్థిరత ఇలా అనేక కారణాలతో పాకిస్తాన్ సతమవుతోంది. పూర్తిగా వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అయిన పాకిస్తాన్లో కొద్దోగొప్పో ఉన్న టెక్నాలజీ కంపెనీలు కూడా తమ కార్యాలయాలను మూసేస్తున్నాయి. టెక్ దిగ్గజం "మైక్రోసాఫ్ట్" జూలై 3, 2025 నుంచి పాకిస్తాన్ నుంచి నిష్క్రమించింది. కనీసం ఎలాంటి అధికారిక ప్రకటన చేయకుండానే ఆ దేశం నుంచి వెళ్లిపోయింది. పాకిస్తాన్లో మైక్రోసాఫ్ట్ చీఫ్గా ఉన్న జావాద్ రెహ్మాన్ ఈ విషయాన్ని బయటపెట్టారు. దీనిని " ఒక యుగం ముగింపు" అని అభివర్ణించారు.25 ఏళ్ల క్రితం పాకిస్తాన్లో డిజిటల్ వృద్ధిని రూపొందించడానికి మైక్రోసాఫ్ట్ మార్చి 7, 2000లో ఆ దేశంలోకి ప్రవేశించింది. ఇప్పుడు తన పావు శతాబ్దపు బంధాన్ని తెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన నిష్క్రమణకు ఎలాంటి కారణాలు చెప్పనప్పటికీ, ఈ చర్య వెనక రాజకీయ, ఆర్థిక గందరగోళం, పేలవమైన వాణిజ్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ దేశ పరిశీలకులు చెబుతున్నారు. ఈ కారణాలతో పాకిస్తాన్లో మైక్రోసాఫ్ట్ పనిచేయడం అసాధ్యంగా చేశాయి. దేశ ఆర్థిక సంవత్సరం 2024 వాణిజ్య లోటు 24.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది, జూన్ 2025లో నిల్వలు కేవలం 11.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి, ఇది టెక్ దిగుమతులు మరియు విదేశీ పెట్టుబడులను ప్రభావితం చేసింది.దీంతో పాటు పేదరికంతో బాధపడుతున్న పాకిస్తాన్లో స్థానిక ప్రతిభ కూడా లేదు. స్థానిక ప్రతిభ, సామర్థ్యం లేకపోవడం, పాకిస్తాన్లో తెలివైన సాంకేతిక నిపుణుల కొరత లేదా మార్కెట్ డిమాండ్ లేదు. మల్టీనేషనల్ కంపెనీ కార్యకలాపాలు కొనసాగించడానికి అవసరమైన రాజకీయ, ఆర్థిక పరిస్థితులు లేకపోవడంతోనే టెక్ కంపెనీలు పాక్ నుంచి వెళ్లిపోతున్నాయి.ఇదే కాకుండా, భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే టెక్ రంగంలో అగ్రగామిగా ఉంది.విధానాలు, బలమైన దౌత్య సంబంధాలతో భారత్ ఇప్పుడు ప్రపంచంలో ప్రముఖ దేశంగా కనిపిస్తోంది. మరోవైపు,మదరసా విద్య అక్కడి యువతలో నైపుణ్యాలు లేకుండా చేస్తున్నాయి.

# మీ ప్రధాని మా బిహారీ బిడ్డ

**● నవ భారత్‌కు ఆకాశం కూడా హద్దు కాదు ● ట్రినిడాడ్ అండ్ టోబాగో లోని ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ**
**● మోడీ గౌరవార్థం సంప్రదాయ విందు ఏర్పాటు**



న్యూఢిల్లీః నవ భారతానికి ఆకాశం కూడా హద్దు కాదని, అంతకుమించి భారత్ ఎదుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ట్రినిడాడ్ అండ్ టోబాగో చేరుకున్న ఆయన.. ఆ దేశంలోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. 1999 తర్వాత ఈ దేశంలో ఒక భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. ఈ కార్యక్రమంలో ట్రినిడాడ్ అండ్ టోబాగో ప్రధాని కమలా పెర్సాద్ బిసెస్సార్, ఆమె కేబినెట్ సభ్యులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశంలోని భారతీయ కమ్యూనిటీపై ప్రధాని మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. వీరంతా భారత నేలను వదిలి వచ్చినా, అక్కడి ఆత్మను వదల్లేదని మెచ్చుకున్నారు. ప్రధాని కమలా కుటుంబ మూలాలు కూడా భారత్లోని బిహార్లో ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆమెను 'బిహార్ కీ బేటీ' (బిహార్ బిడ్డ) అని పిలిచిన మోడీ.. 'కమలా గారి పూర్వీకులు కూడా బిహార్లోని బక్సర్కు చెందిన వారే. ఆమె స్వయంగా ఆ ప్రాంతంలో పర్యటించారు కూడా. ఆమెను అందరూ చాలా గర్వంగా 'బిహార్ బిడ్డ' అని పిలుస్తారు. ఇక్కడ చాలా మంది పూర్వీకులు బిహార్కు చెందినవారే' అని వివరించారు.కాగా ట్రినిడాడ్ %ఁ% టొబాగో ప్రధాన మంత్రి గౌరవనీయ కమలా పెర్సాద్–బిస్సేసర్ నిర్వహించిన సాంప్రదాయ విందుకు ప్రధాన మంత్రి హాజరయ్యారు.

04 జూలై, 2025ప్రింట్ న్యూస్ ఫేస్బుక్ ట్విట్టర్ లింక్డ్ఇన్ సంప్రదాయ విందు

ట్రినిడాడ్ %ఁ% టొబాగో ప్రధాన మంత్రి గౌరవనీయ కమలా పెర్సాద్–బిస్సేసర్ నిర్వహించిన సాంప్రదాయ విందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరయ్యారు. ట్రినిడాడ్ %ఁ% టొబాగో ప్రధాన మంత్రి కమలా పెర్సాద్–బిస్సేసర్ నిర్వహించిన విందులో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోహారీ ఆకుపై ఆహారాన్ని వడ్డించారు, ఇది ట్రినిడాడ్ %ఁ% టొబాగో ప్రజలకు, ముఖ్యంగా భారతీయ మూలాలు కలిగిన వారికి గొప్ప సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది.ఎక్స్ పోస్ట్లో, ప్రధాన మంత్రి "ప్రధాన మంత్రి కమలా పెర్సాద్–బిస్సేసర్ నిర్వహించిన విందులో సోహారీ ఆకుపై ఆహారాన్ని వడ్డించారు, ఇది ట్రినిడాడ్ %ఁ% టొబాగో ప్రజలకు, ముఖ్యంగా భారతీయ మూలాలు కలిగిన వారికి గొప్ప సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇక్కడ, పండుగలు మరియు ఇతర ప్రత్యేక కార్యక్రమాల సమయంలో తరచుగా ఈ ఆకుపై ఆహారాన్ని వడ్డిస్తారు." అని అన్నారు.అలాగే పోర్ట్ ఆఫ్ స్పెయిన్లో జరిగిన విందులో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ట్రినిడాడియన్ గాయకుడు రాణా మోహిప్పు కలిశారు, ఆయన కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకల సందర్భంగా 'వైష్ణవ జన తో' పాడారు.భారతీయ సంగీతం మరియు సంస్కృతి పట్ల శ్రీ మోహిప్కు ఉన్న మక్కువను ప్రధానమంత్రి అభినందించారు."కొన్ని సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని 'వైష్ణవ జన తో' పాడిన శ్రీ రాణా మోహిప్పు పోర్ట్ ఆఫ్ స్పెయిన్లో జరిగిన విందులో కలిశారు. భారతీయ సంగీతం మరియు సంస్కృతి పట్ల ఆయనకున్న మక్కువ ప్రశంసనీయం."అని వ్యాఖ్యానించారు.





# లామా విషయాల్లో జోక్యం చేసుకోవద్దు

## భారత్‌కు చైనా హెచ్చరిక



టిబెట్ : టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వారసుడి ఎంపికపై నిర్ణయం తీసుకునే హక్కు ఆయనకే ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై స్పందించిన చైనా . టిబెట్ విషయాల్లో భారత్ జోక్యం చేసుకోవడం తగదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని పరోక్ష హెచ్చరికలు చేసింది.అంతకుముందు ఇదే అంశంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ పరిధిలోనో ఉందన్నారు. దీనిపై తాజాగా చైనా విదేశాంగ శాఖ స్పందిస్తూ.. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడానికి టిబెట్ అంశాన్ని వాడుకోవడం భారత్ ఆపివేయాలని ఆశిస్తున్నామని పేర్కొంది. దలైలామా వారసుడిని ఆమోదించే హక్కు తమకు వారసత్వంగా కొనసాగుతోందని తెలిపింది.

**దలైలామా వారసత్వం ఎంతో ప్రత్యేకం!.. ఎంపిక ఆసక్తికరం**

మరోవైపు తన వారసత్వంపై లామా టెంజిన్ గ్యాట్సో(14వ దలైలామా) ఇటీవల స్పందిస్తూ.. తన మరణాంతరం ఇది కొనసాగుతుందని ప్రకటించారు. భవిష్యత్తు గురువును (పునర్జన్మ పొందిన బాలుడిని) గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చిచెప్పారు. అయినా చైనా మాత్రం తన మొండి వాదనను కొనసాగిస్తూనే ఉంది.



# ఆర్థిక వివరాలిస్తేనే పరిహారమా?

**విమాన ప్రమాద బాధిత కుటుంబాల ఆవేదన..!**

న్యూఢిల్లీ : గత నెల యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన విమాన దుర్ఘటనలో బాధిత కుటుంబాలకు ఎయిరిండియా తాత్కాలిక పరిహారం అందజేస్తోంది. అయితే, ఈ పరిహారం కోసం ఆర్థిక వివరాలు చెప్పాలంటూ తమను బలవంతపెడుతున్నారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఎయిరిండియా స్పందించింది. **అసలేం జరిగిందంటే..?**

విమాన ప్రమాదంలో పరిహారం అందాలంటే మృతుల కుటుంబాలు కొన్ని ఆర్థిక వివరాలను బహిర్గతం చేయాలంటూ ఎయిరిండియా ఒత్తిడి చేస్తోందని బ్రిటన్కు చెందిన న్యాయసంస్థ స్టీవర్ట్స్ ఆరోపించింది. ఈ కంపెనీ 40 బాధిత కుటుంబాల తరఫున పరిహార చెల్లింపు ప్రక్రియపై పనిచేస్తోంది. "మా క్లయింట్లకు ఎయిరిండియా ఓ ప్రశ్నావళిని పంపించింది. అందులో వ్యక్తిగత వివరాలతో పాటు ఆర్థిక సమాచారానికి సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. మృతి చెందిన వ్యక్తిపై దరఖాస్తుదారులు ఆర్థికంగా ఆధారపడి ఉన్నారా? లేదా అని ప్రశ్నించింది. దాన్ని చూసి మేం షాక్ అయ్యాం. దీనిపై అప్పీల్ చేశాం" అని స్టీవర్ట్స్ కంపెనీ ఆరోపణలు చేసింది. ఆ వివరాలు ఇవ్వకపోతే చెల్లింపులు రావని ఆ సంస్థ పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

ఈ వార్తలపై ఎయిరిండియా స్పందిస్తూ ఆరోపణలను ఖండించింది. "ఇవన్నీ నిరాధారం, అవాస్తవ కథనాలు. మృతులతో దరఖాస్తుదారులకు ఉన్న బంధాన్ని తెలుసుకునేందుకే మేం ఆ ప్రశ్నావళిని పంపించాం. అప్పుడే తాత్కాలిక చెల్లింపులను సరిగ్గా చేయగలం. ఇలాంటి విషయాల్లో కొన్ని విధివిధానాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇందుకోసం బాధిత కుటుంబాలకు మేం కావాల్సినంత సమయం ఇస్తున్నాం. వారికి అన్నివిధాలా అండగా ఉండాలనే మేం కోరుకుంటున్నాం" అని ఎయిరిండియా ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇప్పటివరకు 47 కుటుంబాలకు తాత్కాలిక చెల్లింపులు చేసినట్లు ఎయిర్లైన్ తెలిపింది.

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన సంగతి తెలిసిందే. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒక్క ప్రయాణికుడు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమాన ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు కాగా.. 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు ఎయిరిండియా వెల్లడించింది. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు టాటాసన్స్ రూ.కోటి చొప్పున పరిహారం ప్రకటించింది. దీంతోపాటు బాధిత కుటుంబాల తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు వీలుగా రూ.25 లక్షల చొప్పున మధ్యంతర సాయం అందిస్తామని ఎయిరిండియా తెలిపింది.

# మహిళల శానిటరీ ప్యాడ్స్‌పై రాహుల్ బొమ్మ..

## బీహార్ ప్రచారంలో కాంగ్రెస్‌పై విమర్శలు..




పాట్నా: బీహార్లో మహిళలకు పంపిణీ చేయాలనుకుంటున్న ఉచిత "శానిటరీ ప్యాడ్స్"పై రాహుల్ గాంధీ బొమ్మ ఉండటంపై కాంగ్రెస్ పార్టీ ఇరుకునపడింది. మహిళల కోసం ఇచ్చే ఆ ప్యాకెట్లపై రాహుల్ గాంధీ ముఖం ఎందుకు ఉందని ప్రత్యర్థి పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. మహిళలకు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో కాంగ్రెస్ "ప్రియదర్శిని ఉడాన్ యోజన" కింద ఈ ప్యాడ్లను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో మహిళా ఓటర్ల కోసం ప్రచారంలో భాగమని పార్టీ చెబుతోంది. ప్యాడ్స్పై ప్రియాంకా గాంధీ చిత్రం కూడా ఉంది.

"ఈ ప్రచారం ఇండీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే మై బహిన్ సమ్మాన్ యోజన కింద నెలకు రూ. 2500 స్టైఫండ్ హామీకి అనుగుణంగా ఉంది. మేము ఉచిత శానిటరీ న్యాప్కిన్లను అందించాలని భావిస్తున్నాము" అని బీహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ శుక్రవారం ఉచిత ప్యాడ్లతో కూడి ప్యాకెట్లను ప్రదర్శించారు. 5 లక్షలకు పైగా శానిటరీ ప్యాడ్ బాక్సను పంపిణీ చేయనున్నట్లు పార్టీ తెలిపింది, రుతుక్రమ ఆరోగ్యాన్ని పరిష్కరించడం, సామాజిక నిషేధాలను తొలగించడం, గ్రామీణ–పట్టణ ప్రాంతాలలో అవగాహనను వ్యాప్తి చేయడం లక్ష్యమని నొక్కి చెబుతుంది.

రాహుల్ గాంధీ ఫోటో శానిటరీ ప్యాడ్స్ ప్యాకెట్లపై ఉండటాన్ని బీజేపీ, జేడీయూ పార్టీలు విమర్శిస్తున్నాయి. "కాంగ్రెస్ పార్టీకి ఏమైంది..?" అని నితీష్ కుమార్ జేడీయూ పార్టీ అధికార ప్రతినిధి ప్రశ్నించారు. "రాష్ట్రంలోని మహిళల్ని శక్తివంతం చేయడానికి, వారికి సాధికారత కల్పించడానికి, వారి సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారు. ఎన్నికల సంవత్సరం వచ్చిందిబీ మహిళలు గౌరవానికి చిహ్నం, కానీ మీరు, అహంకారంతో దానిపై మీ ముఖాన్ని (శానిటరీ ప్యాడ్లు) ఉంచారు" అని విమర్శించారు.

# అమెరికా పార్లమెంటులో బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఆమోదం

**పంతం నెగ్గించుకున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

బిగ్ బ్యూటిఫుల్ బిల్లు మనలో పాస్ ఎ వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పంతం నెగ్గించుకున్నారు. గత కొన్ని రోజుల నుంచి ఆయన కోరుకున్నట్లుగానే వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు ఆమోదం లభించింది. అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ 218–214 ఓట్ల తేడాతో గురువారం అర్ధరాత్రి ఆమోదించారు. దీనిని డొనాల్డ్ ట్రంప్ (డొనాల్డ్ ట్రంప్) తన అతి పెద్ద విజయంగా. ఇటీవల అమెరికా సెనెట్ లో బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఆమోదం పొందడం తెలుసు. తాజాగా ప్రతినిధుల సభలోనూ బిల్లు పాస్ కావడంతో ఇది చట్టంగా మారుతుంది. ట్రంప్ పదవీకాలంలో ఈ బిల్లును చట్టంగా మార్చుకోవడాన్ని ముఖ్యమైనవి విజయవంతంగా పరిగణిస్తారు. ఇరు సభలు ఆమోదం తెలిపిన బిల్లుపై త్వరలోనే అధ్యక్షుడు సంతకం చేయనున్నారు. ఈ బిల్లు విషయంలోనే ఎలాన్ మాస్క్, ట్రంప్ మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. మా దేశం వదిలి దక్షిణాఫ్రికాకు తిరిగి వెళ్లిపో అని కూడా ట్రంప్ వ్యాఖ్యలు చేయడం విశేషం.

బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రతినిధుల సభలోనూ ఆమోదం పొందిన తర్వాత వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ బిల్లుపై స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు భారీ పన్ను మినహాయింపు, వ్యయ తగ్గింపు బిల్లు. జూలై 4న సంతకం తరువాత కార్యక్రమం ఉంటుందన్నారు. దాదాపు 800 పేజీలకు పైగా ఉన్న ఈ బిల్లును ఆమోదించడానికి డొనాల్డ్ ట్రంప్ చాలా కష్టపడ్డారని చెప్పారు.

**బిగ్ బ్యూటిఫుల్ బిల్లు అంటే ఏమిటి**

అమెరికాలో బిగ్ బ్యూటిఫుల్ బిల్లు కీలకంగా మారనుంది. దీని ద్వారా దేశంలో ఆర్థిక సంస్కరణలకు ట్రంప్ శ్రీకారం చుట్టనున్నారు. 2017లో ఎత్తివేసిన పన్ను కోతలను శాశ్వతంగా కొనసాగించడానికి ప్రధాన వ్యయ బిల్లును ట్రంప్ తీసుకువచ్చారు. దాదాపు 4.5 ట్రిలియన్ డాలర్ల పన్నుల కోత ప్రస్తావించారు. సీనియర్ సిటిజన్లు కూడా 600 డాలర్ల వరకు పన్ను మినహాయింపు పొందే అవకాశం ఉంది. పిల్లల పన్ను క్రెడిట్ను కూడా 2200 డాలర్లకు పెంచవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే సరిహద్దు భద్రత కోసం 350 బిలియన్ డాలర్లు ఖర్చు చేయవచ్చు.

**వన్‌బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఏముంది..**

ఈ బిల్లు యొక్క ప్రధాన లక్ష్యాలలో, ఖర్చులలో, పన్ను మినహాయింపులలో కోత విధించడం. అదే సమయాల్లో దీన్ని వైద్య రంగంలో కొన్ని సబ్సిడీల తగ్గింపు అని నమ్ముతారు. రుణ పరిమితిని కూడా 5 ట్రిలియన్ డాలర్లకు పెంచవచ్చు. పెద్ద బ్యూటిఫుల్ బిల్లు కారణంగా కోతలు, సైనిక వ్యయం, సరిహద్దు భద్రత మరింత బలోపేతం కావడానికి అవకాశం ఉంది.

బిల్లు ప్రకారం దాదాపు 1 ట్రిలియన్ ఆరోగ్య సంరక్షణ సబ్సిడీని సైతం రద్దు చేస్తారు. అమెరికాలోని నిరుపేదలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. మెడికేడ్, అఫోర్డబుల్ కేర్ యాక్ట్లో ప్రతిపాదనల కారణంగా 2034 నాటికి దాదాపు 1.2 కోట్ల మంది ఆరోగ్య బీమాను కోల్పోయే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయం.





# కృష్ణ జన్మభూమి కేసు..

## పిటీషన్‌ను కొట్టేసిన హైకోర్టు!

న్యూఢిల్లీః కృష్ణ జన్మభూమి కేసులో భవిష్యత్తులో జరిగే అన్ని విచారణలలో షాహి ఈద్గా మసీదును "వివాదాస్పద నిర్మాణం"గా పేర్కొనాలని హిందూ పక్షం దాఖలు చేసిన పిటిషన్ను అలహాబాద్ హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. షాహి ఈద్గా మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటించాలన్న అభ్యర్థనను చేసిన దరఖాస్తు ఏ–44 తిరస్కరించింది. జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ దరఖాస్తును ఇప్పటికైతే కొట్టివేస్తున్నట్లు మౌఖికంగా పేర్కొంది.

దావా నంబర్ 13లో పిటిషనర్ న్యాయవాది మహేంద్ర ప్రతాప్ సింగ్.. షాహి మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటించాలని ఒక ప్రార్థనను సమర్పించారు. దరఖాస్తు ఏ–44 ద్వారా అసలు కేసులో భవిష్యత్తులో జరిగే అన్ని విచారణల సమయంలో షాహి ఈద్గా మసీదు అనే పదానికి బదులుగా వివాదాస్పద నిర్మాణం అనే పదాన్ని ఉపయోగించమని కోర్టు స్టెనోగ్రాఫర్కు సూచించాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు. అయితే ముస్లిం పక్షం ఈ దరఖాస్తుపై లిఖితపూర్వక అభ్యంతరం దాఖలు చేసింది. కోర్టు దరఖాస్తును తోసిపుచ్చడం ముస్లిం పక్షానికి పెద్ద ఉపశమనం కలిగించింది. ఇదిలా ఉండగా హిందూ పక్షం దాఖలు చేసిన 18 పిటిషన్లపై ఇంకా విచారణలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఈ కేసును జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా నేతృత్వంలోని సింగిల్ జడ్జి బెంచ్ విచారిస్తోంది.

**కృష్ణ జన్మభూమి కేసు దేనికి సంబంధించినది?**

మధురలో షాహి ఈద్గా మసీదు ఉంది. ఇది మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాలం నాటిది. శ్రీకృష్ణుని జన్మస్థలంలో ఉందని భావిస్తున్న ఆలయాన్ని కూల్చివేసిన తర్వాత ఈ మసీదు నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. 1968లో ఆలయాన్ని నిర్వహించే శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంస్థాన్, ట్రస్ట్ షాహి మసీదు ఈద్గా మధ్య "రాజీ ఒప్పందం" కుదిరింది.

ఈ ఒప్పందంలో ఆలయం, మసీదు రెండూ పక్కపక్కనే ఉండటానికి ఇరు వర్గాలు అంగీకరించాయి. అయితే ఇటీవలి సంవత్సరాలలో ఈ ఒప్పందం చట్టబద్ధతను సవాలు చేస్తూ కోర్టులో అనేక కొత్త వ్యాజ్యాలు దాఖలు అయ్యాయి. రాజీ మోసపూరితమైనదని, చట్టబద్ధంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. వారిలో చాలామంది ఆ స్థలంలో పూజలు చేసుకునే హక్కును కోరుతున్నారు, మసీదును తొలగించాలని కూడా కోరుతున్నారు.

మే 2023లో మధుర కోర్టులో పెండింగ్లో ఉన్న ఈ వివాదానికి సంబంధించిన అన్ని కేసులను అలహాబాద్ హైకోర్టు తనకే బదిలీ చేసుకుంది. ఈ బదిలీ ఉత్తర్వులను మసీదు కమిటీ, తరువాత ఉత్తరప్రదేశ్ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. డిసెంబర్ 2023లో షాహి ఈద్గా మసీదును తనిఖీ చేయడానికి కోర్టు కమిషనర్ను నియమించాలనే అభ్యర్థనను హైకోర్టు మన్నించింది. అయితే జనవరి 2024లో, సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వుపై స్టే విధించింది. తరువాత స్టేను పొడిగించారు.

# అప్పుల కుప్పగా అగ్రరాజ్యం అమెరికా

**● 5 ఏళ్లలో17 ట్రిలియన్ డాలర్ల పెరుగుదల**
**● అమెరికా చరిత్రలో ఇదే అధికం**



వాషింగ్టన్‌ః అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్టించారు. అధికారంలోకి రాగానే వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ట్రంప్ అమెరికాకు పునర్ వైభవం తీసుకురావాలని కోరుకుంటున్నారు. కానీ పెరుగుతున్న అప్పును నియంత్రించడంలో ఆయన ఘోరంగా విఫలమయ్యారు. ఎకానమిక్స్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఈ ఏడాది అమెరికా అప్పు 40 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. 2020 ప్రారంభంలో ఈ అప్పు 23.2 ట్రిలియన్లు ఉండేది. అంటే, గత 5 సంవత్సరాలలో సుమారు 17 ట్రిలియన్ల అప్పు పెరిగింది. అమెరికా చరిత్రలో ఇదే గరిష్ట అప్పుగా చెబుతున్నారు. ఆ దేశ ఆదాయంలో ఎక్కువ భాగం దాని వడ్డీని చెల్లించడానికే ఖర్చు అవుతోంది.

ఒక వైపు, అమెరికా అప్పు పెరుగుతోంది. మరోవైపు.. సమాఖ్య ప్రభుత్వ వ్యయం( కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసే వ్యయం) పెరుగుతోంది. 1900 సంవత్సరంలో ఈ వ్యయం జీడీపీలో కేవలం 3.14 శాతంగా ఉండేది. 1950లో 13.83 శాతానికి పెరిగింది. 2000 ఏడాది యూఎస్ సమాఖ్య ప్రభుత్వ వ్యయం దేశ జీడీపీలో 17.53 శాతం కాగా.. తాజాగా 2025 నాటికి 23.87 శాతానికి చేరుకుంది. ఈ వ్యయాన్ని తగ్గించడానికి ట్రంప్ ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీని బాధ్యత ఎలాన్ మస్క్ కు ఇచ్చారు. కానీ ప్రస్తుతం ట్రంప్, మస్క్ కు మధ్య విభేధాల నేపథ్యంలో ఆ వ్యవస్థ గాడిన పడింది!

మరోవైపు.. అమెరికాలో ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. ఖర్చు విపరీతంగా పెరుగుతోంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, జాతీయ భద్రతకు మంచిది కాదని నిపుణులు అంటున్నారు. వడ్డీ చెల్లింపుల కోసం అమెరికా రోజుకు దాదాపు 2 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దీని కారణంగా, ప్రభుత్వం పరిశోధన, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, విద్య, సామాజిక భద్రతపై ఖర్చును తగ్గించే అవకాశం ఏర్పడనుందని చెబుతున్నారు.

# 'రోజూ రూ.1.25లక్షల ఆదాయం'..

**● ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ వీడియో నిజం కాదు**
**● డీప్‌ఫేక్ వీడియోలతో అమాయ కులను దోచుకొనే యత్నం**
**● ప్రజలు అప్రమత్తంగా ఉండాలపి కేంద్రం ప్రకటన**

న్యూఢిల్లీ : ఇన్వెస్ట్మెంట్ స్కీమ్ల పేరుతో సైబర్ మాయగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. అచ్చంగా ప్రధాని నరేంద్ర మోదీ , కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్నట్టుగా డీప్ఫేక్ వీడియోలను సృష్టించి అమాయకులను దోచుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. సదరు వీడియో కింద ఇచ్చిన లింక్పై క్లిక్ చేయాలని పేర్కొంటూ మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో ఈ తరహా వీడియోలపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేవలం రూ.21 వేలు పెట్టుబడి పెడితే ప్రతి రోజూ రూ.1.25 లక్షల ఆదాయం పొందేలా ఓ ఇన్వెస్ట్మెంట్ స్కీమ్ను ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నట్లుగా ప్రసారం అవుతున్న వీడియోలు నకిలీవని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

ఈ వీడియోలు డిజిటల్గా మానిప్యులేట్ చేసినవని పీఐబీ స్పష్టం చేసింది. ఇలాంటి పెట్టుబడి స్కీమ్ ఏదీ ప్రధాని నరేంద్ర మోదీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ప్రవేశపెట్టలేదని తెలిపింది. ఏ వేదికతోనూ వారికి సంబంధం లేదని తేల్చి చెప్పింది. ఈ తరహా డీప్ఫేక్ వీడియోల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురికావొద్దని విజ్ఞప్తి చేసింది. ఇలాంటివి షేర్ చేసే ముందు ఎప్పటికప్పుడు వెరిఫై చేసుకోవాలని కోరింది.

# హిమగిరుల్లో 'రెడ్ స్ప్రైట్స్'..!



న్యూఢిల్లీ : హిమాలయాల్లో దక్షిణ టిబెట్ వద్ద ప్యూమోయంగ్చు సరస్సు సమీపంలో మే 19వ తేదీ రాత్రి విచిత్రమైన కాంతి రేఖలు దర్శనమిచ్చాయి. దాదాపు 105 ఎత్తైన దీప స్తంభాల్లా ఈ రేఖలు కనిపించాయి. వీటిని కొందరు ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాల్లో బంధించారు. ఈ చిత్రాలను స్ప్రింగ్ నేచర్ పత్రిక ప్రచురించింది. వీటిని 'రెడ్ స్ప్రైట్స్' అని పిలుస్తారు. ఎత్తైన ప్రదేశాల్లో వచ్చే మెరుపులను ఇలా వ్యవహరిస్తారు. ఇక తాజాగా వైరల్ అయిన చిత్రాలు దక్షిణాసియాలో వచ్చిన తుపాన్లలో అత్యధికంగా రెడ్ స్ప్రైట్స్ కనిపించిన ఘటనలోనివిగా యూనివర్సిటీ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆఫ్ చైనా పరిశోధకులు తేల్చారు.

'రెడ్ స్ప్రైట్స్' భూమికి దాదాపు 40 నుంచి 50 మైళ్ల ఎత్తులో ఏర్పడతాయి. ఇవి సాధారణ మెరుపుల్లా కాకుండా.. జెల్లీఫిష్ ఆకారంలో ఎరుపు రంగులో తళుక్కున మెరుస్తాయి. కొన్ని సార్లు నీలిరంగులో దర్శనమిస్తాయి. మే 19వ తేదీ రాత్రి చైనాకు చెందిన ఆస్ట్రో ఫొటోగ్రాఫర్లు ఏంజెల్ యాన్, సుచాంగ్ డాంగ్ 105 రెడ్ స్ప్రైట్స్ను తమ కెమెరాల్లో బంధించారు. వీటితోపాటు ఘోస్ట్ స్పిరిట్స్గా అభివర్ణించే.. నాలుగు విచిత్రమైన ఆకుపచ్చ రంగు కాంతులను కూడా బంధించారు.

**ఎందుకు ఇలా..**

మేఘంపై నుంచి బలమైన మెరుపులు నేలను తాకినప్పుడు రెడ్స్ప్రైట్స్ ఏర్పడతాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. గంగా పరీవాహక మైదాన ప్రాంతాల నుంచి టిబెట్ పీఠభూమి వరకు వ్యాపించిన 2,00,000 చదరపు కిలోమీటర్ల మేరలో పుట్టుకొచ్చే మేసోస్కేల్ కన్వెక్టివ్ కాంప్లెక్స్గా వ్యవహరించే తుపాన్లలో ఇలాంటివి కనిపిస్తాయి. ఈ రెడ్స్ప్రైట్స్లో అత్యధికంగా ం50 కిలోఆంపియర్స్ విద్యుత్తు ప్రవహిస్తుంది. హిమాలయాల్లో వచ్చే తుపాన్లు కూడా ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన ఎగువ వాతావరణ మెరుపులను సృష్టించగలవని ఈ పరిశోధన తేల్చింది. వీటి కారణంగా ఆయా ప్రదేశాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉండే ప్రభావాలను అంచనా వేయడానికి మార్గం సుగమం చేసింది.



# సచివాలయం ముట్టడికి డీవైఎఫ్ఐ యత్నం

**నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్**

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతితో పాటు, జాబ్ క్యాలెండర్ అమలు చేయలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ విద్యార్థులు సెక్రటేరియట్ను ముట్టడించారు. సచివాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థుల నిరసనతో స్థానికంగా ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# వచ్చే పదేళ్లూ అధికారం మనదే

- జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలి
- పార్టీ పదవులను క్యాజువల్గా తీసుకో వద్దు
- పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవం
- రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగం
- రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి
- పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలి
- గాంధీభవన్లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో వచ్చే పదేళ్లూ అధికారం మనదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలని, జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశం చేశారు. శుక్రవారం గాంధీభవన్లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇన్చార్జీ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్గా ఉండాలని హుకుం జారీ చేశారు. పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీపీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మందితో క్రియాశీలక సభ్యత్వం చేయించానని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయని స్పష్టం చేశారు సీఎం రేవంత్రెడ్డి. పార్టీ పదవులను క్యాజువల్గా తీసుకోవద్దని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. పార్టీ పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవమని ఉద్ఘాటించారు. రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరుగబోతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయని చెప్పుకొచ్చారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని సూచించారు. మీరు నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్రెడ్డి.మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. మనందరం కలిసికట్టుగా ఈరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్ని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. తెలంగాణలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత మల్లికార్జున ఖర్గేదని కొనియాడారు. ఖర్గేని నేతలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీ పదవితోనే అందరికీ గౌరవం, గుర్తింపు వస్తాయని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు.

## లక్డీకాపూల్‌లో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: నగరంలోని లక్డీకాపూల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని సీఎం రేవంత్రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## విప్లవ జ్యోతి అల్లూరికి లోక్‌దళ్ ఘన నివాళి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను జాతీయ లోక్దళ్(ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో అల్లూరి, స్వర్గీయ మాజీ సీఎం కొణిజేటి రోషయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరలను తరిమికొట్టిన గొప్ప చరిత్ర అల్లూరి సీతారామ రాజుది అని కొనియాడారు. మన్యం ప్రజల కోసం ఒంటరిపోరాటం చేసి అమరుడైన అల్లూరి జీవితం అందరికి ఆదర్శం అని అన్నారు. అలాగే ఉమ్మడి ఏపీ దివంగత మాజీ సీఎం రోషయ్య పాలనలో తనదైన ముద్ర వేశాడని కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరు రోషయ్య అన్నారు.

# నెహ్రూ, ఇందిరా హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి



- 11 ఏళ్లలో మోడీ తెలంగాణ కు ఏం ఇచ్చారు
- తెలంగాణలో కులగణన.. దేశానికే రోల్ మోడల్
- రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేశారు
- హైదరాబాద్‌లో ఉన్న పెద్ద కంపెనీలన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి
- తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం
- సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణి జరిగింది ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. అలాగే దివంగత నేత ఇందిరా గాంధీ పేదల పక్షపాతిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయం సమరభేరి సభలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని కొనియాడారు. ఇక, కేసీఆర్, బీజేపీ.. తెలంగాణలో కాంగ్రెస్ ను అడ్డుకున్నారు.. హైదరాబాద్ లో ఉన్న పెద్ద పరిశ్రమలను.. నరేంద్ర మోడీ తీసుకు రాలేదని సెటైర్లు వేశారు. హైదరాబాద్ లో ఉన్న పెద్ద పెద్ద కంపెనీలు అన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని గుర్తు చేశారు మల్లికార్జున ఖర్గే. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క సహా అందరూ కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు.. తెలంగాణలో కులగణన.. దేశానికే రోల్ మోడల్ అని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాడుతూనే ఉంటామని ఆయన తేల్చి చెప్పారు. ప్రధాని మోడీ చెప్పేవి అన్నీ అబద్దాలే అని ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఆరోపించారు. గత 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ తెలంగాణకు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు 15 లక్షల రూపాయలతో పాటు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాడు.. ఆ తర్వాత హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఏం చెబుతుందో అది చేసి చూపిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను.. బీజేపీ నాశనం చేసిందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

## నిరుద్యోగుల అరెస్ట్ అప్రజాస్వామీకం

**ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం మాజీ మంత్రి హరీష్ రావు**



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగాల కోసం హాలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్కు పిలుపు ఇచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం అప్రజాస్వామీకం అని మాజీ మంత్రి హరీశ్రావు మండిపడ్డారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇది నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే విడుదల చేయాలని హరీశ్రావు డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామన్న హామీని వెంటనే నిలుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్రావు పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీని అమలు చేయమంటే అరెస్టులా..?



- ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం
- నిరుద్యోగుల అరెస్టు అత్యంత దుర్మార్గం
- ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ మోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ రెడ్డికి నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీని పిలిపించి మరీ నిరుద్యోగులతో చాయ్ పే చర్చ పెట్టిన రేవంత్కు గద్దెనెక్కిన తరువాత జాబ్ క్యాలెండర్ అసలు గుర్తే లేదా..? చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందుగానే నిర్బంధించడమే దారుణమైతే, ఇవాళ సచివాలయానికి గోడు చెప్పుకునేందుకు వచ్చిన వారిని కూడా అరెస్టు చేయడం దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్ పేరిట ఢిల్లీ పెద్దలను పిలిపించి మరీ మోసం చేసిన రేవంత్ ఏడాదిన్నర కాలంలో పట్టుమని పదివేల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తి చేసిన 60 వేల ఉద్యోగాలకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న చేతకాని ముఖ్యమంత్రిని నిరుద్యోగులు ఎప్పటికీ క్షమించరు. ఓవైపు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇంకెప్పుడు అని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే, మరోవైపు నిరుద్యోగులు నోటిఫికేషన్లే వద్దంటున్నారని బుకాయించడం కాంగ్రెస్ సర్కారు దిగజారుడుతనానికి నిదర్శనం అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రికి నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు. వెంటనే వారందరినీ బేషరతుగా విడుదల చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలి. లేకపోతే రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి రేవంత్ సర్కారు మెడలు వంచుతాం.. కాంగ్రెస్ సర్కారు చేసిన ద్రోహాన్ని గడపగడపకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం అని కేటీఆర్ హెచ్చరించారు.

## యూడైస్ ఎన్‌రోల్‌మెంట్‌ను సమర్థవంతంగా చేపట్టాలి

- పదో తరగతి తర్వాత ఇంటర్ లేదా ఒకేషనల్ కోర్సుల్లో విద్యార్థులు తప్పనిసరిగా ప్రవేశం పొందేలే చూడాలి
- ఆగష్టు 7 నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమం (ప్రాజెక్ట్ అఆ) ప్రారంభం
- ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్



ఉండవల్లిః ఇంటర్ విద్యలో యూడైస్(యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేష్) ఎన్ రోల్ మెంట్ ను సమర్థవంతంగా చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. పదో తరగతి పూర్తైన విద్యార్థులు ఇంటర్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా ప్రవేశం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ విద్యార్థి ఇంట్లో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఎక్కడ ప్రవేశం పొందారో ట్రాక్ చేయాలని, పాఠశాల విద్యతోనూ సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యులకు అక్షర ఆంధ్ర(ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమం ఆగష్టు 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు వివరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఇబ్బందులు తలెత్తకుండా లాంగ్వేజ్ సబ్జెక్ట్ మార్కులను మిగతా సబ్జెక్టుల మార్కుల సగటుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష ఎస్పీడీ చబి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి



- రైతులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచన
- గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పథకానికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం మంత్రి అచ్చెన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పంట బీమా పథకం ఉపయోగపడుతుందన్నారు. రైతుకు తలెత్తిన నష్టాన్ని అంచనా వేసి సాగు చేసిన రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తింపజేసి పరిహారం అందించనున్నట్టు తెలిపారు. ప్రధానంగా వరి.(ధాన్యం), మొక్క జొన్న (మక్కా), నువ్వులు, ప్రత్తి పంట రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ పథకం కింద రైతులకు సహజ ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించేందుకు రైతులకు ఆర్థిక భరోసా అందివ్వనున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక భీమా రక్షణ పొందవచ్చునని సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించినా కొన్నిసార్లు వాతావరణంలో వచ్చే మార్పుల వల్లగాని, ప్రకృతి వైపరీత్యాల వల్లగాని పంటలు చేతికందని పరిస్థితి నెలకొంటోంది. ఇలాంటి సమయంలో పంటలకు బీమా ఉంటే నష్టపోయిన మొత్తానికి బీమాసంస్థ నుంచి ఆర్థిక సాయం అందుతుంది. ఇందులో భాగంగానే రైతులు నష్టపోకుండా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని అమలు చేస్తోంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. వరద వంటి విపత్తులకు కూడా బీమా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోవిందరావు, జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఊపందుకున్న బీసీ వాదం

- గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని వరకు
- వినియోగదారుడు నుండి వ్యాపారవేత్త వరకు
- మేము సైతం అంటున్న బీసీ వర్గాలు
- బీసీల చైతన్యం కోసం మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రతినిధులతో సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఊపుందుకుంటున్న బిసి భావజాలం,ఏ గ్రామానికెళ్ళినా ఏ పల్లే కేగినా ఏ పట్టణానికి వెళ్లిన చివరకు రాష్ట్ర రాజధానికి వెళ్లిన బీసీ వాదమే బలంగా వినిపిస్తుంది. ఇక మన ఆలోచన సాధన సమితి (మాస్) కార్యక్రమాలను ఉధృతంగా ఉప్పెనలా విరుచుకు పడుతున్న సుశిక్షితులైన కార్యకర్తలు పల్లె పల్లెకు గ్రామ గ్రామానికి వెళ్ళి బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా చైతన పరచడంలో మలిదశ తెలంగాణ ఉద్యమం లాగా ప్రొపెసర్స్, టిచర్స్ లాయర్స్ డాక్టర్స్ ఇంనీయర్స్ విధ్యార్థులు మహిళలు యువకులు వ్యాపార వేత్తలు కుల వృత్తులు వాళ్ళు పోరాటానికి నాగోల్ ప్రధాన కార్యాలయంలో మన ఆలోచన సాధన సమితి మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మార్గదర్శకంలో కదం తొక్కడానికి పీక్ సీజన్ లో తయారుగా రెడిగా ఉన్నారు. చదువుకున్న యువకులు, వ్యవసాయం చేసే బిసిలు, కమ్మరి, కంసలి, అవుసుల, వడ్రంగి, విశ్వబ్రాహ్మణలు, గొల్ల, కుర్మ, యాదవ గౌడ, బెస్త, గంగపుత్ర, మేరోళ్ళు, మున్నూర్ ముదిరాజ్,మహేంద్రులు, పద్మశాలి, పెరక, బలిజ, రజక, మంగళి, వడ్డెర,సగర, పూసల,వంశరాజ్,దాసరి, దొమ్మరి పెద్దమ్మలోళ్ళు, గంగిరెద్దుల, మందుల, పాముల, కాటికాపరి, బాలసంతుల, బుడబుక్కల,సంచార,అర్థ సంజారా, అణగారిన వర్గాల వారు వృత్తి దారులు,సబ్బండ కులాల వారు మేమెంత,మాకంతా రిజర్వేషన్స్ రాజ్యాధికారం పరిపాలన అధికారం చేపట్టాలని పట్టుదలతో ఉన్నారు.ఇదే సందర్భంలో నిస్వార్థ నమ్మకమైన సిద్దాంతాలతో బిసిలను చైతన్య పరిచడం కోసం బిసి కులాల వారికి ఆత్మగౌరవ జండా అందించి, గ్రామ గ్రామానికి వెళ్ళి జండా ఎగురవేశారు.పెద్ద ఎత్తున బిసి కులాల వారు జండాను చేతబూని గుండేలలో ధైర్యం నింపుకుని లోకల్ ఎన్నికల్లో బిసిలు విజయ భేరీ మోగించడం ఖాయం.ఆధిపత్యవర్గాల గుండేల్లో రైల్లు పరిగెడుతున్నాయి.ఆదివారం రోజున ఉదయం పది గంటలకు మన ఆలోచన సాధన సమితి మాస్ ప్రధాన కార్యాలయంలో కార్యనిర్వహకుల చైతన్య సదస్సు అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఏర్పాటు చేశారు. సుమారు 540 మంది కార్యనిర్వహకులు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేయనున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బీసీ జన జాగృతి కావడానికి ఆస్కారం ఏర్పడింది అనడంలో ఎలాంటి సందేహమే లేదు.

# పోలీస్ శాఖలో సాంకేతిక పోలీస్

- ఏఐ ద్వారా సేవల వినియోగానికి చర్యలు
- ఫిర్యాదు నుంచి కోర్టు చార్జి షీట్ వరకు అంతా ఏఐతోనే
- బాధితుల మొర వింటూనే ఫిర్యాదును రాసిచ్చే సౌకర్యం
- నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్లో చేర్చాల్సిన సెక్షన్లు చెప్పేయడం
- డిఫెన్స్ లాయర్ ఏమి వాదిస్తారు చెబుతూనే కౌంటర్
- ప్రతి జిల్లాలో 20 పోలీస్ స్టేషన్ల వరకు వినియోగం




ధర్మవరం మేజర్ న్యూస్: పోలీసు వ్యవస్థలో ప్రయోగాత్మకంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా సమర్థవంతమైన పార దర్శక సేవలు అందించాలని ఇప్పటికే ఈ వ్యవస్థ ద్వారా నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం కాగా రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా 170 పోలీస్ స్టేషన్లో అమలు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రత్యేకత ఏంటంటే నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్ లు చేర్చాల్సిన సెక్షన్లు చెప్పేస్తుంది .

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శక సేవలు.....**

పోలీసు వ్యవస్థలో ప్రయోగాత్మకంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సమర్థవంతమైన పారదర్శక సేవలు అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఈ వ్యవస్థ ద్వారా నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం కాగా 170 పోలీస్ స్టేషన్లో అమలు చేయడానికి ఇది సిగ్నల్ ఇచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాధితుల మొర వింటూనే ఫిర్యాదును రాసి ఇచ్చేస్తుంది. నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్ లో చేర్చాల్సిన సెక్షన్లు ఇట్టే చెప్పేస్తుంది. నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాల సేకరణ నుంచి దర్యాప్తు దారి చెప్పడంతో పాటు డిఫెన్స్ లాయర్ ఏమి వాదిస్తారో చెబుతూనే కౌంటర్ కూడా సూచిస్తుంది. బాధితుడి ఫిర్యాదు నుంచి కోర్టులో చార్జ్ షీట్ వరకు అంత ఏఐతోనే నిర్వహించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది.

**పోలీస్ శాఖ నుంచి ఏఐ అమలుకు శ్రీకారం.....**

పోలీస్ శాఖ నుంచి మొదటగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను అమలు చేస్తున్నారు. ఏలూరు జిల్లా లో నిర్వహించిన ట్రయల్ రన్ సత్ఫలితాలు ఇస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఏఐ సాంకేతికతను వినియోగించుకోవచ్చు. ప్రతి జిల్లా నుంచి 20 పోలీస్ స్టేషన్లో వరకు ఏఐ ప్రవేశపెట్టాలని పోలీస్ శాఖ భావిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని ఏపీ పోలీసులు అందిపుచ్చుకున్నారు. ఏఐ సాయంతో టెక్నాలజీతో పోలీసుల ఎదగాలని అడుగులు వేస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు నుంచి కోర్టులో చార్జ్ షీట్ వరకు అంతా ఏఐతోనే చేపట్టాలని పోలీస్ శాఖ భావిస్తోంది.

**ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) పనితనం ఎలా.....**

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు రాయడానికి రైటర్ సహాయం తీసుకుంటారు.ఒక్కొక్కసారి బాధితులకే అర్థం కాని పరిస్థితి ఉంటుంది. విచారణకు వచ్చే సమయానికి బాధితునికి తన బాధ తప్ప. . ఫిర్యాదులో ఏమి ఉన్నాయో గుర్తు ఉండదు. కొన్నిసార్లు ఫిర్యాదుదారులు చెప్పిన దానికి కాగితంపై ఉన్నదానికి పొంతన ఉండదు. ఈ కారణంగా కోర్టులో కేసు ఓడిపోయే సంఖ్యకూడా అధికంగా ఉంటుంది .దీన్ని సరి చేసుకోవడానికి ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది దీన్ని గుర్తించిన పోలీస్ శాఖ ఏఐ సేవలు అమలు చేయడానికి చర్యలు ప్రారంభించింది. భాష,. ఎఫ్ఐఆర్ లో సెక్షన్లు నేర ఆధారాలు నిర్దేశ్యం చేయడం ఫోరెన్సిక్ ట్రిప్స్ ప్రాసిక్యూషన్, చార్జి షీట్ లో లోపాలను సరిచేయడం డిఫెన్స్ న్యాయవాది వాదనలు ఎదుర్కోవలసిన తీరును సైతం నిర్దేశం చేస్తుంది. దీనివల్ల నేరాలు తగ్గుముఖం పట్టడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పోలీస్ శాఖ భావిస్తోంది.

**సరళతరంగా జైళ్ల శాఖ.,...**

జైళ్ల శాఖ సైతం ఏఐని సమకూర్చుకుంటోంది. జైలు, రక్షణ, ములాకత్తును సరళము చేయడం బంధువులతో ఖైదీ మాట్లాడుకోవడానికి వీడియో కాల్, ఆన్లైన్లో, కోర్టు వాయిదాలకు వంటివన్నీ ఇకపై ఏఐ సాయంతో నిర్వహించేందుకు సమాయత్తమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల క్రితం నిర్వహించిన ఏఐ సమావేశంలో పలు అంశాలను వివరించారు. ఏఐతో ప్రతి ఖైదీ వారానికి రెండుసార్లు మొత్తం పది నిమిషాల పాటు వీడియో కాల్ మాట్లాడే అవకాశం కల్పించబోతున్నారు. కుటుంబ సభ్యుల సెల్ నెంబర్ ఖైదీ చెబితే ఒక రోజు ముందే ఆ నెంబర్కు ఏఐ సందేశం పంపుతుంది. మీకు జైలు నుంచి వీడియో కాల్ వస్తుంది. ఫోన్ చార్జింగ్ నెట్వర్క్ సరిగా ఉండేలా చూసుకోవాలని చెబుతుంది. అలాగే జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న ఖైదీలను కోర్టు వాయిదాలకు తీసుకెళ్లాలంటే సిబ్బంది సెక్యూరిటీ వాహనం అదంతా పెద్ద ప్రయాసే... ఇకపై వాయిదా రోజు ఏ కోర్టులో హాజరు పరిచాల్సి ఉందో ఆ కోర్టుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖైదిను చూపించి పేరు చెబుతారు వీటివల్ల వ్యయ ప్రయాసలు పూర్తిగా తగ్గిపోయే అవకాశం మెండుగా ఉంటాయి.

**ఎక్కడ వినియోగించాలో అక్కడే....**

రాష్ట్రంలో 1020 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటి దశలో దాదాపు 170 పోలీస్ స్టేషన్లో అమలుకు పోలీసు శాఖ చర్యలు మొదలుపెట్టింది. ప్రతి ఉమ్మడి జిల్లాలో 30 నుంచి 40 పోలీస్ స్టేషనులో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ)ని ఎక్కడ వినియోగించాలో అక్కడ ఉపయోగిస్తున్నారని పోలీసు శాఖ చెబుతోంది. నేర పరిశోధనకు ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. నిందితులు తప్పించుకోవడానికి వీలు లేకుండా కేసులు పెట్టవచ్చు. అమలులోకి వస్తే పని కులబద్ధరం అవుతుందని పోలీస్ శాఖ అధికారులు చెబుతున్నారు.



# రాజనీతుజ్ఞుడు కొణిజేటి రోశయ్య

## ఆర్థిక మంత్రిగా తనదైన రికార్డు - నేటి తరం రాజకీయాలకు ఆదర్శం

**రోశయ్య వారసత్వం జ్ఞానం, సమగ్రత మరియు ప్రజలకు నిస్వార్థ సేవ, రాజకీయ సరిహద్దులకు అతీతంగా గౌరవాన్ని మరియు రెండు తెలుగు రాష్ట్రాలలో శాశ్వతమైన ప్రశంసలను సంపాదించిపెట్టింది. ఐదు దశాబ్దాల పాటు సాగిన అద్భుతమైన రాజకీయ జీవితంలో రోశయ్య ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి మరియు గవర్నర్‌గా సహా వివిధ కీలక పాత్రలను పోషించారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా ఆయన పదవీకాలం ముఖ్యంగా ఆయన ఆర్థిక వివేకానికి ప్రసిద్ధి చెందింది, రాష్ట్రాన్ని ఆర్థిక స్థిరత్వ స్థితిలో ఉంచింది. తెలంగాణ ఏర్పాటు సమయంలో, రోశయ్య నాయకత్వం రాష్ట్రం ?16,000 కోట్ల మిగులు బడ్జెట్ను వారసత్వంగా పొందేలా చూసుకుంది, ఇది దాని సంపన్న భవిష్యత్తుకు పునాది వేయడానికి దోహదపడింది.**



కొణిజేటి రోశయ్య బతికినన్నాళ్లూ ఎంత గౌరవంగా, తలెత్తుకుని బతికాడో గుర్తుంది%ా% ఓపిక, పార్టీ పట్ల నిబద్ధత కూడా గుర్తుంది. చిల్లర రాజకీయ వ్యాఖ్యలకు తను విసిరే వ్యంగ్యాలు, కౌంటర్ల తీరు కూడా గుర్తుంది. %ఏళ్లపాటు తన సాయం పొంది, తన పేరు చెప్పుకుని పబ్బం గడుపుకున్న తన కులం వైశ్య ప్రముఖులు కొందరు తను మరణించాక అంత్యక్రియలకు సైతం మొహం చాటేసిన రియాలిటీ కూడా గుర్తుంది%ా% తెలంగాణలో అధికారికంగా రోశయ్య జయంతి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించినట్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన కొణిజేటి రోశయ్యకు అద్భుత గౌరవం లభించింది. తాజాగా రోశయ్యభారీ విగ్రహావిష్కరణ కూడా రేవంత్, ఇతర కాంగ్రెస్ ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు.

### రాజకీయ ప్రస్తానం

విద్యార్థి దశలోనే ఎన్జీ రంగా శిష్యుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసారు. ఆయన 1968,1974, 1980,2009 లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 1994 నుంచి 1996 వరకు ఆయన పీసీసీ అధ్యక్షుడిగా పని చేసారు. 1979లో టంగుటూరి అంజయ్య ప్రభుత్వంలో రవాణ, గృహనిర్మాణం, వాణిజ్య పన్నుల శాఖలు, 1982లో కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రభుత్వంలో హెూం శాఖ, 2004లో చీరాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రోశయ్య విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 1989లో చెన్నారెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, రవాణ, విద్యుత్తు శాఖలు, 1991లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలు, 1992లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలకు మంత్రిగా పనిచేసారు. 2004, 2009లో వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వములో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

### రికార్డు ఆయనకే సొంతం:

ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రోశయ్య రికార్డు క్రియేట్ చేశారు. వైఎస్ రాజశేఖర్రెడ్డి మరణం తర్వాత అంటే 3 సెప్టెంబర్ 2009-25 జూన్ 2011 వరకూ ఉమ్మడి ఏపీ సీఎంగా రోశయ్య బాధ్యతలు చేపట్టారు. ఆగస్ట్ 2011 నుంచి ఆగస్ట్ 2016 వరకూ తమిళనాడుకు గవర్నర్గా రోశయ్య పనిచేశారు.

### ఏపీ లెక్కలు..

బడ్జెట్ లో అనుభవ శాలి రోశయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ (ఆర్థిక ప్రణాళిక)ను ఇప్పటికి 15 సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టారు. 1995-97 మధ్యకాలంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపిసిసి) అధ్యక్షుడిగా పనిచేశారు. 19 98లో నరసరావుపేట నియోజకవర్గం నుండి లోక్సభకు ఎన్ని కయ్యారు. ఆర్థికమంత్రిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009-10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో చివరి 7 సార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషం. బడ్జెట్కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరు పొందినారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందడంతో 2009, సెప్టెంబర్ 3 న రోశయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసారు. పద్నాలుగు నెలలు అధికారంలో కొనసాగిన అనంతరం 2010 నవంబరు 24 వ తేదీన తన పదవికి రాజీనామా చేసారు.

### అచంచలమైన నిబద్ధత

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, రోశయ్య ప్రజాసేవ మరియు పాలన పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించాడు. ఉన్నత పదవి కోసం ఎప్పుడూ ఆశించకపోయినా, కీలకమైన దశలో ఆయనకు ఆ బాధ్యత అప్పగించబడింది, దానిని ఆయన గౌరవంగా మరియు దృఢ సంకల్పంతో నిర్వహించారు. రోశయ్య ప్రశాంతత మరియు సంయమనంతో కూడిన ప్రవర్తన ఆయన సహచరులు మరియు ప్రత్యర్థుల గౌరవాన్ని సంపాదించిపెట్టింది. తమిళనాడు గవర్నర్గా ఆయన పదవీకాలం ఆదర్శప్రాయమైన సేవతో, వివాదాలు లేకుండా, అంతటి ఉన్నత పదవిలో ఉన్న నాయకుడికి అరుదైన విషయంగా గుర్తించబడింది.

### అనేక మందికి మార్గదర్శకుడు

పరిపాలనా విజయాలకు మించి, రోశయ్య అనేక మందికి మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహానికి ప్రసిద్ధి చెందారు. ముఖ్యంగా రాజకీయ రంగంలో ఇతరులను ఉద్ధరించడానికి ఆయన అంకితభావం విద్య మరియు జ్ఞానం యొక్క శక్తిపై ఆయనకున్న నమ్మకానికి నిదర్శనం. ప్రజాస్వామ్య వ్యవస్థలలో చర్చ, ప్రసంగం మరియు నిర్మాణాత్మక విమర్శల ప్రాముఖ్యతను ఆయన విశ్వసించారు, ఎల్లప్పుడూ శాసనసభ గౌరవాన్ని నిలబెట్టడానికి కృషి చేశారు.

### రోశయ్య వినయం

రోశయ్య వినయం, సమగ్రత మరియు తన సూత్రాల పట్ల అచంచలమైన నిబద్ధత ఆయనతో కలిసి పనిచేసిన వారందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఆయన రాజకీయ చతురత, పాలనలో స్థిరమైన హస్తం మరియు రాజ్యనిర్వహణ సంక్లిష్టతలను నావిగేట్ చేయగల సామర్థ్యం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.



### అంకితభావంతో ప్రజలకు సేవ

కె. రోశయ్యను మనం స్మరించుకుంటూ, ఆయన సేవను మాత్రమే కాకుండా ఆయన మూర్తీభవించిన విలువలను కూడా గౌరవిస్తాము - అధికారాన్ని ఎప్పుడూ సొంత ప్రయోజనాల కోసం కోరుకోని నాయకుడు, బదులుగా దానిని గౌరవం మరియు అంకితభావంతో ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగించాడు. ఆయన వారసత్వం తెలంగాణ మరియు అంతకు మించిన ప్రజలకు మార్గదర్శక కాంతిగా మిగిలిపోయింది, ఆయన చేసిన సహకారాలను ఎప్పటికీ మరచిపోలేని నిజమైన రాజనీతిజ్ఞుడు.




### తుది శ్వాస

ప్రతిరోజు ఉదయం 5:30 కి ఇంటి వరండాలో కూర్చోవటం రోశయ్యకు అలవాటు. అనారోగ్యంతో బాధ పడుతూ.. ప్రతిరోజు లాగానే రోశయ్య కుటుంబ సభ్యులు వరండాలో కుటుంబ సభ్యులు కూర్చోబెట్టారు. అయితే కుటుంబ సభ్యులు వచ్చేసరికి అపస్మారక స్థితిలోకి వెళ్లిన రోశయ్యను గుర్తించారు. నోటి నుంచి రక్తం రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. గత కొంతకాలం నుంచి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రతినిత్యం రోశయ్య పర్యవేక్షించేందుకు ఇద్దరు డాక్టర్లు ఉంటారు. ఆసుపత్రికి తీసుకు వెళ్లే సరికి అప్పటికే చనిపోయినట్టుగా వైద్యులు ప్రకటించారు. గత కొంత కాలం నుంచి నడవలేని స్థితిలో ఉన్న రోశయ్య ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయన ఆకస్మికంగా తీవ్ర అస్వస్థతలకు గురి కావటంతో తుది శ్వాస విడిచారు.

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 93916 18181

# బంగ్లా టూర్‌కు కేంద్ర ప్రభుత్వం బ్రేక్.. సిరీస్‌పై నీలినీడలు

● ఆగస్టులో జరగాల్సిన భారత్-బంగ్లాదేశ్ సిరీస్‌పై అనిశ్చితి ● బంగ్లాలో రాజకీయ అశాంతి, భద్రతా కారణాలతో పర్యటనకు కేంద్రం విముఖత
● ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీ పడలేమని స్పష్టం చేసిన ప్రభుత్వం ● మీడియా హక్కుల వేలాన్ని నిలిపివేసిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు
● సిరీస్ వాయిదా లేదా రద్దుపై త్వరలో బీసీసీఐ, బీసీబీ సంయుక్త ప్రకటన




భారత క్రికెట్ జట్టు ఆగస్టులో చేపట్టాల్సిన బంగ్లాదేశ్ పర్యటనపై నీలినీడలు కమ్ముకున్నాయి. బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అశాంతి, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో ఈ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని కేంద్రం స్పష్టం చేసినట్లు సమాచారం.

**త్వరలోనే బీసీసీఐ, బీసీబీ సంయుక్త ప్రకటన**

షెడ్యూల్ ప్రకారం ఆగస్ట్ 17 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ జరగాల్సి ఉంది. అయితే, అక్కడి స్థానిక పరిస్థితులు ఆందోళనకరంగా ఉండటంతో బీసీసీఐకి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించలేదు.

ప్రభుత్వ అనుమతి వస్తేనే జట్టును పంపుతామని బీసీసీఐ ఇదివరకే స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో సిరీస్ను వాయిదా వేయడమా? లేక పూర్తిగా రద్దు చేయడమా? అనే అంశంపై బీసీసీఐ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) త్వరలోనే సంయుక్త ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.

**మీడియా హక్కుల వేలాన్ని నిలిపివేసిన బీసీబీ**

మరోవైపు టీమిండియా పర్యటన రద్దయ్యే సూచనలతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఆర్థికంగా గట్టి దెబ్బ తగిలింది. ఈ సిరీస్ను దృష్టిలో ఉంచుకుని 2025-27 కాలానికి మీడియా హక్కుల అమ్మకానికి బీసీబీ ప్రణాళికలు సిద్ధం చేసింది. జులై 7, 10 తేదీల్లో బిడ్డింగ్ నిర్వహించాలని భావించింది. కానీ, తాజా పరిణామాలతో మీడియా హక్కుల విక్రయ ప్రక్రియను పూర్తిగా నిలిపివేస్తూ బీసీబీ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్తో సిరీస్ల మాదిరిగా ఈ మ్యాచ్లను తటస్థ వేదికపై నిర్వహించే అవకాశంపైనా చర్చలు జరుగుతున్నట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

# టీమిండియా పేసర్ మహ్మద్ షమీకి భారీ షాక్.. భరణంపై హైకోర్టు సంచలన తీర్పు!




● క్రికెటర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టులో ఎదురుదెబ్బ
● భార్య హసీన్ జహాన్కు నెలకు రూ. 1.5 లక్షలు చెల్లించాలని ఆదేశం
● కూతురి సంరక్షణ, ఖర్చుల కోసం నెలకు మరో రూ. 2.5 లక్షలు ఇవ్వాలని తీర్పు
● దిగువ కోర్టు ఇచ్చిన భరణం సరిపోదంటూ హసీన్ జహాన్ అప్పీల్
● షమీ ఆర్థిక స్థోమతే ఆధారంగా భరణాన్ని గణనీయంగా పెంచిన హైకోర్టు

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీకి వ్యక్తిగత కేసులో కలకత్తా హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తన నుంచి విడిగా ఉంటున్న భార్య హసీన్ జహాన్, వారి కుమార్తెకు చెల్లించాల్సిన మధ్యంతర భరణాన్ని భారీగా పెంచుతూ మంగళవారం న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. హసీన్ జహాన్కు హసీన్ జహాన్కు ప్రతినెలా రూ. 1.5 లక్షలు, వారి కుమార్తె సంరక్షణ, ఖర్చుల నిమిత్తం మరో రూ. 2.5 లక్షలు కలిపి మొత్తం రూ. 4 లక్షలు చెల్లించాలని షమీని ఆదేశించింది.

వివరాల్లోకి వెళితే... గతంలో అలీపూర్ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ హసీన్ జహాన్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. ఆ తీర్పు ప్రకారం, హసీన్ జహాన్కు నెలకు రూ. 50 వేలు, కుమార్తెకు రూ. 80 వేలు భరణంగా చెల్లించాలని షమీని ఆదేశించారు. అయితే, ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని, తన నెలవారీ ఖర్చులు సుమారు రూ. 6 లక్షలు ఉండగా, తన ఆదాయం కేవలం రూ. 16 వేలు మాత్రమేనని హసీన్ తన అప్పీల్లో పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇతర భారత క్రికెటర్ల పిల్లలు చదివే స్థాయి పాఠశాలలో తన కుమార్తెను చేర్పించలేకపోతున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

హసీన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, మహ్మద్ షమీ ఆర్థిక స్థోమత, అతని అసలు ఆదాయం, జీవన ప్రమాణాలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని భరణాన్ని పెంచాలని కోరారు. తనకు నెలకు రూ. 7 లక్షలు, కుమార్తెకు రూ. 3 లక్షలు చొప్పున భరణం ఇప్పించాలని హసీన్ తన పిటిషన్లో అభ్యర్థించారు.

మరోవైపు, మహ్మద్ షమీ తరఫు న్యాయవాది ఈ వాదనలను వ్యతిరేకించారు. హసీన్ జహాన్కు మోడలింగ్, యాక్టింగ్, వ్యాపారాల ద్వారా ఆదాయం ఉందని, ఆమె ఆస్తులు కూడా కొనుగోలు చేశారని తెలిపారు. ఆర్థికంగా ఏమీ లేని నిస్సహాయురాలిగా ఆమె తప్పుగా చిత్రీకరించుకుంటున్నారని కోర్టుకు వివరించారు.

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ అజోయ్ కుమార్ ముఖర్జీ నేతృత్వంలోని ధర్మాసనం, అలీపూర్ కోర్టు నిర్ధారించిన భరణం మొత్తాన్ని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. "భర్త అయిన షమీ ఆదాయం, ఆర్థిక వివరాలను పరిశీలిస్తే, అతను ఎక్కువ మొత్తం చెల్లించగల స్థితిలో ఉన్నాడని స్పష్టమవుతోంది. భార్య వివాహం చేసుకోకుండా కుమార్తెతో కలిసి విడిగా జీవిస్తోంది. వివాహ బంధంలో ఉన్నప్పుడు అనుభవించిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా భరణం పొందే హక్కు ఆవెభవిష్యత్తుకు, కుమార్తె భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి" అని కోర్టు పేర్కొంటూ భరణం మొత్తాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

# జడేజా డ్రామా అద్భుతం... ఇంగ్లండ్ క్రికెట్ దిగ్గజం తీవ్ర అసహనం!



● ఎడ్జ్ బాస్టన్ లో టీమిండియా-ఇంగ్లండ్ రెండో టెస్టు
● జడేజాపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ విమర్శలు
● బ్యాటింగ్ చేస్తూ కావాలనే సమయం వృథా చేశాడని ఆరోపణ
● స్పిన్కు అనుకూలంగా పిచ్ను దెబ్బతీశాడని ఘాటు వ్యాఖ్యలు
● జడేజా చేసింది పెద్ద డ్రామా అని, తాను కూడా అలాగే చేసేవాడినని ఎద్దేవా
● అంపైర్లు చూస్తూ ఉండిపోయారంటూ అసహనం వ్యక్తం చేసిన లాయిడ్

ఇంగ్లండ్తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఆధిపత్యం ప్రదర్శిస్తుండటంతో

ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ డేవిడ్ లాయిడ్ భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాపై సంచలన ఆరోపణలు చేశాడు. జడేజా ఆట స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించాడని, ఉద్దేశపూర్వకంగా సమయాన్ని వృథా చేయడమే కాకుండా పిచ్ను పాడుచేశాడని విమర్శించాడు.

రెండో రోజు ఆటలో జడేజా పదేపదే బ్రేకులు తీసుకోవడంపై లాయిడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "ఆట మొదలైన 15 నిమిషాలకే జడేజా డ్రింక్స్, మాత్రల కోసం ఆటను ఆపాడు. మరో 40 నిమిషాలకు మళ్లీ బ్రేక్ తీసుకున్నాడు. ఈ సమయంలో అంపైర్లు నిస్సహాయంగా నిలబడిపోయారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలి" అని అన్నాడు.

అంతేకాకుండా, జడేజా తన బౌలింగ్‌కు అనుకూలంగా పిచ్‌ను దెబ్బతీశాడని లాయిడ్ ఆరోపించాడు. "జడేజా ఉదయం చేసిన డ్రామా అద్భుతంగా ఉంది. అతను ప్రతీ బంతి తర్వాత పిచ్‌ను బ్యాట్‌తో కొట్టడం, కాలితో రుద్దడం గమనించాను. ఇది చాలా డ్రై పిచ్.

క్రమంగా ఇది స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. వెల్‌డన్ రవి.. నేను నీ స్థానంలో ఉన్నా అలాగే చేసేవాడిని" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత్ భారీ స్కోరు (587) సాధించి, ఇంగ్లండ్‌ను ఆరంభంలోనే దెబ్బతీయడంతోనే లాయిడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు అభిప్రా

## బెల్జియం చేతిలో 3-6 తేడాతో ఓడిపోయిన తర్వాత
## భారత హాకీ జట్టు వరుసగా ఏడో ఓటమి



భారత హాకీ జట్టు: జూన్ 21, శనివారం ఆంట్వెర్ప్‌లో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 3-6 తేడాతో ఓటమి పాలైన ప్రో లీగ్‌లో భారత జట్టు కష్టాలు కొనసాగాయి.

ఈ ఫలితం టోర్నమెంట్‌లో వారి వరుసగా ఏడో ఓటమిని సూచిస్తుంది మరియు 2026 హాకీ ప్రపంచ కప్‌కు ప్రత్యక్ష అర్హత స్థానాన్ని పొందే అవకాశాలను మరింత దెబ్బతీసింది. బెల్జియం చేతిలో 3-6 తేడాతో ఓటమి తర్వాత భారత హాకీ జట్టు వరుసగా ఏడో ఓటమిని చవిచూసింది, ఫోటో: %శ =జదీ% పేసర్ యష్ దయాల్ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ దాఖలు చేయడంతో, యోగి ఆదిత్యనాథ్ జోక్యం కోసం అప్పీళ్లు ప్రపంచ నంబర్ 3 బెల్జియం ప్రారంభంలోనే దెబ్బతీసి వెంటనే బాధ్యతను స్వీకరించింది, అనుభవజ్ఞుడైన డిఫెండర్ ఆర్థర్ వాన్ డోరెన్ ప్రారంభ నిమిషంలోనే పెనాల్టీ కార్నర్‌ను మార్చాడు. భారత్ కొంతసేపు మరింత నష్టాన్ని ఆపగలిగింది, కానీ అలెగ్జాండర్ హెండ్రిక్స్ 28వ నిమిషంలో మరో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడం ద్వారా బెల్జియం ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు, దీనితో భారత్ 0-2తో హాఫ్ టైంకు చేరుకుంది.

మూడో క్వార్టర్‌లో భారత్ తిరిగి పుంజుకుంది, చాలా అవసరమైన ఆవశ్యకతను ప్రదర్శించింది. దిల్‌ప్రీత్ సింగ్ 36వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా భారత ఖాతా తెరిచాడు మరియు కేవలం రెండు నిమిషాల తర్వాత, మన్దీప్ సింగ్ చక్కటి ఫీల్డ్ గోల్‌తో స్కోర్‌లను సమం చేశాడు, ఇది మలుపు తిరిగిందనే ఆశలను రేకెత్తించింది. అయితే, చివరి క్వార్టర్ భారత రక్షణకు వినాశకరమైనదిగా నిరూపించబడింది. బెల్జియం డిఫెన్సివ్ లోపాలను సద్వినియోగం చేసుకుని త్వరగా నియంత్రణ సాధించింది. రోమన్ దువెకోట్, థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ మరియు వాన్ డోరెన్ వరుసగా మూడు ఫీల్డ్ గోల్స్ జోడించి ఆటను భారతదేశం చేరుకోకుండా చేశారు, ఆధిక్యాన్ని 5-2కి పెంచారు.

%ఔజ% పాయింట్ల పట్టిక: శ్రీలంక, ఆస్ట్రేలియా విజయాల తర్వాత జూన్ 28న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నవీకరించబడిన స్టాండింగ్‌లు 56వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చిన డిఫెండర్ అమిత్ రోహిదాస్ ద్వారా భారతదేశం ఒక గోల్‌ను తిరిగి సాధించగలిగింది. కానీ బెల్జియం వెంటనే స్పందించింది, 59వ నిమిషంలో టామ్ బూన్ గోల్ చేసి మ్యాచ్‌ను 6-3తో ముగించాడు. బెల్జియం ఆరు పెనాల్టీ కార్నర్ అవకాశాలతో పోలిస్తే తొమ్మిది పెనాల్టీ కార్నర్ అవకాశాలను సృష్టించినప్పటికీ, కీలక సమయాల్లో భారత్ పనితీరు మరియు ప్రశాంతతతో ఇబ్బంది పడింది.

ఈ తాజా ఓటమితో, తొమ్మిది జట్లు ఉన్న భారత్ 15 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచింది, కేవలం ఐదు విజయాలు మాత్రమే సాధించింది మరియు 10 ఓటములను చవిచూసింది. ఈ లెగ్‌లో ఇప్పటికే నెదర్లాండ్స్, అర్జెంటీనా మరియు ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది మరియు యూరోపియన్ దశలో వారి చివరి మ్యాచ్ జూన్ 21 ఆదివారం బెల్జియంతో తిరిగి జరుగుతుంది. ముగింపు ఆటలో విజయం వారి క్షీణిస్తున్న టోర్నమెంట్ అవకాశాలను ప్రభావితం చేయడం కంటే గర్వాన్ని కాపాడుకోవడం గురించి ఎక్కువ.

## వింబుల్డన్: ఒసాకా మళ్ళీ ముందుగానే నిష్క్రమించింది
## పావ్లియుచెంకోవా చివరి 16కి చేరుకుంది



వింబుల్డన్: పావ్లియుచెంకోవా చివరి 16వ స్థానానికి చేరుకోవడంతో ఒసాకా మళ్లీ ముందుగానే నిష్క్రమించింది హ్యారీ కార్ నవీకరించబడింది: శుక్రవారం, జూలై 4, 2025, 20:11 వింబుల్డన్‌లో మూడవ రౌండ్ దాటి వెళ్లేందుకు నవోమి ఒసాకా వేచి ఉండటం కొనసాగింది, శుక్రవారం (జూలై 4) అనస్తాసియా పావ్లియుచెంకోవా చేతిలో ఒక సెట్ ఆధిక్యాన్ని వృథా చేసుకుని ఆమె చేతిలో ఓడిపోయింది.

నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన ఒసాకా, తన ఐదవ మెయిన్-డ్రా ఎంట్రీలో 19లో 16వ రౌండ్‌లో తొలిసారిగా పాల్గొనే అవకాశం ఉంది. అనస్తాసియా పావ్లియుచెంకోవా ఇంటర్ మయామి హైలైట్స్, క్లబ్ వరల్డ్ కప్ 2025: + 4-0 ఎ పారిస్ దురదృష్టకర మయామిని ఓడించిన జోవో నెవ్స్, అచ్రాఫ్ హకిమి స్టార్ ఆమె నెం.2 కోర్టులో 37 నిమిషాల్లోనే పావ్లియుచెంకోవాపై ఓడిపోయిన తొలి సెట్‌ను కైవసం చేసుకుంది, ఒసాకా చివరి గేమ్‌లో ముందుకు సాగడానికి ముందు ఆటగాళ్ళు బ్రేక్‌లు ట్రేడ్ చేశారు.

అయితే, పావ్లియుచెంకోవా తన శక్తిని మరింత ఖచ్చితత్వంతో కలిపి రెండవ సెట్‌లో గర్జిస్తూ, ఒసాకాకు అనుకూలంగా ఉన్న ప్రేక్షకుల ముందు నిర్ణయాత్మక స్థానాన్ని సంపాదించుకుంది. సెట్‌ను తిరిగి సర్వ్‌లోకి తీసుకురావడానికి ఒసాకా ప్రారంభ విరామం వదులుకున్నందుకు ప్రతిస్పందించింది, కానీ పోటీలో ఉండటానికి సర్వ్ చేస్తున్నప్పుడు ఆమె ఫోర్‌హ్యాండ్‌లను లక్ష్యం నుండి తప్పించడంతో ఆమె ఆటలో లోపాలు చాలా ముఖ్యమైనవి. %భూా+ జం% ఇంటర్ మయామి లైవ్ స్ట్రీమింగ్: నేటి క్లబ్ వరల్డ్ కప్ మ్యాచ్‌ను టీవీ మరియు ఆన్‌లైన్‌లో ఎక్కడ చూడాలి? కేవలం రెండు గంటల్లోనే 3-6 6-4 6-4 తేడాతో గెలిచిన ప్రపంచ నంబర్ 50 పావ్లియుచెంకోవా చివరి 16లో డయాన్ ప్యారీ లేదా సోనాయ్ కార్తాల్‌తో తలపడుతుంది, అమెరికన్ అమండా అనిసిమోవా అంత దూరం వస్తే ఆమె క్వార్టర్-ఫైనల్ ప్రత్యర్థి కావచ్చు. "ఇది సాధారణంగా చాలా కఠినమైన మ్యాచ్.

నేను మ్యాచ్‌లో ఎక్కువ భాగం వెనుకబడి ఉన్నట్లు నాకు అనిపించింది, కాబట్టి నేను పాయింట్-బై-పాయింట్ ఆడాను" అని పావ్లియుచెంకోవా తన ఆన్-కోర్ట్ ఇంటర్వ్యూలో చెప్పింది. "నిజానికి అక్కడ చాలా నెమ్మదిగా ఉంది కానీ బహుశా అది ఈరోజు సహాయపడింది. నేను గెలిచిన మూడు మ్యాచ్‌లలో మానసికంగా దృఢంగా ఉన్నందున నేను చాలా సంతోషంగా ఉన్నాను.

# స్పిరిట్ లేటెస్ట్ అప్డేట్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసబెట్టి సినిమాలు చేస్తున్నాడు. ది రాజా సాబ్ చిత్ర షూటింగ్ చివరి దశలో ఉండగా హను రాఘవపూడితో ఫౌజీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రెండు చిత్రాలు కూడా వేర్వేరు జోనర్లలో తెరకెక్కుతుండటంతో అభిమానులు ఈ సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాల తర్వాత ప్రభాస్ నెక్స్ట్ చిత్రం దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో చేయనున్నాడు. స్పిరిట్ అనే టైటిల్తో తెరకెక్కనున్న ఈ సినిమాలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తాడు. అయితే, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో పట్టాలెక్కించేందుకు చిత్ర యూనిట్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తతో అభిమానులు ఈ సినిమా ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతోందా.. ఎప్పుడెప్పుడు ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ వస్తాయా అని మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ‘కూలీ’ నుంచి దహాగా అమీర్‌ఖాన్ లుక్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ ()తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ రోజు మేకర్స్ అమీర్ఖాన్ ని దహాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగార్ తాగుతూ అమీర్ఖాన్ ఇంటెన్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసివ్ హైప్ను సూచిస్తోంది. రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్ను నెలకొల్పాయి. చికిటు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. అనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్కి సిద్ధమవుతోంది.

# మిస్టీరియస్ టీజర్



అలనాటి 'రక్త కన్నీరు' నాగభూషణం మనవడు అబిద్ భూషణ్ హీరోగా బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని జంటగా వస్తున్న చిత్రం మిస్టీరియస్. ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్ పై ఉషా మరియు శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు. రియా కపూర్ మరియు మేఘనా రాజ్పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం నుండి ఇప్పటికే రిలీజ్ చేసిన రెండు పాటలతో సినిమా మీద అంచనాలు పెరిగాయి.

ఇక తాజాగా ఈ చిత్ర టీజర్ను ఘనంగా లాంచ్ చేసింది మూవీ టీమ్ ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ సస్పెన్స్ జానర్ లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్ కి సరికొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని ,తాజాగా టీజర్ కి వచ్చిన రెస్పాన్స్ తో సినిమా సక్సెస్ పై మరింత కాన్ఫిడెన్స్ పెరిగిందని చెప్పుకొచ్చారు.

ఇక నిర్మాతలు ఉషా మరియు శివాని మాట్లాడుతూ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని ,టీజర్ అందరికీ నచ్చడం సంతోషమని,ఫ్యూచర్లో మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్ ని ఎంటర్ టైన్ చేస్తామని తెలిపారు.

ఇక సినిమాలో జంటగా నటించిన అబిద్ భూషణ్, రోహిత్ సహాని మాట్లాడుతూ ఇంతమంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్ ,ప్రొడ్యూసర్స్ కి చాలా థాంక్స్ అని ,ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు రిలీజ్ అయిన టీజర్ కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇక ఈ టీజర్ లాంచ్ ఈవెంట్లో సినిమా నటీనటులు ,యూనిట్ అంతా పాల్గొని సందడి చేయడం విశేషం.

# చరిత్ర సృష్టించిన ‘హరి హర వీరమల్లు’ ట్రైలర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే.. తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు నమోదవ్వడం సహజం. తాజాగా 'హరి హర వీరమల్లు' ట్రైలర్ తో ఈ విషయం మరోసారి రుజువైంది. ట్రైలర్ విడుదలైన క్షణం నుండి అభిమానులు, ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని చారిత్రక యోధుడు పాత్రలో కనిపించడం అందరినీ ఆకర్షించింది. ట్రైలర్ లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉందంటూ సినీ ప్రముఖులు సైతం ప్రశంసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కట్టిపడేసే లుక్స్, స్క్రీన్ ప్రజెన్స్ తో.. ఇటీవల కాలంలో వచ్చిన అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ప్రశంసలు అందుకుంటోంది.

'హరి హర వీరమల్లు' చిత్రం ట్రైలర్ నుంచే ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టడం ప్రారంభిస్తుందని దర్శకుడు జ్యోతి కృష్ణ చెప్పారు. ఆయన మాటే నిజమైంది. 'హరి హర వీరమల్లు' ట్రైలర్ తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, తెలుగు సినిమాల పరంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. అన్ని భాషల్లో కలిపి దాదావు 62 మిలియన్ల వ్యూస్ సాధించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ ట్రైలర్ ను రూపొందించిన తీరు అందరినీ మంత్రం ముగ్ధుల్ని చేసింది. ట్రైలర్ అందరి అంచనాలకు మించేలా ఉంది. వీరమల్లును ఆయన ఒక పాత్రగా కాకుండా, సినిమాటిక్ శక్తిగా మలిచారు. బలమైన భావోద్వేగాలు, అద్భుతమైన యుద్ధ సన్నివేశాల మేళవింపుతో ట్రైలర్ ను మలిచిన తీరు మెప్పించింది. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తోంది.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి తన నేపథ్య సంగీతంతో ట్రైలర్ ను మరోస్థాయికి తీసుకెళ్ళారు. విజువల్స్ కు ప్రాణం పోశారని చెప్పవచ్చు. తన సంగీతంతో అటు భావోద్వేగ సన్నివేశాలు, ఇటు యుద్ధ సన్నివేశాల గాఢతను పెంచారు. చారిత్రక కథకు తగ్గట్టుగా కీరవాణి అందించిన సంగీతం.. ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది.

ఛాయాగ్రాహకులు జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారు. ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా ఉంది. చారిత్రక కథకు తగ్గట్టు భారీతనాన్ని చూపిస్తుంటే.. కథలోని భావోద్వేగాన్ని, వీరమల్లులోని ఆవేశాన్ని చక్కగా కెమెరాలో బంధించారు. ఇక ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి తన అద్భుతమైన సెట్ లతో ప్రేక్షకులను మొఘల్ యుగంలోకి తీసుకువెళ్లారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.ఎం. రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్ర నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. చిత్ర బృందం యొక్క ఆశయాన్ని, నైపుణ్యాన్ని ప్రతిబింబించేలా ట్రైలర్ ఉంది. అందుకే ప్రేక్షకులు, అభిమానులు, పరిశ్రమ వర్గాల నుండి ఏకగ్రీవంగా ప్రశంసలు అందుకుంటోంది. రాజ కుటుంబీకురాలుగా నిధి అగర్వాల్ కనిపించడం, ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ స్క్రీన్ ప్రజెన్స్, సాయి మాధవ్ బుర్రా రాసిన శక్తివంతమైన సంభాషణలు కూడా ట్రైలర్ కు మరింత బలాన్ని జోడించాయి. ట్రైలర్ తోనే ఈస్థాయి సంచలనాలు సృష్టించిన 'హరి హర వీరమల్లు' చిత్రం.. జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తుఫాను ఇప్పుడే ప్రారంభమైంది. వీరమల్లు దానిని ముందుండి నడిపిస్తున్నాడు.

# వైరల్ వయ్యారి సాంగ్ రిలీజ్



ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, తన డెబ్యు మూవీ 'జూనియర్' హైలీ ఎంటర్టైనింగ్ టీజర్లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆకట్టుకున్నాడు. రాధా కృష్ణ దర్శకత్వంలో వారాహి చలన చిత్రం బ్యానర్పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ యూత్ఫుల్ ఎంటర్టైనర్ జూలై 18న విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్లలో డోస్ పెంచారు. ఒక పాట బిగ్ హిట్ అయి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించినప్పుడు, అది వైరల్ పాట అనే లేబుల్ను సంపాదిస్తుంది. కానీ జూనియర్ విషయంలో మాత్రం... ఇక్కడ వైరల్ అవుతోందది పాట మాత్రమే కాదు హీరోయిన్ శ్రీలీ. సెకండ్ సాంగ్ వైరల్ వయ్యారికి కొత్త ఇమేజ్ ఇచ్చింది శ్రీలీల. రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మాస్ ఎనర్జీతో నిండిన కంపోజిషన్ ఇచ్చారు. సాంగ్ అదిరిపోయింది. ౖా, హరిప్రియ ఇద్దరూ పాడిన స్టైల్ సాంగ్ని ఇంకో లెవల్కి తీసుకెళ్లింది. లిరిక్ రైటర్ కళ్యాణ్ చక్రవర్తి కూడా సూపర్ మోడర్న్ టచ్ ఇచ్చారు. యూత్తో కనెక్ట్ అయ్యేలా సోషల్ మీడియా లాంగ్వేజ్, ట్రెండీ ఫ్రేసెస్ తో హైలైట్ అయింది. కిరీటి రెడ్డి, శ్రీలీల కలిసి డాన్స్ అదరగొట్టారు. కిరీటి స్టెప్పుల్లో గ్రేస్ చూపిస్తే, శ్రీలీల తన అద్భుతమైన ఎక్స్ప్రెషన్స్, ఎలిగెన్స్తో ఆకట్టుకుంది. అందమైన సెట్స్లో షూట్ చేసిన వైరల్ వయ్యారి పాట క్యాచి మ్యూజిక్, ట్రెండీ లిరిక్స్, కలర్ ఫుల్ విజువల్స్ తో ఈ సాంగ్ ఈ ఏడాది వైరల్ చార్ట్బస్టర్ హిట్ కానుంది. ఈ సినిమాకి కె.కె. సెంథిల్ కుమార్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రవీందర్ ప్రొడక్షన్ డిజైనర్, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ, నిరంజన్ దేవరమనే ఎడిటర్. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని డైలాగ్ అందిస్తున్నారు.

# యన్‌సీ24 సెకండ్ షెడ్యూల్ ప్రారంభం



యువసామ్రాట్ నాగ చైతన్య 'తండేల్' సంచలన విజయం తర్వాత విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ ని చేస్తున్నారు. ఈ జానర్ ని రీడిఫైన్ చేసే సినిమాటిక్ వండర్. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తున్నారు. టీం ఇటీవల మొదటి షూటింగ్ షెడ్యూల్ను పూర్తి చేసింది. రషెస్ తో థ్రిల్గా ఉంది. ఇప్పుడు, మరింత ఉత్సాహంతో హైదరాబాద్లో నెల రోజుల పాటు జరిగే కీలకమైన రెండవ షెడ్యూల్ను ప్రారంభించారు. ఈ షెడ్యూల్ లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్ లో నాగ చైతన్య, ఇతర పరిశ్రమల నుండి ప్రముఖ నటులు కూడా పాల్గొంటున్నారు. ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్లోని మూడు ప్రధాన ప్రదేశాలలో జరుగుతుంది. నాగ చైతన్య ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో జూట్ రోప్ పట్టుకుని కనిపిస్తున్న న్యూ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ' , ,అనే లైన్ ఇంట్రస్టింగ్ గా వుంది. నాగ చైతన్య కెరీర్లో హయ్యెస్ట్ బడ్జెట్తో నిర్మిస్తున్న చిత్రమిది. ఇందులో ఆయన ట్రాన్స్ ఫర్మేషన్ బిగ్గెస్ట్ హైలెట్ గా ఉండబోతోంది. ఇది మరింత బజ్ను పెంచుతుంది. టైటిల్, ప్రధాన తారాగణాన్ని త్వరలో అనౌన్స్ చేస్తారు. ఇప్పటికే మేకర్స్ ది ఎక్స్కవేషన్ బిగిన్స్ అనే గ్రిప్పింగ్ కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. అజనీష్ బి లోక్నాథ్ సంగీతం అందించగా, రఘుల్ ధరుమాన్ సినిమాటోగ్రఫర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్గా, నవీన్ నూలి ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు.

# 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రం నుండి డాలీ ధనుంజయ్ లుక్



సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్ రావు, తాజాగా 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నారు, ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ నటిస్తుండగా.. కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది, శరవేగంగా షూటింగ్ జరువుకుంటున్న ఈ సినిమా నుండి డాలీ ధనుంజయ్ న్యూ లుక్ ను విడుదల చేసారు చిత్ర యూనిట్. డిఫరెంట్ గా మ్యాన్ లీ లుక్ లో ఉన్న ధనుంజయ్ లుక్ కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. పుష్ప 1,2 చిత్రాలతో పాపులర్ అయిన డాలీ ధనుంజర్ 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రంలో డిఫరెంట్ రోల్ లో నటించారు. విజే ఫిలిమ్స్ బ్యానర్ పై డాక్టర్ వైశాక్ జే. గౌడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జైలర్ 2, పెద్ది చిత్రాల్లో నటిస్తోన్న శివరాజ్ కుమార్ ఈ సినిమాలో మరో విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు.

చరణ్ రాజ్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాకు అద్వైత గురుమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విశ్వాస్ కశ్యప్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

ఎమోషన్స్ తో కూడిన యాక్షన్ థ్రిల్లర్ "666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్" చిత్రం కన్నడ తో పాటు తెలుగులో ఒకేసారి విడుదల కాబోతోంది.

# కొత్తపల్లిలో ఒకప్పుడు టీజర్



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, మీనింగ్ ఫుల్ ఎంటర్ టైనింగ్ సినిమాలకి సపోర్ట్ ని కంటిన్యూ చేస్తోంది. ఈసారి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' రూరల్ కామెడీ ఎంటర్టైనర్ ని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తోంది. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రం పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా చూపించబోతోంది. గాసిప్తో సందడి చేసే పల్లెటూరి నేపథ్యంలో సాగే కొత్తపల్లిలో ఒకప్పుడు టీజర్ కలలు, విలేజ్ డ్రామా ఒకదానితో ఒకటి కలిసిపోయే వరల్డ్ పరిచయం చేస్తుంది. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. అతను డ్యాన్స్ పార్ట్నర్ కోసం వెదుకుతున్నప్పుడు ఊహించని సమస్యలలో చిక్కుకుంటాడు. కొత్తపల్లిలో ఒకప్పుడు రిఫ్రెష్గా ఉండే రస్టిక్ టోన్ లో ఆకట్టుకుంది. సినిమాటోగ్రాఫర్ పెడ్రోస్ ఆంటోనియాడిస్, గ్రామీణ జీవితాన్ని అద్భుతంగా చూపించాడు. మణిశర్మ సంగీతం సమకూర్చగా, వరుణ్ ఉన్ని అందించిన నేపథ్య సంగీతం టీజర్ ఫన్ ని ఎలివేట్ చేసింది. ఈ చిత్రంలో మోనికా టి, ఉషా బోనెల కూడా ప్రముఖ పాత్రల్లో నటించారు. టీజర్లో పెర్ఫార్మెన్స్ లో చాలా నేచురల్ గా ఆకట్టుకున్నాయి. గురుకిరణ్ బత్తుల కథ, సంభాషణలను అందించారు. డైరెక్టర్ ప్రవీణ పరుచూరి నెరేటివ్ కి చక్కని సున్నితత్వాన్ని తీసుకువచ్చారు. టీజర్ అందరినీ ఆకట్టుకుంది. సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రం జూలై 18న థియేటర్లలో విడుదల కానుంది.

# గేమ్ ఛేంజర్ ఎఫెక్ట్...



ఆ డ్రీమ్ ప్రాజెక్ట్ అసాధ్యం! శంకర్ ప్రస్తుతం తదుపరి సినిమా పనిలో ఉన్నాడని అంతా భావిస్తున్నారు. కానీ ఆయనతో వర్క్ చేయడంకు ఏ హీరో కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొంది ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతి కానుకగా వచ్చిన 'గేమ్ ఛేంజర్' తీవ్రంగా నిరాశ పరిచిన విషయం తెల్సిందే. శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్తో నిర్మించాడు. గేమ్ ఛేంజర్ సినిమాతో చాలా నష్టపోయాం అని స్వయంగా నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ లు పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. గేమ్ ఛేంజర్ సినిమా తర్వాత దర్శకుడు శంకర్ కనీసం మాట్లాడలేదని నిర్మాత శిరీష్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. శంకర్ ప్రస్తుతం తదుపరి సినిమా పనిలో ఉన్నాడని అంతా భావిస్తున్నారు. కానీ ఆయనతో వర్క్ చేయడంకు ఏ హీరో కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. శంకర్ ఒకప్పుడు సౌత్ ఇండియాలోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్లో టాప్ డైరెక్టర్. ఆయన నుంచి వచ్చిన ఎన్నో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. కానీ అది అంతా గతం.. ఇప్పుడు మాత్రం ఆయన సినిమాలు అసలు ఆడటం లేదు. గత దశాబ్ద కాలంగా ఆయన తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. ఇండియన్ 2 అంటూ చేసి అట్టర్ ఫ్లాప్ అయ్యాడు, ఇండియన్ 3 విడుదల ఉందని అంటున్నారు. అది ఉంటుందా లేదా అనేది ఇంకా తెలియడం లేదు. ఇక గేమ్ ఛేంజర్ తెలుగు, తమిళ భాషల్లో చవిచూసిన ఫలితం మెగా ఫ్యాన్స్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గేమ్ ఛేంజర్ సినిమా హిట్ అయ్యి ఉంటే దర్శకుడు శంకర్ ఇప్పటికే ఇండియన్ 3 సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసే వాడు, అంతే కాకుండా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'వేల్పారి' ని కూడా మొదలు పెట్టేవాడు. గేమ్ ఛేంజర్ ప్రమోషన్ సమయంలో దర్శకుడు శంకర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వెంకటేషన్ రాసిన తమిళ నవల 'వీర యుగ నాయగన్ వేల్పరి' ను సినిమా రూపంలో తీసుకు వచ్చేందుకు స్క్రిప్ట్ రెడీ చేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ఆ సమయంకు స్క్రిప్ట్ వర్క్ సగానికి పైగానే పూర్తి అయిందని, మూడు పార్టుగా వేల్పరి సినిమాను తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.

భారీ బడ్జెట్తో, భారీ స్టార్ కాస్టింగ్తో వేల్పరి సినిమాను శంకర్ అనుకున్నాడు. కానీ గేమ్ ఛేంజర్ మొత్తం మార్చేసింది. ఆయన వింటేజ్ సినిమాలను చూసి ఇప్పుడు ఆయనతో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. కొత్త నిర్మాణ సంస్థలకు ఇప్పటికే లైకా ప్రొడక్షన్స్, దిల్ రాజు ప్రొడక్షన్స్కి ఏం జరిగిందో తెలుసు. అందుకే శంకర్తో సినిమా అంటే బాబోయ్ నీకో దండం అన్నట్లుగా వెనక్కి తగ్గుతున్నారు. ఇక స్టార్ హీరోలు ఇంతకు ముందు శంకర్ దర్శకత్వంలో నటించాలని కలలు కంటూ ఉండే వారు. కానీ ఇప్పుడు ఆ స్టార్ దర్శకులు శంకర్కి దొరక్కుండా తిరుగుతున్నారు.

చిన్న హీరోలు కూడా శంకర్ సర్తో అవసరమా అన్నట్లుగా భయపడుతున్నారు. ఇలాంటి సమయంలో శంకర్ తేరుకోవాలన్నా, ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కాలన్నా దాదావు అసాధ్యం అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. మొదట ఆయన అంతా కొత్త వారితో చిన్న సినిమాను తీసి, తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. అప్పుడు ఆయన మళ్లీ ఫామ్లోకి వచ్చినట్లు అవుతుందని నెట్టింట కొందరు చర్చించుకుంటున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044